# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 20 జూన్ 2024 | సంపుటి: 17 | సంచిక: 47 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:53 AM , సూర్యాస్తమయం : 06:49 PM. దిన ఆనందాది యోగము : ఆనంద యోగము, ఫలితము: కార్యజయం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఆ ఇద్దరూ మన ప్రగతిరథ చక్రాలు

**వారిద్దిరి వల్లనే దేశంలో ప్రగతి పరుగు**

**మన్మోహన్, మోడీలకు ఆదానీ కితాబు**



ముంబై,జూన్19: ఇండియా 'అసాధారణ ప్రయాణం' వెనుక మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ , 'హ్యాట్రిక్' ప్రధాని నరేంద్ర మోదీగణనీయమైన కృషి చేశారని భారతదేశ దిగ్గజ వ్యాపారవేత్త, మిగతా 2లో..

## 21న హైదరాబాద్‌లో బొగ్గుగనుల వేలం

**డిప్యూటి సిఎం భట్టికి కేంద్రం ఆహ్వానం**



న్యూఢిల్లీ,జూన్19: కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆయన సంబంధిత శాఖపై ఫుల్ ఫోకస్ పెట్టారు. ఈ మేరకు దేశంలో కొత్త గనులను వేలం వేసేందుకు కేంద్ర బొగ్గు గనుల శాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. అప్పట్లో ఒక్కో మిగతా 2లో..

# విచారణ కమిషన్‌నే ధిక్కరిస్తారా!?

### వివరాలు ఉంటే ఇవ్వొచ్చు కదా?

### విచారణ కోరిందే జగదీశ్వర్ రెడ్డి

### కేసీఆర్ తీరుపై డిప్యూటీ భట్టి ఆగ్రహం

బ్యాంకర్లకు సామాజిక, మానవీయ కోణం ఉండాలి

వ్యవసాయాభివృద్ధికి ఎప్పుడూ అండగా నిలవాలి

నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలకు రుణాల్లో ముందుండాలి

బ్యాంకర్ల వార్షిక రుణప్రణాళిక ఆవిష్కరించిన భట్టి

హరీష్‌రావు వ్యాఖ్యలపై డిప్యూటి సిఎం ఆగ్రహం




జ్యుడీషియల్ విచారణను మాజీ సీఎం కేసీఆర్ తప్పు పెట్టాల్సిన అవసరం ఏముందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. అధికారిని దిగిపో అనాల్సిన పనేముంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెళ్లి వివరాలు ఇవ్వచ్చుగా అన్నారు. కేసీఆర్ ఎందుకు అంత భయపడుతున్నారని తెలిపారు. రుణమాఫీకి కట్టుబడి ఉన్నామని తెలిపారు. రైతు బంధు వేయరు అనే ప్రచారం చేశారు.. కానీ వేసి చూపించామన్నారు. రుణమాఫీ మిలాగా నాలుగు సార్లు చేస్తామని.. అనలేదన్నారు. అందరూ మిలాగే ఉంటారని అనుకోకండి అన్నారు. మేము చెప్పిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తామని క్లారిటీ ఇచ్చారు. మేము ప్రజాస్వామ్యం నమ్మే వాళ్లుగా? విచారణకు అదేశించామన్నారు. కక్ష సాధింపు కోసం వేసిన కమిషన్ కాదన్నారు. గతంలో విద్యుత్ శాఖ మంత్రిగా చేసిన ఆయనే విచారణ అడిగితే వేశామన్నారు. కమిషన్ ఎవరు ఉండాలని మేము వేసింది కాదు.. మాకు సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. మేము ఎవరం రోజు వారీ సమీక్ష చేయడం లేదన్నారు. జ్యుడీషియల్ విచారణ తప్పు పెట్టాల్సిన అవసరం ఏముందని తెలిపారు. జగదీశ్ రెడ్డి నే.. జ్యుడీషియల్ విచారణ అడిగారని తెలిపారు.

హైదరాబాద్,జూన్19: తెలంగాణలో లా అండ్ ఆర్డర్ మా ఫస్ట్ ప్రేయారిటి అన్నారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్పడే వ్యక్తులను ఉక్కుపాదంతో అనిచివేస్తామన్నారు. బ్యాంకర్ల వార్షిక రుణ ప్రణాళిక ఆవిష్కరించారు. బ్యాంకర్లకు సామాజిక, మానవీయ కోణం ఉండాలన్నారు. పెట్టుబడులకు స్వర్గధామం హైదరాబాద్ అన్నారు. బ్యాంకర్స్‌కు పాజిటివ్ దృక్పథం లేకపోతే ఏ రాష్ట్రం అభివృద్ధి చెందదు అన్నారు. నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ÷ఖజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో తెలంగాణ రూపురేఖలు మారిపోతున్నాయన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధితో ఈ రాష్ట్రం భివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడనుందన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి చెల్లింపుల్లో రాష్ట్ర ప్రభుత్వం రూపాయి కూడా పెండింగ్లో పెట్టదన్నారు. ఆయిల్ ఫామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహాలు అందిస్తుందన్నారు. సూక్ష్మ, మధ్య తరహ పరిశ్రమలకు ఎక్కువ రుణాలు ఇవ్వాలి అభి అత్యధిక మిగతా 2లో..



## నలందా కొత్త క్యాంపస్ ప్రారంభం

### ఇది వారసత్వం, సంస్కృతికి చిహ్నం

### క్యాంపస్ ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ

పట్నా,జూన్19: నలంద విశ్వవిద్యాలయం భారతదేశ వారసత్వానికి, సంస్కృతికి చిహ్నం అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. పురాతన శిథిలాల నుంచి ఇది పునరుజ్జీవించిందని కొనియాడారు. బిహార్‌లోని రాజ్‌గిర్‌లో బుధవారం నలంద విశ్వవిద్యాలయం కొత్త క్యాంపస్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ రాజేంద్ర వి.అర్లేకర్, మిగతా 12లో..

## కాశ్మీర్‌లో అంతర్జాతీయ యోగా డే

### దాల్ సరస్సు ఒడ్డున యోగా వేడుకలు

### 7వేలమందితో కలసి యోగాలో పాల్గొననున్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,జూన్19: జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కాశ్మీర్‌లో జరుపుకోవాలని ప్రధాని మోడీ నిర్ణయించారు. ఈ మేరకు ఆ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా ఏర్పాట్లు చేస్తోంది. యోగాడేను ఘనంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జమ్మూకశ్మీర్‌లో నిర్వహించనున్న మిగతా 12లో..



## పార్లమెంట్ ఆవరణలో విగ్రహాల తరలింపు

**వాటిని యధాస్థానంలో ప్రతిష్ఠించాలన్న కాంగ్రెస్**

న్యూఢిల్లీ,జూన్19: పార్లమెంట్ ప్రాంగణంలో ఉన్న మహనీయుల విగ్రహాలను వేరే చోటుకు తరలించడం వివాదాస్పదమయిన వేళ.. వాటిని యథాతథ స్థానాల్లోకి తీసుకురావాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. దీనిపై లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ ఛైర్మన్‌కు హస్తం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే లేఖ రాశారు. దానిని ఎక్స్ (ట్విటర్) వేదికగా షేర్ చేశారు. మహాత్మా గాంధీ, బీఆర్ అంబేద్కర్‌తో మిగతా 12లో..

## విద్యార్థులకు డిజిటల్ పాఠాలు ప్రసారం

**జూన్ 20 నుండి విద్యఛానల్‌లో ప్రసారాలు**

**తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూభాషల్లో బ్రిడ్జ్ కోర్స్ పాఠ్యాంశాలు**

**జూలై మొదటి వారంలో రెగ్యులర్ పాఠాలు**

**టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి**

హైదరాబాద్,జూన్19: తెలంగాణలోని పాఠశాల విద్యార్థులకు బ్రిడ్జ్ కోర్స్ డిజిటల్ పాఠ్యాంశాలు ప్రసారం చేసేందుకు టి-సాట్ సిద్ధమైంది. ఈ నెల 20వ తేదీ గురువారం నుండి డిజిటల్ పాఠాలు టి-సాట్ విద్య ఛానల్ లో ప్రసారం కానున్నాయి. మిగతా 12లో..



## ఓఆర్ఆర్, రీజినల్ రింగ్‌రోడ్డు మధ్య రేడియల్ రోడ్లు

### విజయవాడ, హైదరాబాద్ మధ్యన ఆరులేన్ల ఎక్స్‌ప్రెస్ హైవే

### కేంద్రమంత్రి గడ్కరీతో మాట్లాడి తుదిరూపు ఇస్తా

### అధికారులతో సమీక్షించిన మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్,జూన్19: ఓఆర్ఆర్, రీజినల్ రింగ్ రోడ్డు మధ్య రేడియల్ రోడ్లు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. అలాగే విజయవాడ, హైదరాబాద్ మధ్యన ఆరులేన్ల ఎక్స్‌ప్రెస్ హైవే కోసం కేంద్రమంత్రి గడ్కరిని కలుస్తానని అన్నారు. సచివాలయంలో ఆర్అండ్ బీ అధికారులతో మంత్రిసమీక్ష చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హైదరాబాద్ లో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను అధిగమించడంపై ప్రధానంగా దృష్టి పెట్టామని అన్నారు. గత ప్రభుత్వం ట్రిపుల్ ఆర్ కు యుటిలిటీ చార్జీలు చెల్లించకపోవడంతో పనులు ఆగిపోయాయని చెప్పారు. తాను కేంద్ర మంత్రి గడ్కరీని కలిసి యుటిలిటీ మిగతా 2లో..





## జర్నలిస్టుల ఇళ్లస్థలాలకు త్వరలోనే పాలసీ

**హైదారాబాద్ సొసైటీ సభ్యులకు ఇళ్లస్థలాలు**

**అక్రిడిటేషన్ కార్డుల గడువు మూడు నెలలు పొడిగింపు**

**రాష్ట్ర సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి**

ఖమ్మం,జూన్19: గడిచిన పదేళ్లలో పత్రిక స్వేచ్ఛను హరించారని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జర్నలిస్టులను గత ప్రభుత్వం విపరీతంగా ఇబ్బందులు పెట్టిందని గుర్తు చేశారు. గతంలో కేసిఆర్ జర్నలిస్టులతో హిప్నాటిజం మిగతా 2లో..

## రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు

### వరుస ఘటనలే ఇందుకు నిదర్శనం

### సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు

ఇంటర్ పుస్తకాలు అందకపోవడం శోనీయం

కాలేజీలు తెరిచి 19 రోజులైనా శ్రద్ధలేదు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు



హైదరాబాద్,జూన్19: రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయనేటందుకు వరుసగా జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు, హింసాయుత ఘటనలే నిదర్శనం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. గడిచిన వారం రోజుల్లో నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలంలో అందరూ చూస్తుండగా సంజీవ్ అనే వ్యక్తిని కర్రలతో కొట్టి చంపారు. హైదరాబాద్ నడిబొడ్డున బాలాపూర్‌లో అందరూ చూస్తుండగా సమీర్ అనే యువకుడిని దారుణంగా పొడిచి చంపారు. పెద్దపల్లి జిల్లాలో ఆరేళ్ల చిన్నారిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటన మరచిపోక ముందే, మరో దారుణం చోటుచేసుకున్నది. రక్షించాల్సిన పోలీసే, మిగతా 2లో..

## నీట్ ఆందోళనలకు కాంగ్రెస్ మద్దతు

### 21న యోగా డే రోజు ఆందోళనలకు కాంగ్రెస్ పిలుపు

న్యూఢిల్లీ,జూన్19: నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన అక్రమాలపై దేశవ్యాప్తంగా విద్యార్థిసంఘాలు, విపక్షాలు ఆందోళనలు నిర్వహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జూన్ 21న యోగా డే రోజున నీట్‌లో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది. జూన్ 21న దేశవ్యాప్తంగా అన్ని పార్టీ యూనిట్లలో నిరసనలు చేపట్టాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ బుధవారం కోరారు. నీట్ పరీక్ష నిర్వహణలో అక్రమాలు జరిగాయని మిగతా 12లో..



## నాకు పదవి కరీంనగర్.. ప్రజల భిక్ష

### దేశంకోసం తన అధికారాన్ని ఉపయోగిస్తా

### కరీంనగర్‌లో మంత్రి బండి సంజయ్

కరీంనగర్,జూన్19: తనకు కేంద్ర మంత్రి పదవి రావడం కరీంనగర్ ప్రజలు పెట్టిన భిక్ష అని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలిసారి ఆయన తన సొంతగడ్డ కరీంనగర్ కు వచ్చారు. ఈ సందర్భంగా కరీంనగర్ నేలకు సాష్టంగ ప్రణామం చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కార్యకర్తల కృషితోనే తాను కార్పొరేటర్ స్థాయి నుంచి కేంద్ర మంత్రి వరకు ఎదిగానని చెప్పారు. కేసీఆర్ మూర్ఖపు పాలనపై పోరాడిన వారు తనతోపాటు కొంతమంది లాఠీ దెబ్బలు తిన్నారని గుర్తు చేశారు. ప్రజాసంగ్రామ యాత్ర పేరుతో 155 రోజులు పాదయాత్ర చేసి 1600 కి.మీలు తిరిగితే.. నా అడుగులో అడుగు వేసి కార్యకర్తలు నడిచినందునే ఈ పదవి వచ్చింది. అందుకే ఈ పదవి కార్యకర్తలకే అంకితం. కార్యకర్తలు నా పక్షాన ఉండకుంటే.. లాఠీదెబ్బలు తినకుంటే, జైలుకు వెళ్లకుంటే నాకు ఈ గుర్తింపు వచ్చేది కాదన్నారు. కేంద్ర మంత్రి పదవి అధికారం కోసమో, పదవులు అనుభవించడానికో... అక్రమంగా సంపాదించుకోవడానికో మిగతా 2లో..



# సంపాదకీయం

## పర్యావరణ విధ్వంసంపై యుద్ధం చేయాలి

ప్రపంచవ్యాప్తంగా విపరీత వాతావరణ పరిస్థితులు చూస్తున్నాం. కొండలను ధ్వంసం చేస్తున్నాం. చెట్లను నరికి వేస్తున్నాం. చెరువులను కాలువలను మింగేశాం. అడవులను విధ్వంసం చేశాం.వన్యప్రాణులను మింగేశాం. అందుకే వర్షాకాలంలో ఎండాకాలం చూస్తున్నాం. నైరుతి రుతుపవనాలు ప్రవేశించినా పూర్తి స్థాయి వర్షాల జాడలేకుండా పోయింది. భూమ్మీద రోజురోజుకీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, అకాల వర్షాలు, తుపానులు, పిడుగులు వంటి విపత్తులను పరిశీలిస్తే రానున్న రోజులలో భూగోళంపై సమస్త జీవరాశుల ఉనికి ఎలా ఉంటుందో ఏమో అనే సందేహం కలుగుక మానదు. వీటికి ఎన్నో కారణాలు ఉన్నప్పటికీ కారణం ప్రకృతి విధ్వంసం..మానవ తప్పిదాలే అని చెప్పక తప్పదు. మనిషి తన స్వార్థంకోసం పర్యావరణ విధ్వంసానికి కారణమవుతున్నాడు. పుడమిని కాలుష్యమయం చేసి ప్రకృతి పట్ల తీసుకొన్న అనాలోచిత చర్యలు ఫలితమే ఈ విపత్తులు. విపరీతమైన ప్లాస్టిక్ వినియోగం కూడా పర్యావరణాన్ని దబ్బతీస్తోంది. మానవుడు తనంతట తాను ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతున్నా..పాలకులు చర్యలకు ఉపక్రమించడం లేదు. వరదలు,విపరీతమైన ఎండలు ప్రకృతి విధ్వంసం వల్ల..మానవ జనాభా విస్ఫోటనం వల్లనే అని తెలిసీ దిద్దుబాటు చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. అందుకే వానాకాలం ఎండలకు జనం పిట్టల్లా రాలడం అంటే ఎట్లుంటుందో ఇప్పుడు తెలుస్తోంది.జూన్ నెల సగం గడిచినా ఎండా, ఉక్కపోతలు తగ్గడం లేదు. దీంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉత్తరం,దక్షిణం, పశ్చిమం,తూర్పు అని తేడా లేకుండా దేశమంతా తీవ్ర మంచినీటి సమస్యలను ఎదుర్కొంటోంది. ఉత్తర భారతంలోని చాలా ప్రాంతాల్లో అసాధారణ వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ వేసవిలో ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్నందున గుండెపోటు మరణాలూ సంభవించాయి. ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్న కారణంగా దీర్ఘకాల రోగుల మరణాల శాతం పెరుగుతుందంటున్నారు. ఈ క్రమంలో మనమంతా ప్రకృతి విధ్వంసం, పర్యావరణ విధ్వంసం, కాలుష్యం వల్ల కలుగుతున్న అనర్థాలపై పాఠాలు నేర్చుకోవాలి. కనీసం ఇప్పటి నుంచి దిద్దుబాటు చర్యలను కఠినంగా అలవాటు చేస్తే ఓ వందేళ్లకు గానీ సమస్యకు పరిష్కారం దొరకదు. ప్లాస్టిక్ మన ఆరోగ్యానికి ప్రమాదమని తెలిసినా దీని వినియోగాన్ని తగ్గించుకోపోలేకపోతున్నాం. వీధులు, మురికి కాలువలు ప్లాస్టిక్ చెత్తతో నిండుతున్నాయి. నదులు,సముద్రాల్లో కూడా ప్లాస్టిక్‌ను నింపేస్తున్నాం. భూమి, సముద్రానలు ఓ డంప్‌యార్డుగా చేసేస్తున్నాం. ఇటువంటి ప్లాస్టిక్ భూమిలో కలవడానికి సుమారు వెయ్యి సంవత్సరాలు పడుతుంది. దీని మూలంగా నేల కాలుష్యం జరిగి భూగర్బ జలాలు విష పూరితం అవుతున్నాయి. కాల్చితే పర్యావరణ కాలుష్యం జరుగుతుంది. పర్యావరణ సమతల్యత దెబ్బతిని దీని వలన తరచూ అడవులు కాలిపోతున్నాయి. ప్రతి సంవత్సరం 8 మిలియన్ టన్నుల కంటే ఎక్కువ ప్లాస్టిక్ సముద్రాలలో కలుస్తుంది. సముద్ర ఉపరితలంలో 40శాతం ప్లాస్టిక్ చెత్తతో కప్పబడి ఉన్నదని, ఇది ఇలా కొనసాగితే 2030 సంవత్సరం నాటికి సముద్రంలో చేపల కంటే ఎక్కువ ప్లాస్టిక్ ఉంటుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రంలో వున్న జంతువులు, చేపలు శరీరంలోనికి ప్రవేశించి పర్యావరణానికి ఎంతో హాని కలిగిస్తున్నాయి. ఇది ఇలాగే కొనసాగితే 2030 నాటికి 619 మిలియన్ టన్నులు అవుతుందని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. పెన్నుల నుండి ఎలక్ట్రానిక్ పరికరాలు, బొమ్మలు, ఆహార నిల్వకి ఉపయోగించే కవర్లు, ఆట వస్తువులు పి.వి.సి పైపులు, గ్లాసులు మొదలైన వస్తువులు ప్లాస్టిక్‌తోనే తయారవుతున్నాయి.ప్లాస్టిక్ చౌకగాను, సౌకర్యవంతంగా ఉండడం వలన మన జీవితంలో భాగంగా చేసుకున్నాం. ప్లాస్టిక్ వ్యర్థాల వలన మానవునికి, పర్యావరణకి వచ్చే ముప్పు అంతాఇంతా కాదు. ప్లాస్టిక్ మన జీవితాలని ఛిన్నాభిన్నం చేస్తున్నదని తెలిసినా ప్రభుత్వాలు వాటిని నిషేధించడం లేదు. ఉత్పత్తుల పై ఆంక్షలు విధించడం లేదు. దీనిపై ప్రపంచమంతా మేల్కోవాలి. ప్లాస్టిక్ వ్యర్థాలను నిషేధించాలి. ప్లాస్టిక్ ఉత్పత్తులను నిషేధించాలి. పర్యావరణ విధ్వంసానికి కారణమవుతున్న చర్యలను నిషేధించాలి. అప్పుడే ఈ భూమ్మీద మనగలుగుతామని గుర్తించాలి. అందుకు ప్రజలుగా మనమంతా వ్యక్తిగతంగా శ్రద్ధ పెట్టాలి. ప్లాస్టిక్‌పై యుద్ధం ప్రకటించారు. ప్లాస్టిక్ వాడకాలను నిషేధించుకోవాలి. ప్రభుత్వాలు కూడా పర్యావరణం కోసం యుద్ధప్రాతిపదికన చర్యలకు సిద్ధపడాలి. కఠిన చట్టాలను చేయాలి. మొక్కలను పెంచడం, చెట్లు నరకకుండా చూడడం, కొండలు,గుట్టలను పరిరక్షించడం , ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించడం వంటి కఠిన చర్యలకు దిగాలి. ఢిల్లీ సమీపంలో పంట వ్యర్థాలను కాల్చడం ద్వారా పర్యావరణం దెబ్బతింటోంది. గాలిలో ఆక్సిజన్ శాతం తగ్గిపోతోంది. ఇవన్నీ అడ్డుకోవాల్సిఉంది. ఇందుకు ఓ కమిటీని వేసి అధ్యయనం చేయించాలి. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలి. ఫ్రాన్స్ డిక్లరేషన్ తూచ తప్పకుండా అమలయ్యేలా చేయాలి. ప్రజల్లో చైతన్యం తీసుకుని రావాలి. నిరంతరం ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి. సామాజిక మాధ్యమాలు, టివిలు, పత్రికల్లో పర్యావరణ పరిరక్షణకు ప్రచారం చేయాలి. అప్పుడే సత్ఫలితాలను సాధించగలం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇదో సవాల్‌గా తీసుకుని పర్యావరణ పరిరక్షణకు పెద్ద ఎత్తున ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంది.




# రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు

మొదటిపేజీ తరువాయి..

తోటి మహిళా కానిస్టేబుల్‌ను భక్షించే దుర్ఘటన భూపాలపల్లి జిల్లాలో జరగడం అత్యంత హేయమైన చర్య. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను అని అన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి కారకుడైన ఎస్ఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. గత పదేళ్ళలో శాంతి భద్రతలకు చిరునామాగా మారిన తెలంగాణ రాష్ట్రంలో, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో భద్రత ప్రశ్నార్థకమవటం బాధాకరం. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి ఇకమీదట ఇలాంటి ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, శాంతిభద్రతలు కాపాడాలని కోరుతున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. రాష్ట్రంలో జూనియర్ కళాశాలలు ప్రారంభమై 19 రోజులు అవుతున్నా ఇప్పటి వరకూ పాఠ్యపుస్తకాలు అందించకపోవడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. ఈ అంశంలో ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు. ప్రజా పాలన అని ప్రచారం చేసుకునే ఈ ప్రభుత్వానికి విద్య మీద, విద్యార్థుల భవిష్యత్తు మీద ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అని అన్నారు. 422 జూనియర్ కాలేజీల్లో లక్షా 60 వేల మంది పేద, బలహీన వర్గాల విద్యార్థులు చదువుతున్నారన్నారు. వారికి నాణ్యమైన విద్య అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలోని కొన్ని జూనియర్ కాలేజీల్లో మొదటి ఏడాది జీరో అడ్మిషన్స్ నమోదవడం పట్ల ప్రభుత్వం దృష్టి సారించి ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడంతో పాటు, జూనియర్ కాలేజీల్లో విధులు నిర్వర్తించే 1,654 గెస్ట్ ఫ్యాకల్టీని రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొత్తగా మంజూరైన జూనియర్ కాలేజీల్లో పోస్టులు మంజూరు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు హరీశ్ రావు వెల్లడించారు.

# ఆ ఇద్దరూ మన ప్రగతిరథ చక్రాలు

మొదటిపేజీ తరువాయి..

అదానీ గ్రూప్ సంస్థల చైర్మన్ గౌతమ్ అదానీ కొనియాడారు. 1991లో మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు సరళీకరణ విధానం ప్రకటించంతో ఇండియా 'ఇన్‌ఫ్రాస్టక్చర్ స్టోరీ' మొదలైందని, అది గత దశాబ్దంలో 'టేకాఫ్' అయిందని చెప్పారు. ముంబైలో జరిగిన సీఆర్ఐఎస్ఐఎల్ కార్యక్రమంలో అదానీ మాట్లాడుతూ, భారత్ అసాధారణ ప్రయాణంలో 1991 నుంచి 2014 వరకూ 'రన్‌వే' నిర్మాణానికి గట్టి ఫౌండేషన్ పడిందని, 2014 నుంచి 2024 వరకూ విమానం దూసుకెళ్లిందని అన్నారు. మన్మోహన్ సింగ్ అప్పటి వరకూ ఉన్న 'లైసెన్స్ రాజ్' విధానానికి తెరదించి ఆర్థిక సరళీకరణ విధానాన్ని తీసుకువచ్చారని, గత విధానంలో వ్యాపారులు పెట్టాలంటే ఎన్నో అనుమతులు అవసరమయ్యేవని, పెట్టుబడులు పెట్టాలన్నా, ధరలు నిర్ణయం విషయంలోనూ ఆంక్షలు ఉండేవని, సరళీకరణ విధానంతో ఆ అవరోధాలు తొలగాయని చెప్పారు. గత దశాబ్ద కాలంలో మౌలిక వసతుల కల్పనారంగంలో గణనీయమైన ప్రగతి సాధించామని అన్నారు. క్వాలిటీ ఆఫ్ గవర్నర్ ఇందుకు ఎంతో దోహదపడిందని, దేశ ముఖచిత్రమే మారిపోయిందని చెప్పారు. నేషనల్ ఇంటిగ్రేటెడ్ పైప్‌లైన్ (ఎన్ఐపీ)పై మాట్లాడుతూ, పబ్లిక్, ప్రైవేటు రంగం పెట్టుబడుల రెండిటి పార్టిసిపేషన్ ఇందులో కీలకమన్నారు. 2020-25కు ప్రాజె÷-టకెడ్ ఇన్వెస్టెమెంట్ రూ.111 లక్షల కోట్ల పైమాటేనని చెప్పారు. దేశవ్యాప్తంగా ఎనర్జీ, లాజిస్టిక్స్, వాటర్, విమానాశ్రయాలు, సోషనల్ ఇన్‌ప్రాస్టక్చర్ వంటి 9,000 ఇన్‌ఫ్రాస్టుకర్చర్ ప్రాజెక్టులు కార్యరూపంలోకి వస్తాయన్నారు. ఎనర్జీ ట్రాన్సిషన్ స్పేస్‌లో అదానీ గ్రూప్ 100 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాలనే యోచనలో ఉందని గౌతమ్ అదానీ తెలిపారు. ఇండియా ఆర్థిక వృద్ధిలో గ్రీన్ ఎనర్జీ కీలక పాత్ర వహించనున్నట్టు చెప్పారు. కచ్ జిల్లాలో ఇప్పటికే తాము పునరుత్పత్తి ఇంధన పార్క్ ఏర్పాటు చేశామని తెలిపారు.

# విచారణ కమిషన్‌నే ధిక్కరిస్తారా!?

మొదటిపేజీ తరువాయి..

జనాభాకు ఉపాధి కల్పించేవన్నారు. బలహీన వర్గాలకు విరివిగా రుణాలు ఇస్తేనే రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో మిగులు విద్యుత్తు ఉంది.. రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవన్నారు. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చిన విద్యుత్ సరఫరాకు ఇబ్బంది ఉండదన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త విద్యుత్ పాలసీని తీసుకురాబోతోందన్నారు. దేశ సంపద అన్ని వర్గాలకు సమానముగా పంచాలనేది రాహుల్ గాంధీ ఆలోచన అన్నారు. ఉమ్మడి కుటుంబం మాదిరిగా జాతి ఐక్యంగా ఉండాలని రాహుల్ గాంధీ విధానమన్నారు. అదే జాతికి ఆయన పిలుపు నిచ్చారన్నారు. దేశ సంపద అందరికి పంచాలని రాహుల్ గాంధీ విధానం అన్నారు. దేశంలో తెలంగాణ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని ఓ




హోటల్‌లో నిర్వహించిన 41వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయాధారిత పరిశ్రమలు, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ పార్కుల అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాలను క్లస్టర్లుగా విభజించి అభివృద్ధి చేస్తామన్నారు. ధాన్యం, మొక్కజొన్న పంట ఉత్పత్తులకు డిమాండ్ రాబోతుందన్నారు. బ్యాంకర్ల వార్షిక రుణప్రణాళిక ఆవిష్కరించారు. బ్యాంకర్లకు సామాజిక, మానవీయ కోణం ఉండాలన్నారు. పెట్టుబడులకు స్వర్గధామం హైదరాబాద్ అన్నారు. బ్యాంకర్స్ కు పాజిటివ్ దృక్పథం లేకపోతే ఏ రాష్ట్రం అభివృద్ధి చెందదు అన్నారు. నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో తెలంగాణ రూపురేఖలు మారిపోతున్నాయన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధితో ఈ రాష్ట్రం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడనుందన్నారు. వ్యవసాయరంగానికి సంబంధించి చెల్లింపుల్లో రాష్ట్ర ప్రభుత్వం రూపాయి కూడా పెండింగ్‌లో పెట్టదన్నారు. ఆయిల్ పామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహాలు అందిస్తుందన్నారు. సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలకు ఎక్కువ రుణాలు ఇవ్వాలని అన్నారు.అత్యధిక జనాభాకు ఉపాధి కల్పించేవన్నారు. బలహీన వర్గాలకు విరివిగా రుణాలు ఇస్తేనే రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో మిగులు విద్యుత్తు ఉంది.. రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవన్నారు. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చిన విద్యుత్ సరఫరాకు ఇబ్బంది ఉండదన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త విద్యుత్ పాలసీని తీసుకురాబోతోందన్నారు. దేశ సంపద అన్ని వర్గాలకు సమానముగా పంచాలనేది రాహుల్ గాంధీ ఆలోచన అన్నారు. ఉమ్మడి కుటుంబం మాదిరిగా జాతి ఐక్యంగా ఉండాలని రాహుల్ గాంధీ విధానమన్నారు. అదే జాతికి ఆయన పిలుపు నిచ్చారన్నారు. దేశ సంపద అందరికి పంచాలని రాహుల్ గాంధీ విధానం అన్నారు. పెట్టుబడి దారులకు పంచడం బీజేపీ విధానమని కీలక వ్యాఖ్యలు చేశారు. బడుగు బలహీన వర్గాలకు సంపదలో వాటా.. అధికారం లో వాటా ఉండాలి అనేది కాంగ్రెస్ విధానమని తెలిపారు. పెద్ద ప్రాజెక్టులు టెక్నికల్ నాలెడ్జి ఉన్న వాళ్ళు కట్టాలన్నారు. వాళ్ళు కాదు నేనే కడతా అని కేసీఆర్ కడితే కాళేశ్వరం కూలిపోయిందన్నారు. పనిలేని వాళ్ళు కొందరు పనికి మాలిన మాటలు మాట్లాడతారి మండిపడ్డారు. పని లేక గాడిద పళ్ళ తోమారు అనే వాళ్ళు.. ఇప్పుడు అదే మాటలు మట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం గురించి నిపుణులు సలహాలు మేరకు పనులు చేస్తామన్నారు. మేము చేసిన అప్పులో.. అప్పుల కోసం కట్టినవే ఎక్కువ అన్నారు. 36 వేల కోట్లు అప్పులకు కట్టిన్నామని తెలిపారు. బడ్జెట్ లో పొందుపరిచిన మేరకు అప్పులు తెస్తున్నారు. కేంద్ర బడ్జెట్ సమావేశాలు ఎప్పుడు అనేది చూస్తున్నామని తెలిపారు. దాని ఆధారంగా బడ్జె పెడతామన్నారు. జగదీశ్ రెడ్డి నే.. జ్యుడీషియల్ విచారణ అడిగారని తెలిపారు. మేము ప్రజాస్వామ్యం నమ్మే వాళ్లుగా? విచారణకు అదేశించామన్నారు. కక్ష సాధింపు కోసం వేసిన కమిషన్ కాదన్నారు. గతంలో విద్యుత్ శాఖ మంత్రిగా చేసిన ఆయనే విచారణ అడిగితే వేశామన్నారు. కమిషన్ ఎవరు ఉండాలని మేము వేసింది కాదు.. మాకు సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. మేము ఎవరం రోజు వారీ సమీక్ష చేయడం లేదన్నారు. జ్యుడీషియల్ విచారణ తప్పు పెట్టాల్సిన అవసరం ఏముందని తెలిపారు. దిగిపో అనాల్సిన పనేముంది అని మండిపడ్డారు. వెళ్లి వివరాలు ఇవ్వచ్చుగా అన్నారు. ఎందుకు అంత భయపడుతున్నారని తెలిపారు. రుణమాఫీకి కట్టుబడి ఉన్నామని తెలిపారు. రైతు బంధు వేయరు అనే ప్రచారం చేశారు.. కానీ వేసి చూపించామన్నారు. రుణమాఫీ మిలాగా నాలుగు సార్లు చేస్తామని.. అనలేదన్నారు. అందరూ మిలాగే ఉంటారని అనుకోకండి అన్నారు. మేము చెప్పిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తామని క్లారిటీ ఇచ్చారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు తమ మొదటి ప్రాధాన్యమని భట్టి విక్రమార్క వివరించారు.ఈ సందర్భంగా హరీష్‌రావు కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కౌంటర్ ఇచ్చారు. గత పదేళ్ళ పాలనను హరీష్ రావు మర్చిపోయారా అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన సంఘటనలు చూస్తే కడుపు తరుక్కుపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో లా అండ్ ఆర్డర్ మా ఫస్ట్ ప్రేయారిటి అన్నారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్పడే వ్యక్తులను ఉక్కుపాదంతో అణచివేస్తామన్నారు. ఇదిలావుంటే ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచాలని నిర్ణయించినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశంలో తెలిపారు. ప్రతి జిల్లాలో ఆయిల్ పామ్ పండిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగుకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు బ్యాంకులు రుణాలు పెంచాలని తెలిపారు. దశాబ్దాలుగా రైతే రాజు అంటున్నామని, కానీ బ్యాంకు గణాంకాలు చూస్తే భయం వేస్తోందని పేర్కొన్నారు. బహుళజాతి, ఇన్‌ఫ్రా కంపెనీలకు రూ.వేల కోట్ల రుణాలు ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. రైతులకు రుణాలు ఇవ్వడానికి మాత్రం బ్యాంకులు వెనకడుగు వేస్తున్నాయన్నారు. పెద్దలకు ఒక న్యాయం.. పేదలకు మరో న్యాయం ఉండకూడదని చెప్పారు. నిబంధనల ప్రకారమే బ్యాంకర్లు వ్యవహరించాలని సూచించారు.

## 21న హైదరాబాద్‌లో బొగ్గుగనుల వేలం

మొదటిపేజీ తరువాయి..

నగరంలో గనుల వేలం నిర్వహించిన ప్రభుత్వం మొట్టమొదటి సారిగా ఈనెల 21న హైదరాబాద్ కేంద్రంగా వేలం నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో వేలంపాటకు రాష్ట్రం నుంచి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను హాజరు కావాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ సమాచారం అందచేసింది. కేంద్రం వేలానికి పెట్టిన గనుల్లో సింగరేణి సమీపంలోని శ్రావణపల్లి బొగ్గు గని కూడా ఉంది. అయితే అక్కడ 11.99 కోట్ల టన్నుల బొగ్గు గనుల నిల్వలు ఉన్నట్లుత భూ గర్భ సర్వేలో తేలింది. దీంతో ఈ గనిని ఎలాగైనా దక్కించుకునేందుకు సింగరేణి తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో హైదరాబాద్‌లో తొలిసారి గనుల వేలంలో ఆ సంస్థ పాల్గొంటోంది.

## నాకు పదవి కరీంనగర్.. ప్రజల భిక్ష

మొదటిపేజీ తరువాయి..

కాదు.. దేశ రక్షణ, ధర్మ రక్షణ, సమాజ సంఘటితం కోసం... తెలంగాణ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయడం కోసం ఉపయోగిస్తా. రాజకీయాలకు అతీతంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఈ పదవిని ఉపయోగిస్తా.'అని బండి సంజయ్ అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు... ఎన్నికల తరువాత పూర్తిగా తెలంగాణ అభివృద్ధి, కరీంనగర్ అభివృద్ధి కోసమే పనిచేస్తానని అన్నారు. రేపు కిషన్ రెడ్డి రాష్ట్రానికి రానున్న నేపథ్యంలో ఆయనతో కలిసి బేగంపేట విమానాశ్రయం నుండి పార్టీ రాష్ట్ర కార్యాలయానికి వెళుతున్నా. సెల్యూట్ తెలంగాణ పేరుతో నిర్వహించే ఈ కార్యక్రమానికి తెలంగాణలోని ప్రతి ఒక్కరూ తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నా అని బండి సంజయ్ అన్నారు.



## ఓఆర్ఆర్, రీజినల్ రింగ్‌రోడ్డు మధ్య రేడియల్ రోడ్లు

మొదటిపేజీ తరువాయి..

చార్జీలు చెల్లిస్తామని చెప్పానని, దాంతో పనులు ప్రారంభమయ్యాయని అన్నారు. ఏ రోడ్డు చెడిపోయినా కేవలం కాంట్రాక్టరే బాధ్యుడు కాదని, సంబంధిత అధికారి కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందని సూచించారు. అంబర్ పేట ఫ్లై ఓవర్ పనులు త్వరలోనే పూర్తి కాబోతున్నాయని, నెల రోజుల్లో ప్రారంభిస్తామని ఈఎన్సీకి మంత్రికి చెప్పారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ తర్వాత మరో 4.4 కిలోమీటర్ల 6 లేన్ల రహదారి విస్తరణ 82 శాతం పూర్తయ్యిందని, అటవీ అనుమతుల 1.1 కి.మీ వల్ల ఆగిందని, అటవీ అనుమతులు కాగానే పనులను పూర్తి చేస్తామని ఈఎన్సీకి మంత్రికి వివరించారు. డిసెంబరులోపే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్ -65) విస్తరణ పనులు పూర్తయ్యేలా చూస్తామని కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రహదారులపై సమీక్ష అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'రాష్ట్రానికి కీలకమైన ప్రాజెక్టులు కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయి. ఔటర్ రింగ్‌రోడ్డు, శంషాబాద్ విమానాశ్రయంతో హైదరాబాద్ రూపురేఖలు మారిపోయాయి. నల్గొండ బైపాస్ రోడ్డు గురించి కేంద్రమంత్రి గడ్కరీతో చర్చించా. ఆర్ఆర్ఆర్‌ను కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని కేంద్ర మంత్రి చెప్పారు. యుటిలిటి ఛార్జీలు భరించేందుకు భారాస ప్రభుత్వం ఇష్టపడలేదు. దీంతో ఆ ప్రాజెక్టు కొంతకాలం ఆగింది. యుటిలిటి ఛార్జీలు భరిస్తామని మేం చెప్పడంతో మళ్లీ కదలిక వచ్చింది. ఈసారి రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్)పై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించింది. నాగ్‌పూర్-మంచిర్యాల హైవే నిర్మాణంపై కూడా కేంద్రంతో చర్చించాం. విజయవాడ-హైదరాబాద్ హైవేను డెత్ రోడ్డు అని కేంద్రమంత్రి గడ్కరీ పేర్కొన్నారు. ఎన్‌హెచ్-65పై 17 బ్లాక్ స్పాట్‌లను గుర్తించి మరమ్మతులు చేపట్టాం. విజయవాడ-హైదరాబాద్ హైవేను ఆరు లేన్లుగా మార్చే ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తాం. డిసెంబరులోపే ఎన్‌హెచ్ 65 విస్తరణ పనులు పూర్తయ్యేలా చూస్తాం అని మంత్రి తెలిపారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు నత్తనడకన సాగడంపై మంత్రి ఆరా తీశారు. కాంట్రాక్టర్ వల్లే ఈ పరిస్థితి వచ్చిందని అధికారులు చెప్పగా.. ఈ అంశాన్ని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లి కాంట్రాక్టర్‌ను మార్చడం లేదా, పనులు వేగవంతం చేయించాలని అధికారులకు సూచించారు. అంబర్‌పేట ఫ్లై ఓవర్ పనులు తుది దశకు చేరాయని, మరో నెలరోజుల్లో ట్రాఫిక్‌కు అనుమతిస్తామని అధికారులు తెలిపారు.

## అసోంలో వరదపోటు: 30మంది మృతి

గౌహతి,జూన్19: అస్సాంలో తీవ్రమైన వరదల కారణంగా ఇప్పటివరకు 30 మందికి పైగా మరణించారు. 15 జిల్లాల్లో 1.61 లక్షల మంది బాధితులయ్యారు. కరీంగంజ్ జిల్లా లోని బదర్‌పూర్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడడంతో ఒక మహిళ. ఆమె ముగ్గురు కుమార్తెలు, అలాగే మూడేళ్ల బాలుడు సహా ఐదుగురు వ్యక్తులు మరణించారు. గైనచోర గ్రామంలో మంగళవారం రాత్రి కొండచరియలు విరిగిపడ్డాయి. గత మే నెలలో రెమాల్ తుపాను వల్ల కొండచరియలు విరిగిపడి పలువురు మరణించగా, ఇప్పటివరకు మొత్తం మరణాల సంఖ్య 30 కి చేరుకుంది. గైనచోర గ్రామ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడడంతో శిథిలాల నుంచి ఐదు మృతదేహాలను వెలికి తీసినట్టు కరీంగంజ్ జిల్లా ఎస్పి తెలిపారు. కరీంగంజ్ లో వరద నీటిలో 152133 మంది కొట్టుమిట్టాడుతున్నారు.

## జర్నలిస్టుల ఇళ్లస్థలాలకు త్వరలోనే పాలసీ

మొదటిపేజీ తరువాయి..

ఒదని, వారం, పది రోజుల్లోనే దానికి సంబంధించిన జీవో విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. అలాగే హైదరాబాద్లో మిగిలిపోయిన మిగతా జర్నలిస్టులకు, జిల్లాలు, మండలాల్లో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు త్వరలోనే ఒక పాలసీని తీసుక వస్తున్నామని చెప్పారు. గతంలో ఖమ్మంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలకు సంబంధించి ఇచ్చిన జీవో



చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, రాజశేఖర్ రెడ్డి మాత్రమే జర్నలిస్టులకు మేలు చేశారని చెప్పారు. మార్పు కావాలని ప్రభుత్వాన్ని ఎన్నుకున్న మనమే అన్ని సాధించుకుంటామన్నారు. యుద్ధ ప్రాతిపదికన జర్నలిస్టులకు భూములు స్వాధీనం చేస్తామని తెలిపారు. ఖమ్మంలో జర్నలిస్టులకు రెండు మూడు రోజుల్లో క్లియర్ చేస్తామని వెల్లడించారు. హెల్త్ కార్డు సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. కొత్త ప్రభుత్వ ఏర్పాటులో జర్నలిస్టుల పాత్ర చాలా గొప్పదని అన్నారు. అమరులైన జర్నలిస్టులకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని అన్నారు. జర్నలిస్టులపై దాడుల గురించి నియంత్రణ చట్టం రూపొందిస్తా మని మంత్రి పొంగులేటి తెలిపారు. రాష్ట్రంలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు త్వరలోనే కొత్త పాలసీని తీసుకు వస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. బుధవారం ఖమ్మంలో జరుగుతున్న టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర తృతీయ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల కీలక పాత్రను పోషించారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పడికట్టు పదాలతో సమస్యలు తీరుస్తామంటూ హామీలు ఇచ్చారే గాని ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా పాలన రావడానికి జర్నలిస్టులు కృషి చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదులో గతంలో జర్నలిస్టులకు ఇచ్చిన స్థలాలకు సంబంధించి కోర్టులో కేసు వల్ల ఆగిపోయాయని, ఏడాది క్రితమే ఆ కేసు క్లియర్ అయినా కూడా గత ప్రభుత్వం ఇప్పటివరకు వారికి ఇళ్లస్థలాలను ఇవ్వలేదని విమర్శించారు. త్వరలోనే ఆ స్థలాలను హైదరాబాద్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ సభ్యులకు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉ

ఆగిపోయిందని తెలిపారు. మరొక స్థలాన్ని చూడాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించామని ఆ ప్రక్రియ వారం రోజుల్లో పూర్తవుతుందని ప్రకటించారు. అక్రిడిటేషన్ల గడువు ఈ నెలాఖరు తో ముగుస్తున్నదని, మరో మూడు మాసాల పాటు గడువు పెంచుతున్నామని దీనికి సంబంధించిన ఉత్తర్వులు ఒకటి వెలువడనున్నాయని మంత్రి పేర్కొన్నారు. వందకు వంద శాతం జర్నలిస్టులకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని, హెల్త్ కార్డులకు సంబంధించి, వివిధ రాష్ట్రాల్లో ఉన్న పాలసీలను అధ్యయనం చేసి దానికి అనుగుణంగా జర్నలిస్టులకు వైద్యాన్ని అందిస్తామని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, రక్షణ కోసం ఉన్నటువంటి అన్ని రకాల కమిటీలను త్వరలోనే పునరుద్ధ రిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి, ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, టియుడబ్ల్యూజే (ఐజెయు) రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్, ప్రధాన కార్యదర్శి విరహత్ అలీ, ఐజేయూ ప్రతినిధులు నరేందర్ రెడ్డి, కే సత్యనారాయణ, వివిధ జిల్లాల నుంచి వచ్చిన జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

## హర్యానాలో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ

### కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరిన కిరణ్‌చౌదరి

చండీఘడ్,జూన్19:హర్యానా అసెంబ్లీకి త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. అలాంటి వేళ ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కిరణ్ చౌదరి, ఆమె కుమార్తె శృతి చౌదరి భారతీయ బుధవారం జనతా పార్టీలో చేరారు. న్యూఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టార్.,హర్యానా సీఎం నయాబ్ సింగ్ సైనీ సమక్షంలో వారిద్దరు బీజేపీ కండువా కప్పుకున్నారు. అనంతరం వారు విలేకర్ల సమావేశంలోమాట్లాడారు. బీజేపీ విధి విధానాలు రాష్ట్రాన్ని, దేశాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నాయని వారు పేర్కొన్నారు. ప్రధాని మోదీని వరుసగా ప్రజలు ఎన్నుకుంటున్నారని చెప్పారు. బీజేపీ.. ఎలా దినదినాభివృద్ధి చెందుతుందో చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం ఏమి కావాలన్నారు. బీజేపీని తాము మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. హర్యానా కాంగ్రెస్ పార్టీలో చోటు చేసుకోన్న విపరీత ధోరణలను ఈ సందర్భంగా వారు



సోదాహరణగా వివరించారు. దాదాపు రెండు దశాబ్దాల క్రితం.. హర్యానా వికాస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశామని గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీ జెండాను వదిలి.. బీజేపీ జెండాను చేతిలోకి తీసుకోవాలంటూ ఈ సందర్భంగా తమ మద్దతుదారులకు వారు పిలుపునిచ్చారు. హర్యానాలో వరుసగా మూడోసారి బీజేపీ గెలిపించేందుకు సిద్ధం కావాలంటూ మద్దతుదారులకు కిరణ్ చౌదరి, శృతి చౌదరి సూచించారు. మరోవైపు కిరణ్ చౌదరి.. హర్యానా మాజీ సీఎం బన్సీలాల్ కోడలు. ప్రస్తుతం ఆమె బివానీ జిల్లాలోని తోషమ్ అసెంబ్లీ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఇక హర్యానా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షురాలిగా శృతి చౌదరి ఉన్నారు. అయితే వీరిద్దరు మంగళవారం కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన విషయం విధితమే. ఈ మేరకు రాజీనామా లేఖను ఆ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గేకు పంపారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనాల శాఖ
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం (R&B) అసెంబ్లీ బిల్డింగ్స్ డివిజన్, బషీర్‌బాగ్, హైదరాబాద్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు
NIT No.07/2024-25/ABD/DB/NIT/212 తేదీ: 18/06/2024 సంబంధించి హైదరాబాద్‌లోని గోల్కొండ బల్కంపేట్‌లో సెక్యూరిటీతో పాటు బారికేడింగ్ క్యూ-లైన్‌ను అందించడంలో 3 పనుల కోసం అర్హత కలిగిన నమోదిత కాంట్రాక్టర్ల నుండి ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించబడ్డాయి, హైదరాబాద్ జిల్లా కలెక్టరు ద్వారా హైదరాబాదులో ECV రూ. 30,88.654/- అంచనాలతో మంజూరు చేయబడింది, ఐటమ్స్ వివరణ ECV, EMD లభ్యత కింద పత్రాలు, ముఖ్యమైన తేదీలు టెండర్ షరతులు టెండర్ యొక్క అర్హత మరియు అన్ని ఇతర వివరాలు డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ 19-06-2024 డౌన్‌లోడ్ ముగింపు తేదీ 26.06.2024 http://tender.telangana.gov.in అందుబాటులో ఉన్నాయి
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B)
అసెంబ్లీ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్
DIPR R.O. No. : 127-DP/CL/ADVT/1/2024-25, Date: 19-06-2024

## గిరిజన ప్రాంతానికి బస్సు పునఃప్రారంభం

### ఎమ్మెల్యే చొరవతో బస్సు సౌకర్యం

మంచిర్యాల ( ప్రజాజ్యోతి )జూన్ 19

ఈరోజు కాసిపేట మండలం గట్రావుపల్లి గ్రామపంచాయతీలో మంచిర్యాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును పునః ప్రారంభించడం జరిగింది, ఇంతకుముందు ఈ బస్సు మల్కాపల్లి లక్ష్మీపూర్ వెంకటాపూర్ సోనాపూర్ గట్రపల్లి వరకు బస్సు సౌకర్యం ఉండేది రాత్రి వేళలో ఈ ఏరియాలో దయ్యాలు తిరుగుతున్నాయనే నెపంతో ఈ గిరిజన ప్రాంతాలకు బస్సును నిలిపివేయడం



జరిగింది. దీనివలన ఈప్రాంతాలలో నివశిస్తున్నటువంటి అనేక గ్రామాల గిరిజనులకు బస్సు సౌకర్యం మళ్లీ అందని ద్రాక్ష గానే మిగిలింది. వీరు బస్సు ప్రయాణం చేయాలంటే 10 కి.మీ యాపల్ లేదా దేవాపూర్ వెళ్లి బస్సు ప్రయాణం చేయవలసి వచ్చేది ఎంతోమంది అధికారులకు నాయకులకు చెప్పిన ప్రయోజనం లేకపోయింది ఈవిషయాన్ని మంచిర్యాల ఎమ్మెల్యే శ్రీకొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకి విన్నవించిన వెంటనే మంచిర్యాల బస్సు డిపో అధికారులతో మాట్లాడి మళ్లీ ఈగిరిజన ప్రాంతాలకు బస్సు ప్రారంభించే విధంగా చేశారు దీనికిగాను ఇక్కడి గిరిజనులు సంతోషం వ్యక్తం చేస్తూ మేము ప్రేమ్ సాగర్ రావుకి రుణపడి ఉంటామని వారు చేసిన సాయం మరువలేనిదని కొనియాడారు గిరిజనులందరు మంచిర్యాల ఎమ్మెల్యే శ్రీకొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకి కృతజ్ఞతలు తెలిపారు.

## వంద శాతం ఉత్తీర్ణత ధ్యేయంగా పని చేస్తున్న సాంఘీక సంక్షేమ గురుకులాలు: ఆర్ సీ ఓ కొప్పుల

బెల్లంపల్లి జూన్ 19 ప్రజా జ్యోతి

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 100% ఉత్తీర్ణత ధ్యేయంగా పనిచేస్తున్నాయని గురుకుల పాఠశాలల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ కొప్పుల స్వరూపా రాణి అన్నాను. గురువారం బెల్లంపల్లి



పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల ఈ పాఠశాలను ఆర్సీవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం 17 గురుకుల పాఠశాలలు రెండు డిగ్రీ కళాశాల లు పనిచేస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. పాఠశాలలు ప్రారంభమైన నాట్ నుంచి ఇప్పటివరకు 70 నుంచి 80 శాతం వరకు విద్యార్థుల హాజరు పెరిగిందని తెలిపారు. ఐదవ తరగతి లో ప్రవేశం కొరకురకు నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించిన విద్యార్థులకు మెరిట్ ఆధారంగా ఆన్ లైన్ విధానం ద్వారా విద్యార్థులనుంచేర్చు కుంటున్నట్లు ఆమెస్పష్టం చేశారు. ఇప్పటి వరకు 1,2 వ లీస్ట్ ల విద్యార్థులను చేర్చుకుంటుండగా మరో విడత కౌన్సెలింగ్ నిర్వహించి ఉన్న బ్యాక్ లాగ్ కాలీలను వర్తిచ్చేస్తామని వెల్లడించారు. బెల్లంపల్లి సీ వో ఈ పాఠశాల రాష్ట్రంలోనే ఫలితాల సాధనలో అగ్రగామిగా నిలవడం అభినందనీయమన్నారు ప్రిన్సిపల్ అయిన సైదులు పాఠశాల సిబ్బందిని ఆర్ సీ వో అభినందించారు. ఫలితాల సాధనలో విద్యార్థులు దృష్టి సారించి ఉన్నత అవకాశాలు పొంది విద్యల ఉత్తమంగా నిలవాలని ఆమె సూచించారు.

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

మందమర్రి , జూన్ 19(ప్రజాజ్యోతి) :

మందమర్రి ఏఐటీయూసీ బ్రాంచి కార్యాలయంలో కేకే ఓసిలో ఆర్ వి ఆర్ కంపనీ ఆపరేటర్ల జీతాలు సమస్యలపై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ



సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ సెంట్రల్ కార్యదర్శి అక్బర్ అలి హాజరై మాట్లాడుతూ వాల్వో ఆపరేటర్ లకు పనికి సమాన వేతనాలు ఇవ్వాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున సమ్మె నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో సలేంద్ర సత్యనారాయణ మందమరి బ్రాంచ్ సెక్రటరీ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్ మందమర్రి కాంట్రాక్ట్ వర్కర్స్ సెక్రటరీ జెట్టి మల్లయ్య అసిస్టెంట్ సెక్రటరీ వెల్లి ప్రభాకర్ కేకే ఓసి ఫిట్ సెక్రటరీ రాజేష్ యాదవ్ ఆర్కేపి బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ ఇప్పకాయల లింగయ్య కేకే ఓసి కాంట్రాక్ట్ వర్కర్స్ ఫిట్ సెక్రెటరీ గోలేటి రాజకుమార్, యాదన్న రాయమల్లు తదితర ఆర్ వి ఆర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## చంపుతామని బెదిరించిన వ్యక్తులకు జైలు శిక్ష

రామకృష్ణాపూర్, జూన్ 19, ప్రజా జ్యోతి:

రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పులిమడుగు గ్రామానికి చెందిన బుక్య బాబురావు, బుక్య బీమా, బుక్య ప్రవీణ్ లు అదే గ్రామానికి చెందిన బుక్య లక్ష్మితో 2021 జనవరి 11 న గొడవ పెట్టుకుని లక్ష్మి పై దాడి చేసి ఆమెను చంపుతామని బెదిరించడంతో రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం



జరిగింది. అప్పటి ఎస్ఐ కే రవి ప్రసాద్ కేసు నమోదు చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది. విచారణ సమయంలో రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ కోర్ట్ కానిస్టేబుల్ డి.శ్రీనివాస్ కేసుకు సంబంధించిన సాక్షులను ప్రవేశపెట్టగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ షహీన్ సుల్తానా కేసు వాదించారు. వాదోప వాదనలు విన్న తర్వాత జ్యూడిషియల్ ప్రిన్సిపాల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ సంపత్ నిందితులకు ఒక్కొక్కరికి నెల రోజుల జైలు శిక్ష వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసులో సాక్షులను ప్రవేశపెట్టిన కోర్టు కానిస్టేబుల్ డి.శ్రీనివాస్, లిజన్ ఆఫీసర్స్ గులాం, దస్తగిరి, అప్పటి ఎస్ఐ కె రవి ప్రసాద్, ఎస్ఐ రాజశేఖర్ ను రామగుండం సిపి ఎం.శ్రీనివాస్, మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి అభినందించారు

## తమ చే కొందరు కౌన్సిలర్లు ఇళ్ళ లో పనులు చేయించుకున్నారు

### ఎమ్మెల్యే గారు మమ్మల్ని పనిభారం నుంచి కాపాడండి.. మున్సిపల్ శానిటరీ సిబ్బంది వేడుకోలు

బెల్లంపల్లి జూన్ 19 ప్రజా జ్యోతి

ఎమ్మెల్యే గారు మున్సిపాలిటీలో తామున్నదే తక్కువ సిబ్బంది కొందరు మున్సిపల్ కౌన్సిలర్లు తమ చే ఇళ్లల్లో పనిచేయించుకోవడంతో ఇళ్లల్లో బయట



పనిచేయడం కష్టంగా ఉంది అధిక పని భారం మోపుతున్నారు తమకు వారి నుంచి రక్షణ కల్పించండి సారు అంటూ బెల్లంపల్లి మున్సిపల్ పారిశుధ్యకార్మికులుగురువారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు వినోద్ ను వేడుకున్నారు. బెల్లంపల్లి మున్సిపల్ సమావేశంలో పాల్గొన్నందుకు వచ్చినాయి ఎమ్మెల్యే ను పారిశుద్ధ సిబ్బంది మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కలిసి తమ గోడు వెళ్ళబుచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు రాళ్ళబండి సురేష్ మాట్లాడుతూ మున్సిపాలిటీ లో 60 మంది కార్మికులు ఉండగా వారిలో 10 మదిని కలెక్షన్ బాయిలు గా, మరో 15 మందిని వివిధ రకాల పనులకు వాడుకుంటున్నారని మిగతా 34 వార్డు లకు కేటాయించారని తెలిపారు వీరిలో 15 మంది వరకు మున్సిపల్ కౌన్సిలర్లు తమ ఇళ్లలో పని చేయించుకుంటూ ప్రైవేట్ పనులు వాడుకుంటున్నారని దీంతో పారిశుద్ధం పనులు కౌన్సిలర్ల ఇళ్లల్లో పనులు చేయించుకోవడం ద్వారా తాము అధిక పని భారాన్ని గురవుతున్నామని ఆయన ఎమ్మెల్యేకు వివరించారు మున్సిపాలిటీలో జనాభా పెరుగుతున్నందున అదనంగా పారిశుద్ధ సిబ్బంది పెంచాలని ఈ విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని వారు ఎమ్మెల్యేలు కోరారు అందుకు స్పందించిన ఎమ్మెల్యే ఈ సమస్యను పరిష్కరించే కృషి చేస్తారని హామీ ఇచ్చారు

## నీట్‌పై స్పందించాలని పిడిఎస్‌యూ నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన

### పరీక్షా పే చర్చ నిర్వహించే మోదీ నీట్ అవకతవకలపై సమాధానమివ్వాలి

### లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడినా పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం

### పి. డి. ఎస్. యూ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు వాగ్మారే మహేందర్

నిర్మల్ జూన్ 19 ( ప్రజా జ్యోతి ):

ఎంబీబీఎస్, ఇతర వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహిం చిన నీట్-యూజీ ఎంట్రన్స్ లో అవకతవ కలు జరిగాయన్న ఆరోపణలకు సంబంధించి దేశవ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో నెలకొన్న అనుమానాలను ఉన్న




దేశ ప్రధాని మోదీ స్పందించక పోవడన్ని నిరసిస్తూ ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి. డి. ఎస్. యూ నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం సర్కిల్ వద్ద ప్లకార్డులతో నిరసన కార్యక్రమం చేయడం జరిగిందని పి. డి. ఎస్. యూ జిల్లా అధ్యక్షులు అన్నారు. బిహార్ లో రూ.30 లక్షలకు నీట్ ప్రశ్నపత్రాలు విక్రయించారని, ఈ వ్యవహారంలో అరెస్టులు జరుగుతున్నాయని వార్తలు వస్తున్నప్పటికీ కేంద్రం నరేంద్ర మోదీ ప్రభుత్వం నిమ్మ కు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని నరేంద్ర మోదీ ప్రభుత్వం పై వారు మండి పడ్డారు. నిట్ పరీక్ష ఫలితాలలో 67 మందికి మొదటి ర్యాంకు ఎలా? నీట్ పరీక్షలో గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏకం గా 67 మందికి మొదటి ర్యాంకులు రావడం ఎన్నో అనుమానాలకు తావిస్తోందన్నారు. ఒకే సెంటర్ నుంచి పరీక్ష రాసిన 8 మంది విద్యార్థు లు 720 మార్కులు సాధించడం చూస్తే.. బీజేపీ హయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో అర్థమ వుతోందన్నారు. ఫలితాలను 10 రోజులు ముందుకు జరిపి సరిగ్గా ఎన్నికల ఫలితాల రోజే ప్రకటించడం కూడా అనేక సందేహాలకు తావిచ్చిందన్నారు. ఇప్పటికైనా నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలన్నారు అలాగే మానిటరింగ్ చేయడంలో విఫలం చెందిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు, విద్యార్థులు సంజాయిషీ చెప్పాలని కేంద్రం ప్రభుత్వన్ని డీమాండ్ చేశారు. నీట్ నిర్వహణంలో వివాదాలు నిత్యం జరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యార్థులు కోరుతున్నట్లు నీట్ ఎగ్జాం ను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలని మరియు కోచింగ్ సెంటర్లు పేరుతో, కన్సల్టెన్సీల పేరుతో పెపర్ లికేజీలు చేస్తున్న నీట్ కోచింగ్ సెంటర్ల అనుమతులు రద్దు చేసి పేపర్ లీకేజీ కి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి నిట్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని నరేంద్ర మోదీ ప్రభుత్వన్ని వారు డీమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి. డి. ఎస్. యూ జిల్లా ఉపాధ్యక్షుడు పవార్.కిరణ్ విద్యార్థులు భూమిక,కావ్య, స్పందన, అఖిల, అనూష తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

### -గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా చూడాలి

### - బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్

బోథ్,జూన్,19. (ప్రజా జ్యోతి):

రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిని కలిసిపాఠశాలల మౌలిక వసతుల కల్పన విద్య సమస్యల విషయమై దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్. ఈ క్రమంలో ఆయన తో మాట్లాడుతూ గిరిపుత్రులకు నాణ్యమైన విద్యను అందించేలా చూడాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం ఆయన తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంను సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తన నియోజకవర్గమైన బోథ్ పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో నెలకొన్న సమస్యలు, ముఖ్యంగా ఉపాధ్యాయుల కొరతను బుర్ర వెంకటేశం దృష్టికి తీసుకెళ్లారు. త్వరితగతిన ఉపాధ్యాయులను నియమించి తమ నియోజకవర్గ గిరిజన బిడ్డలకు నాణ్యమైన చదువును అందించేలా చూడాలని కోరారు. నియోజకవర్గంలో పలు పాఠశాలలకు నేటికి సరైన భవనాలు లేవని వీటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఉపాధ్యాయుల కొరత వల్ల పేద కుటుంబ విద్యార్థులు నష్టపోతున్నారని, కుటుంబ పరిస్థితులను బట్టి ప్రవేటు పాఠశాలలో చదివిపించలేక తమ తల్లిదండ్రులు తమ పిల్లల చదువును మధ్యలోనే మానిపించేస్తున్నారని దీనిని దృష్టి పెట్టుకొని వీలైనంత త్వరగా ఉపాధ్యాయులను నియమించాలని విన్నవించారు. సమస్యల పరిష్కారం



పట్ల కార్యదర్శి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తెలిపారు.

## ఆదిలాబాద్ లో ఘనంగా రా హుల్ గాంధీ జన్మదిన వేడుక లు

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 19, (ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బు ధవారం అదిలాబాద్ జిల్లాలో ఘణంగా జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా కేక్ కట్ చేసి



మి ఠాయిలు పంచుకుతిన్నారు.

**జిల్లా కేంద్రంలో...**

ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడు కలు జిల్లా కేంద్రంలో బుధవా రం ఘనంగా జరుపు కున్నారు. పట్టణంలోని మాజీమంత్రి సి ఆర్ ఆర్ నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ డి సిసి అధ్యక్షుడు సాజిద్ ఖాన్ కేక్ కట్ చేశారు. అనంతరం మిఠాయిలు పంచు కు న్నారు. ఈ కార్య క్ర మంలో మాజీ మా ర్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి, నా యకుల లక్ష్మారెడ్డి, ముర్తుజా భాయ్, మునీర్ భాయ్, శకీర్ భాయ్, అఖ్తర్ భాయ్, మధుకర్ భాయ్, ఇమ్రాన్ భాయ్, ఎం బి టి మహమూద్ భాయ్, రిజ్వా న్ భాయ్ రాహుల్ గాంధీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**కంది శ్రీనివాసరెడ్డి ప్రజాసేవాభ వన్ లో..**

భారత కాంగ్రెస్ ఆశాకిరణం రా హుల్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. త్వరలో దేశ ప్రధా ని కూడా కాబోతారని ధీమా వ్య క్తం చేశారు. ఆదిలాబాద్ పట్ట ణంలోని ఆయన క్యాంపు కా ర్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీంతో పండగ వాతావరణం కనిపించిది. పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ శ్రేణు ల మధ్య భారీ కేక్ కట్ చేసి ఒక రికార్డు తినిపించికొని రాహుల్ గాంధీ కి పుట్టిన రోజు శుభాకాం క్షలు తెలిపారు. అనంతరం కం ది శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ కుటుంబానికి నేడు పం డగ రోజన్నారు. అనేక త్యాగా లు చేసిన కుటుంబంలో జన్మిం చిన గొప్పనాయకుడని కొని యాడారు. ఆయన చేసిన సా హసోపేత మైన భారత్ జోడో యాత్ర, భారత్ న్యాయ యాత్ర చరిత్రలో నిలిచి పోతాయన్నా రు. ఈ యాత్రల ద్వారానే కాంగ్రె స్ పార్టీ తిరిగి పుంజుకుందని తెలిపారు. దీంతో బీజేపీ నేతృ త్వంలోని ఎన్డీయే కూటమిని శాసించే స్థితికి ఇండియా కూట మి నిలిచిందన్నారు. దాని ఫలితంగా బీజేపీ రెండు ప్రాంతీ య పార్టీల సహకారంతో కేంద్రం లో అధికారాన్ని చేపట్టాల్సివ చ్చిందని, ఇదెప్పుడైనా కూలి పోయే అవాశముందని అన్నా రు. లోక్ సభ ఎన్నికల ఫలితా లు కాంగ్రెస్ పార్టీలో సరికొత్త జోష్ నింపాయన్నారు. సంపన్న కుటుంబంలో పుట్టిన్నప్పటికీ ఆ యన అనేక సవాళ్లను ఎదుర్కొ న్నారన్నారు. ఎన్నివిమర్శలొచ్చినా రాహుల్ ఏ దశలోనూ వెన కడుగు వేయ లేదని, బీజేపీ విమర్శలెక్కుపెట్టినా ఆయన తనదైన మార్క్‌తో దేశ రాజకీ



యాల్లో కీలక శక్తిగా అవతరిం చారన్నారు. సర్వే సంస్థలు కూ డా అంచనా వేయని రీతిలో లోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమి గణనీయ సంఖ్యలో సీట్లు సాధించడం వెనుక రాహు ల్ శ్రమ, వ్యూహాలు ఉన్నాయ న్నారు. అటు దేశంలోనే కాకుం డా ఇటు ఆదిలాబాద్ లోను కాంగ్రెస్ పార్టీ గతంలోకంటే కూ డా మెరుగైన స్థితిలో ఉందన్నా రు. అసెంబ్లీ ఎన్నికలలో మైన స్ ఉన్నా ఓట్ బ్యాంకును ప్లస్ గా మల్చడంతో పాటు ఎన్నడు లేని విధంగా 48 వేల వరకు ఓ ట్లు సాధించగలిగామన్నారు. అనంతరం లోక్ సభ ఎన్నికల లో దీనిని 77 వేల వరకు తీ సుకెళ్లగలిగినందుకు తనకు సం తోషంగా ఉందన్నారు. దీని వె నుక కాంగ్రెస్ శ్రేణులకృషి అ మోఘమన్నారు. వచ్చే ఎన్నికల నాటికి ఈ సంఖ్యను లక్ష దా టించాలన్నారు. అంతే కాకుండా గ్రామ పంచాయతీ, మండల పరిషత్ ,జిల్లా పరిషత్ , మున్సి పల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగించే లా అందరు కలసికట్టుగా పని చేయాలన్నారు. గెలుపే లక్ష్యం గా ముందడుగు వేయాలని పి లుపు నిచ్చారు. అనంతరం క్యాంపు ఆఫీస్ అప్ డేట్స్ క్యూ ఆర్ కోడ్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవ ర్గంలోని నాయకులు , కార్యకర్త లు అభిమానులు పాల్గొన్నారు.

**గాంధీ భవన్ రక్తదాన శిబిరంలో పాల్గొన్న బోథ్ నియోజవర్గ యువజన కాంగ్రెస్ ప్రెసిడెంట్**

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొ త్తకాపు శివసేన రెడ్డి పిలుపు మేరకు గాంధీభవన్ లో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ ఆపద్బాం ధవుడు, ప్రజాబంధు జన నా యకుడు. రాహుల్ గాంధీ 54వ జన్మదినం సందర్భంగా భారీ రక్తదాన శిబిరం ఏర్పాటు చే శా రు. అభిమాన నేత జన్మ దినం సందర్భంగా యువజన కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తునరక్త దానం చేయడం జరిగింది రక్తదానం చేసిన వారిలో బోథ్ నియోజ కవర్గ యువజన కాంగ్రెస్ ప్రెసి డెంట్ బద్దంపోతా రెడ్డి, అభి మాన నేత రాహుల్ గాంధీ పు ట్టిన రోజు సందర్భంగా రక్త దా నం చేయడం చాలా గొప్ప అ నుభూతిగా ఉందని కొనియా డారు. ఈ సందర్భంగా తెలం గాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు శివ సేన రెడ్డ రక్త దానం చేసిన వారిని ప్రశం సించారు.

## ప్రజాపాలన సేవ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

రామకృష్ణాపూర్, జూన్ 19, ప్రజా జ్యోతి:

క్యాతనపల్లి పురపాల సంఘం కార్యాలయం నందు నిర్వహించబడుతున్న ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ ఎన్ మురళీకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన



కార్యక్రమంలో భాగంగా అభయహస్తం ఆరు గ్యారంటీలో అమలులో భాగంగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు మహాలక్ష్మి పథకంలో భాగంగా 500 రూపాయలకు గ్యాస్, గృహ జ్యోతి పథకం కింద కుటుంబానికి ప్రతి నెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కి సంబంధించి ఇప్పటివరకు లబ్ధి పొందని వారు ప్రజాపాలన సేవా కేంద్రం పురపాలక సంఘ కార్యాలయంలో ప్రతిరోజు ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు, మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించాలని తెలిపారు. దరఖాస్తుదారులు ప్రజా పాలన సేవ కేంద్రమునకు వచ్చేటప్పుడు తమ వెంట ప్రజా పాలన రసీదు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కరెంట్ బిల్లు, గ్యాస్ బిల్లు, ఓటీపీ కొరకు ప్రజాపాలన దరఖాస్తులో నమోదు చేసిన నెంబర్ గల ఫోన్ వెంట తీసుకొని రావాలని తెలిపారు.

## మందమర్రిలో ఇపి ఆపరేటర్ ట్రైనీ సెలక్షన్

మందమర్రి , జూన్ 19(ప్రజాజ్యోతి) :

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇపి ఆపరేటర్ ట్రైని, డ్రైవింగ్ ప్రొఫెషియన్సీ టెస్టులో మొత్తం 191 మందికి గాను మంగళవారం 100 మందికి పరీక్ష నిర్వహించగా గురువారం రోజున 91 మందికి డ్రైవింగ్ ప్రొఫెషియన్సీ టెస్ట్ నిర్వహించడం జరిగింది. గురువారం నిర్వహించిన పరీక్షలో 91 మందికి గాను 86 మంది టెస్టుకు కు హాజరు



కావడం జరిగింది. ఇందులో 41 మంది ఉత్తీర్ణత పొందారు. ఐదుగురు గైర్హాజరు అయ్యారు. మొత్తం రెండు రోజులలో జరిగిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వాళ్లు-87, ఉత్తీర్ణత సాధించని వారు-89, మొత్తం గైర్హాజరు-15, మొత్తం అభ్యర్థులు-191. వీరు ఈనెల 30 వ తేదీన కొత్తగూడెంలో జరుగు రాత పరీక్షకు హాజరవుతారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం రాజేశ్వర్ రెడ్డి, కార్పొరేట్ డివైపిఎం, సంతోష్, డీజిఎం ఐఈడి రాజన్న, పీఎం ఎస్. శ్యాంసుందర్, డివైపిఎం సత్య బోస్, ఎస్ఈ వర్క్ షాప్ నాగరాజు నాయక్,అన్ని సంక్షేమ అధికారులు, పర్సనల్ డిపార్ట్మెంట్ ఆఫీస్ సూపర్డెంట్ రాయలింగు, పర్సనల్ సిబ్బంది, వర్క్ షాప్ సిబ్బంది, ఎస్ %ఙ% పిసి సిబ్బంది పాల్గొన్నారు.

## బండి వెంకటయ్య(జిఎం ఎస్టేట్స్) కు సన్మానం

మందమర్రి , జూన్ 19(ప్రజాజ్యోతి) :

నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన జిఎం ఎస్టేట్స్ కార్పొరేట్ బండి వెంకటయ్య మొదటిసారిగా మందమర్రి ఏరియాను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా



జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ సాదరంగా ఆహ్వానించి వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం ఎస్టేట్ కార్పొరేట్ బండి వెంకటయ్య మందమర్రి ఏరియాలోని ఆర్ %ఙ% ఆర్ సైట్లను, సోలార్ పవర్ ప్లాంట్లను,ఎస్టేట్ కి సంబంధించిన కేకే ఓసి భూ సమస్యల వివరాలను జిఎం తో చర్చించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, డీజీఎం ఎఫ్ అండ్ ఏ ఆర్ వి ఎస్ కే ప్రసాద్, సర్వే ఆఫీసర్ ఉజ్వల్ బందోపాధ్యాయ, డి.వై ఎస్టేట్ ఆఫీసర్ వెంకటరెడ్డి, డివై ఎస్టేట్స్ కార్పొరేట్ సురేష్ పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

### బిజెఎల్ పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జూన్ 19 ( ప్రజా జ్యోతి ):

సోన్ మండలం లెఫ్ట్ పోచంపాడు గ్రామంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ %ఙ% కాలేజీ లో



కేంద్ర ప్రభుత్వ పియంశ్రీ పీఎం ఎస్ హెచ్ ఆర్ ఐ నిధులు13.50 లక్షలతో సైన్స్ ల్యాబ్ నూతన భవన నిర్మాణానికి , మరియు నిర్మల్ రూరల్ మండలం డ్యాంగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో కేంద్ర ప్రభుత్వ పియంశ్రీ పి ఏం ఎస్ హెచ్ ఆర్ ఐ నిధులు13.50 లక్షలతో సైన్స్ ల్యాబ్ నూతన భవన నిర్మాణాలకు శంఖుస్థాపన చేసిన బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సత్యనారాయణ గౌడ్, ఎంపీపీ బర్ల మానస హరీష్ రెడ్డి, మాజీ ఎంపీపీ సరికెల గంగన్న, ఎంపీటీసీ , నాయకులు మార గంగారెడ్డి, జమాల్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

అలంపూర్ (ప్రజా జ్యోతి) జూన్ 19: నీట్ పరీక్ష పేపర్ లీకేజీ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాజు డిమాండ్ చేశారు. బుధవారం అలంపూర్ పట్టణం కెవిపిఎస్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు వెంకటస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్ష పేపర్ లీకేజీ పై తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించాలని అన్నారు.



పేపర్ లీకేజీకి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చదువుకున్న విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం సరికాదని అన్నారు.బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే పేపర్ లీకేజీలు ఎందుకు అవుతున్నాయని ఆయన ప్రశ్నించారు. కుట్రపూరితంగా పరీక్ష కన్నా ముందే పేపర్ లీకేజీ అవుతుంటే కేంద్ర ప్రభుత్వం ఏమి చేస్తుందని విమర్శించారు. దేశంలో మోడీ ప్రభుత్వం విద్య రంగాన్ని గాలికి వదిలేసిందని అన్నారు. 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారం అయ్యే పరిస్థితి దాపురించిందని నీట్ పరీక్షను రద్దు చేసి తిరిగి మళ్ళీ నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో కేవిపిఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి, కార్యదర్శి నాగరాజు, పట్టణ కార్యదర్శి అయ్యప్ప, నాయకులు సిద్దయ్య, గంగన్న, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## పదిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు రూ.10,000 ఆర్థిక సాయం

అలంపూర్ (ప్రజా జ్యోతి) జూన్ 19:
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ న్యూ ప్లాట్స్ ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థులకు బుధవారం పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాలు ఆ పాఠశాల నుండి ప్రథమ ద్వితీయ స్థానాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అదే పాఠశాలలో పనిచేస్తున్న భౌతిక శాస్త్రం ఉపాధ్యాయులు కే.సాయి ప్రకాష్



పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల న్యూ ప్లాట్స్ పాఠశాలలో 2023- 24 సంవత్సరం 10 వ తరగతి లో జిపిఎ 9.0 మరియు 8.8 సాదించిన పాఠశాల మొదటి మరియు రెండో గ్రేడులు సాధించిన మాస్టర్ శైలేష్ కుమార్, సందీప్ కుమార్ లకు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు కె.సాయి ప్రకాష్ ఇరువురికి 5000o 5000 చొప్పున మొత్తం రూ.10000 బహుమతిగా ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో పాఠశాల జిహెచ్ఎం, మండల విద్యాధికారి ఆర్.అశోక్ కుమార్ చేతులమీదుగా విద్యార్థులకు ప్రార్ధన సమయంలో బహుమతి ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి.బషీర్ అహ్మద్, భారతి, నజీమా తభస్సుమ్, ఆదామ్ బి, రాజశేఖర్ గౌడ్ ,పీఈటి బలగం నాగరాజ్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న మద్దిలేటికీ సహాయం అందించిన సేవాదళం ట్రస్టు చైర్మన్ పోతురాజు

అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) జూన్ 19:
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామంలో.తెలిగి మంత్రాల రామన్న కొడుకు మద్దిలేటి కి,కాలు సెప్టిక్ కావడంతో కర్నూల్ పట్టణంలో సహస్ర హాస్పిటల్ లో మద్దిలేటి కాలు కట్ చేసి తీసివేయడం జరిగింది,ఇటి విషయం తెలుసుకున్న పోతురాజు శంకరమ్మ సేవాదళం ట్రస్ట్ చైర్మన్ పోతురాజు సోమనాద్రి విషయం తెలుసుకున్న వెంటనే కర్నూల్ పట్టణంలో సహస్ర హస్పటల్ కి అనారోగ్య కారణంగా చికిత్స



పొందుతున్న,తెలిగి మంత్రాల రామన్న కొడుకు మద్దిలేటి ఆరోగ్య విషయం తెలుసుకొని ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం 5000 రూపాయలు సహాయం చేయడం జరిగింది. వీరివెంట,కె బీచుపల్లి,పి,పెద్ద సవరన్న, యాక్తపురం బజరన్నా,జాకీర్ పాష,కమ్మరి కృష్ణయ్య, ఈ తిమ్మప్ప గౌడ్, తదితరులు ఉన్నారు.

## బిజ్వారంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

గద్వాల్ ( ప్రజా జ్యోతి ) జూన్ 19:
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో బుధవారం అంగన్వాడి సెంటర్లో రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వై శ్రీనివాస్ రెడ్డి,డి సత్య రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన



వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వై శ్రీనివాస్ రెడ్డి హాజరై రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ చిన్నారులకు వారి చేతుల మీదగా పండ్లు,బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన ప్రజానాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. భారత్ జోడో యాత్రలో సుమారు నాలుగువేల కిలోమీటర్ల పాదయాత్ర చేసిన ఘనత రాహుల్ గాంధీకే చెందుతుందన్నారు.అదేవిధంగా కులాల పేరు మీద మతాల పేరు మీద భారతదేశాన్ని విభజించి పాలిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించి రాబోయే ఎన్నికలలో రాహుల్ గాంధీ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్,మెకానిక్ గోవిందు, కొంకల గోకరన్న,డైనమిక్ లీడర్ నారాయణ,వడ్డే గోపాల్, తెలుగు మోహన్,తిరుమల్,లక్ష్మన్న, అంగన్వాడీ టీచర్స్ లక్ష్మి, పారజాతమ్మ,అనంతమ్మ, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించండి: ఫిర్యాదుల పరిష్కారానికి రోజువారి పర్యవేక్షణ, ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్: అధికారుల సమీక్షలో కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ (ప్రజా జ్యోతి)19 జూన్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధరణి స్పెషల్ డ్రైవ్



లో రానున్న పది రోజులలో భూ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ బాదావత్ సంతోషన్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ సమావేశ భవనంలో అదనపు కలెక్టర్ సీతారామారావు తో కలిసి ఆర్డీవోలు, తహసిల్దారులతో ధరణి ఫిర్యాదుల పరిష్కారానికి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలో వివిధ మాడ్యూల్స్ కింద నమోదైన దరఖాస్తులను తక్షణమే పరిశీలిస్తూ యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని,ఇప్పటికే పరిశీలన పూర్తయిన వాటిని మూడు నాలుగు రోజుల్లో పరిష్కరించాలని, ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్లో లేకుండా అన్నింటినీ పరిష్కరించాలని స్పష్టమైన గడువు



విధించారు.ధరణి దరఖాస్తుల పరిష్కారం పై పర్యవేక్షణ ప్రతిరోజు ఉంటుందని, రోజువారీగా వివరాలను తెలుసుకోవడం జరుగుతుందని,ఫిర్యాదులలో ఎటువంటి పొరపాట్లు లేకుండా పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని,రోజువారి ప్రగతిని సాధించి పెండింగ్ దరఖాస్తులు లేకుండా చూడాలన్నారు.తహసీల్దార్లు నిబద్ధతతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తేవాలని, అలసత్వం లేకుండా పరిష్కారానికి అత్యంత ప్రధాన్యత ఇవ్వాలన్నారు.దరఖాస్తులు పెండింగ్లో ఉన్న అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి పూర్తి చేయాలన్నారు. దరఖాస్తుల పరిష్కారం కోసం ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తామని,మండల తహసిల్దార్లతో ఆర్డీవోలు రోజువారి పర్యవేక్షణ చేసి ధరణి దరఖాస్తులు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.తమ మండలాల పరిధిలో ఉన్న మిల్లులను తహసీల్దార్లు సందర్శించి,మిల్లులకు కేటాయిం మిల్లులకు కేటాయించిన వరి ధాన్యం వివరాలతో పాటు ప్రస్తుతం మిల్లులో ఉన్న స్టాక్,ఇప్పటివరకు సీఎంఆర్ కు అందించిన రోజు వారి బియ్యం వివరాలను తెలియజేయాలన్నారు. అదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాతో ముడిపడిన అర్జీలను కూడా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ ఆర్డీవోలు నాగరాజు శ్రీనివాసులు, మాధవి,కలెక్టరేట్ సూపర్ ఇంటెండెంట్ జాకిర్ అలీ శ్రీనివాసులు,కార్తీక్ కుమార్, ఈడీఎం నరేష్ ధరణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి(కడ)క్రింద మంజూరైన పనులను వేగవంతం చేయాలి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్,నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్19: కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి కడ కింద మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులను వేగవంతం చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్,నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు.బుధవారం వికారాబాద్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులపై ఇద్దరు కలెకర్లు కలిసి నారాయణపేట్, వికారాబాద్ జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు తమ శాఖలకు నిర్దేశించిన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు. మంజూరు అయిన పనులకు టెండర్ల ప్రక్రియను వేగవంతం చేసి పనులకు పూనుకోవాలని అధికారులను ఆదేశించారు. నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి, మద్దూర్ మండలాలలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనుల గురించి సంబంధిత అధికారుల నుంచి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కోస్గి పట్టణంలో ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణం కోసం స్థల సేకరణ సేకరణ ఎంత వరకు వచ్చిందని అరా తీయగా పట్టణ సమీపంలోని సర్వే నంబర్ 1665 లో 4 ఎకరాలకు పైగా ప్రభుత్వ స్థలాన్ని గుర్తించినట్లు కోస్గి మున్సిపల్ కమిషనర్ తెలిపారు.అలాగే కొస్గి కి ఒక డిగ్రీ కళాశాల కూడా మంజురైందని ఆయన కలెక్టర్ కు వివరించారు.మద్దూరు, కోస్గి మండలాల పరిధిలో మద్దూరు నుంచి లింగాల్ చేడ్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి, నారాయణ పేట నుంచి మద్దూర్ వరకు రోడ్డు విస్తరణ, కోటకొండ నుంచి మద్దూరు వరకు, రావుల్ పల్లి నుంచి మద్దూరు వరకు బీటీ రోడ్ల నిర్మాణానికి టెండర్లు పూర్తయి ప్రస్తుతం అగ్రిమెంట్ దశలో ఉన్నాయని నారాయణపేట ఆర్ అండ్ బి ఈఈ





రాములు తెలిపారు.వీటితో పాటు మద్దూరు,కోస్గి ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన వైద్య సిబ్బంది నియామకం,సరిపడా వస్తు సామగ్రి కావాల్సి ఉందని నారాయణపేట జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంజిత్ కుమార్ జిల్లా కలెక్టర్ ను కోరారు.అందుకు సంబంధించిన ప్రతిపాదనలు కూడా ఉన్నతాధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ.. జిల్లాలో కొత్తగా ఏర్పడిన గుండుమాల్,కొత్తపల్లి మండలాలలో కొత్త పి హెచ్ సి లను ఏర్పాటు చేయాలని, అలాగే కోస్గి పట్టణంలో పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరారు. వీటికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. ఇక ఆ రెండు మండలాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులు పూర్తయిన పాఠశాలలలో పెయింటింగ్ వేయాల్సి ఉ ందని జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని కోరారు.స్పందించిన కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి వెయిటింగ్ చేయాల్సిన పాఠశాలల జాబితా ఇవ్వాలని డీ ఈ ఓ ను ఆదేశించారు.సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్.ఈ. ప్రభాకర్ రావు మాట్లాడుతూ మద్దూరు, కోస్గి మండలాల పరిధిలో జూన్ నుంచి 12,400 మంది వినియోగదారులకు గృహజ్యోతి పథకాన్ని అమలు చేయడం జరిగిందని, మిగతా అర్హులను గుర్తించి వారికి కూడా గృహజ్యోతిని అమలు చేస్తామని ఆయన తెలిపారు.

మద్దూరు కోస్గి కొత్తపల్లి గుండుమల్ మండలాలకు సంబంధించి రెండు 33 కేవి సబ్ స్టేషన్ ల కోసం ప్రతి ప్రతిపాదనలను పంపించడం జరిగిందని తెలిపారు.వచ్చే వేసవికాలంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కడ అధికారి వెంకట్ రెడ్డి మిషన్ భగీరథ ఈఈ ను అదేశించారు.మిషన్ భగీరథ ఏంట్రా ఈఈ రంగారావు మాట్లాడుతూ కోస్గి మద్దూర్ మండలాల్లో 139 పనుల ను ప్రతిపాదించడం జరిగిందని చెప్పారు. కోస్గి మున్సిపాలిటీ పరిధిలో రూ. 165 కోట్ల నిధులతో అంతర్గత రహదారులు డ్రైనేజీల నిర్మాణం, ఇతర పలు అభివృద్ధి పనులకు సంబంధించి డీ పీ ఆర్ ను సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు తెలిపారు.

అనంతరం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ...జిల్లా పరిధిలో మద్దూరు, కోస్గి మండలాల్లో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను త్వరితగట్టిన పూర్తి చేయాలని, ప్రతిపాదించిన పనులకు టెండర్లు పిలవాలని, టెండర్లు పూర్తయిన వాటి పనులను వెంటనే ప్రారంభించి నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.అలాగే కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూరు,కోస్గి మండలాలకు సంబంధించిన గురుకుల పాఠశాలలు,మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళాశాలలు స్థానికంగా ఉండేలా,అదేవిధంగా వసతి గృహాల నిర్మాణాలకై స్థల సేకరణ చేపట్టి వివిధ సంక్షేమ శాఖలకు కేటాయించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆమె సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్,తాండూర్ ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

వనపర్తి టౌన్, జూన్ 19 (ప్రజా జ్యోతి): భారత కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పుట్టినరోజు





సందర్భంగా వనపర్తి నియోజక కాంగ్రెస్ తరపున రాహుల్ గాంధీకి ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోనీ రాజీవ్ చౌక్ లో బుధవారం వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిపారు. ఈ పుట్టినరోజు వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు అభిమానులకు కేకు కట్ చేసి కేకు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేశారని అన్నారు. బడుగు బలహీన వర్గాలు అందరూ బాగుంటేనే దేశం బాగుంటుందని అందర్నీ ఒక తాటిపైకి తెచ్చి రాజ్యాంగాన్ని కాపాడటం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడుతున్న వీరుడనీ కొనియాడారు. దేశ సంపద పేద ప్రజలకు పంచాలని అహర్నిశలు కృషి చేస్తున్న ఇందిరమ్మ మనవడు రాహుల్ గాంధీ రాబోయే కాలానికి కాబోయే ప్రధానమంత్రి అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించడం కోసం తన ప్రాణాలు కూడా లెక్కచేయకుండా కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారం రావడం కోసం కృషి చేసిన వ్యక్తి రాహుల్ గాంధీ అని కొన్ని అనివార్య కారణాలవల్ల బిజెపి ప్రభుత్వం మోడీ కూటమితో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగిందనీ తెలిపారు.

రాబోయే కాలంలో భారతదేశానికి కాంగ్రెస్ పార్టీకి రాహుల్ గాంధీ ముందుకు తీసుకెళ్లడానికి ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరిస్తాడనీ అలాంటి నాయకుడి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు వనపర్తి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త మున్సిపల్ కౌన్సిలర్స్ కో ఆప్షన్ నెంబర్స్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ వికలాంగుల మత్స్యకార సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ సేవాదళ్ అన్ని వార్డుల అధ్యక్షులు బూత్ కమిటీ ఏజెంట్లు ఐ ఎన్ టి యు సి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నీటిపారుదల శాఖలో:నూతన కార్యవర్గం ఎన్నిక

గద్వాల్( ప్రజా జ్యోతి) జూన్ 19:
జోగులాంబ గద్వాల్ జిల్లా లో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో పనిచేస్తున్న వర్క్ చార్జుడు ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది,బుధవారం వర్క్ చార్జ్ డు ఎంప్లాయిస్ యూనియన్



కార్యాలయంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఈడుగోనిపల్లి వెంకట రాములు,కోశాధికారిగా రేవులపల్లి డి.కృష్ణయ్య,గౌరవ అధ్యక్షులుగా పి,వెంకటేశ్వర్లు,గౌరవ సలహాదారులుగా గడ్డం వెంకటయ్య,ఉపాధ్యక్షులుగా బి వెంకటేష్,వి రామకృష్ణ, ఎండి మున్వర్,చెన్నమ్మ, పి నర్సింహులు కార్యదర్శులుగా బోయ సవారన్న, చంద్రాయుడు, బి.నల్లయ్య, అయ్యన్న, ప్రభాకర్, లక్ష్మన్న, గట్టయ్య కార్యవర్గ సభ్యులుగా బి.అనిత,చాకలి తాయమ్మ, తెలుగు తాయమ్మ, మునిస్వామి, రంగన్న,మహాదేవప్ప,కృష్ణయ్య, ఖలీల్,సరస్వతమ్మ,సి నర్సింహులు,ఎన్నికయ్యారు.

## నూతన జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

వనపర్తి టౌన్, జూన్ 19 (ప్రజా జ్యోతి):
వనపర్తి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఆదర్శ సురభిను బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బుధవారం ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన అధికార బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ను పూల బొకే శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. వనపర్తి జిల్లాను



అభివృద్ధి పథంలో నడిపేందుకు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని పాలన పారదర్శకంగా ఉండాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ పట్టణ ప్రముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్, నాయకులు సత్య శివారెడ్డి బొంబాయి మన్యంకొండలు పాల్గొన్నారు.

## కొత్త చట్టాలపై పోలీసులకు అవగాహన సదస్స:జిల్లా ఎస్పీ,డీఎస్పీ

నారాయణపేట ( ప్రజా జ్యోతి ) జూన్ 19:
జులై ఒకటి నుండి కొత్త చట్టాల అమలులో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు డి సి ఆర్ బి డీఎస్పీ మహేష్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిధిలోని పోలీస్ అధికారులు సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన



సదస్సు నిర్వహించడం జరుగుతుంది.ఈ సందర్భంగా డిఎస్పీ మహేష్, నారాయణపేట సిఐ శివశంకర్ మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్ణయం మేరకు కొత్త చట్టాలపై ప్రతి ఒక్క పోలీస్ అధికారి సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినీయం-2023 ఈ నూతన చట్టాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉన్నప్పుడే సమర్ధవంతంగా విధులు నిర్వర్తించగలమని, కొత్త చట్టాలపై అవగాహన రావాలంటే నేర్చుకోవాలనే తపన మనలో ఉన్నప్పుడే సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు. నూతన చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉన్నప్పుడే ప్రజలకు సరైన న్యాయం అందించి,నేరస్తులకు శిక్షలు వేయించగలమని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో కోస్గి సీఐ సోమ నర్సయ్య, ఎస్సై వెంకటేశ్వర్లు, ఏ ఎసై లు,ఎచ్ సి లు, కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.



## మల్లికార్జున ఖర్గేను కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే



**రాయపర్తి మండలం జూన్ 19 ప్రజా జ్యోతి:** ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ను బుదవారం వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సి రెడ్డి, ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి. సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ద్వారా నియోజకవర్గం ప్రజలకు ఎలాంటి సేవలు అందిస్తున్నది ఆమె తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి మండలం జూన్ 19 ప్రజా జ్యోతి :** రాయపర్తి మండలం మైలారం గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు రంగు కుమార్ తండ్రి రంగు సాయులు ఇటీవల అనారోగ్యంతో మరణించగా, బుధవారం వారి దశ దిన కర్మ కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమం లో రాయపర్తి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోత్ జాజు నాయక్, పార్టీ నాయకులు పరుపాటి రవీందర్ రెడ్డి,బాషబోయిన సుధాకర్, సంకినేని ఎల్లస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ నేత రాహుల్ జన్మదిన వేడుకలు



**రాయపర్తి మండలం జూన్ 19 ప్రజా జ్యోతి.** పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు రాయపర్తి మండల కేంద్రం లో బుదవారం రాయపర్తి మండల కేంద్రంలో భారత దేశ ఐక్యత కోసం ఆదర్శవంతమైన నాయకత్వంతో కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపిస్తున్న, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి,శుభాకాంక్షలు తెలిపి ఘనంగా జన్మదిన ఉత్సవాలు నిర్వహించిన కార్యక్రమం లో మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతు నిరంకుశ పాలన నుండి ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి పోరాడుతున్న పోరాటయోధుడు,రాజకీయ స్వలాభం కోసం కాకుండా దేశ సమైక్యత కోసం జోడో యాత్ర చేసిన మహానేత రాహుల్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్ మండల అధ్యక్షులు- ఈదులకంటి రవీందర్ రెడ్డి అనుబంధ సంఘాల నాయకులు మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ అఫ్రోజ్ ఏస్.సి సేల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతూ శ్రీనివాస్ బీసీ సేల్ అధ్యక్షులు మచ్చ కుమారస్వామి రాయపర్తి టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్ మరియు మండల ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు, యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ 54 వ పుట్టినరోజు వేడుకలు



**వెంకటాపురం జూన్ 19 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం బుధవారం కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత,భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ 54వ పుట్టినరోజు సందర్భంగా మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..రాహుల్ గాంధీ భారత జోడో యాత్ర పేరిట సుమారు 4000 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజలతో మమేకమై కష్టసుఖాలను తెలుసుకుంటూ పార్టీ శ్రేణులను ఉత్తేజపరుస్తూ పార్టీకి జీవం పోసారని ప్రజల్లో పార్టీపై విశ్వాసం పెరిగేలా కృషి చేశారని రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీకి,దేశానికి శ్రీరామరక్ష అవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిఏసిఎస్ చైర్మన్ చిడెం. మోహన్ రావు,యువ నాయకులు బాలసాని.వేణుగోపాల్,బ్లాక్ అధ్యక్షుడు చిడెం.శివ,రావుల.నాని,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ కలెక్టర్‌కు శుభాకాంక్షలు

**వర్ధన్నపేట, జూన్ 19 (ప్రజా జ్యోతి):** వరంగల్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వర్ధన్నపేట మున్సిపల్ కమీషనర్ ఇ.జోనా ...

# స్త్రీ శక్తిని చాటుతున్న వర్ధన్నపేట మహిళలు



ఏఏపిసి, స్టిచ్చింగ్ సెంటర్లు, మార్కెటింగ్ లో జిల్లాకే ఆదర్శం

ఏపీఎం, ఎమ్మెస్ ప్రతినిధులను సన్మానించిన డిఆర్డిఓ

సీసీలు, వివో ఏ లను ప్రశంసించిన డిఆర్డిఓ కౌసల్య దేవి

**వర్ధన్నపేట, జూన్ 19 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అమ్మ ఆదర్శ కమిటీల నిర్వహణ, మహిళా శక్తి స్టిచ్చింగ్ సెంటర్లతోపాటు మార్కెటింగ్ రంగాల్లో వర్ధన్నపేట మండల సమైక్య ప్రతినిధులు స్త్రీ శక్తిగా ఎదిగి జిల్లాకే ఆదర్శంగా నిలుస్తున్నారని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డిఆర్డిఓ కౌసల్యదేవి అన్నారు. డిఆర్డిఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ... సెర్ప్ ఉద్యోగుల సమన్వయ సహకారంతో మండల సమైక్య అధ్యక్షురాలు ఎడ్ల అరుణ ఏపీఎం వేణు నేతృత్వంలో మండలంలోని ల్యాబర్తి అమ్మ ఆ దర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ సునీత పాఠశాల అభివృద్ధి పనులను జిల్లాలో మొట్టమొదటిగా పూర్తి చేయడమే కాకుండా వారిద్దరి పిల్లలను ప్రభుత్వం ఉన్నంత పాఠశాలలో చేర్పించి జిల్లాకే ఆదర్శంగా నిలిచారని అభినందించారు. మహిళా శక్తి స్టిచ్చింగ్ సెంటర్లలో స్కూలు యూనిఫామ్ కుట్టించి గడువులోపే అందించుటలో వర్ధన్నపేట ఐదో స్థానంలో నిలిచిందన్నారు. అంతేకాకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. అనంతరం అన్ని రంగాలలో స్త్రీ శక్తిగా మారి తమ ప్రతిభను చాటుతున్న మండల సమైక్య అధ్యక్షురాలు అరుణ, ఏపీఎం వేణు, ల్యాబర్తి అమ్మ ఆదర్శ కమిటీ చైర్పర్సన్ సునితలను డిఆర్డిఓ కౌసల్యదేవితో పాటు అడిషనల్ డిఆర్డిఓ డిపీఎంలు వేరువేరుగా శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో ఏ డిఆర్డిఓ రేణుకా దేవి డిపిఎంలు దయాకర్ భవాని అనిత ఏపీఎంలు ధర్మేందర్ సుధాకర్ శ్రీనివాస్ సీసీలు గోలి కొమురయ్య మంజుల సురేష్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాల ఆదివాసీలకు ఇంటి స్థలాలు కేటాయించాలి

ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు



**వెంకటాపురం జూన్ 19 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ముంపుకు గురి అవుతున్న ఏజెన్సీ గ్రామాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అందుకు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదివాసీ నవ నిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స.నర్సింహా మూర్తి మండల ప్రత్యేక అధికారికి బుధవారం మెమోరాండం అందజేయడం జరిగింది.ఏకన్నా గూడెం గ్రామ ఆదివాసీ మహిళలు ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో మండల ప్రత్యేక అధికారిణి స్వర్ణలత,తాహసీల్దార్ వీరభద్రప్రసాద్,ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్,ఎంపీఓ హన్మంత్ లను తహసీల్దార్ కా ర్యాలయంలో కలిశారు.ప్రతియేటా వానా కాలం సమయంలో ప్రక్కనే ఉన్న గోదావరి ఉప్పొంగి తమ గ్రామాన్ని ముంచు తోందని తెలిపారు.వరద ముంపుకు తమగ్రామం గురైన ప్రతిసారి తమ గ్రామానికి అనుకోని ఉన్న ఫారెస్ట్ లో స్థావరాలు ఏర్పాటు చేసుకొని ఎన్నో ఏళ్లుగా తల దాసుకుంటున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.తాముంటున్న స్థలాలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని తహసీల్దార్‌ను కోరడం జరిగింది.వానాకాలం వచ్చినప్పుడల్లా తమ గ్రామం చుట్టూ గోదావరి నీళ్లు వచ్చి ఇల్లు ముంపుకు గురై ప్రమాద కరమైన పాములు,తేళ్లు ఇళ్లలోకి వస్తున్నాయని తమ గోడు వెళ్ళబుచ్చారు.గతంలో వీటి భారిన పడి ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకున్నారని ఆదివాసి మహిళలు అధికారుల ముందు వాపోయారు.రానున్న రోజుల్లో దుమ్ము గూడెం సీతారామ ప్రాజెక్ట్,పోలవరం ప్రాజెక్టులు నిర్మాణ పనులు పూర్తి అవుతాయని నర్సింహామూర్తి అన్నారు.వీటి కారణంగా బ్యాక్ వాటర్ వచ్చి గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న ఏజెన్సీ గ్రామాలన్నీ నిత్యం ముంపులోనే ఉంటాయని తెలిపారు.రానున్న రోజులలో జరగబోయే ప్రమాదాలను గుర్తించి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో జీఏస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం. సాయి,ఏఎన్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుంజ. మహేష్,ఏకన్న గూడెం గ్రామ ఆదివాసీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా వర్ధన్నపేట ఆసుపత్రిలో పండ్ల పంపిణీ



**వర్ధన్నపేట, జూన్ 19 (ప్రజా జ్యోతి):** రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్ లో పండ్ల పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య ,వర్ధన్నపేట టౌన్ ప్రసిడెంట్ మైస సురేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా వర్ధన్నపేట మండల కేంద్రంలో లో ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందు తున్న వారికి పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటయ్య,సురేష్ లు విలేఖర్లతో మాట్లాడుతూ... నవతరం కోరుతున్న నాయకత్వం 140 కోట్ల ప్రజల నమ్మకం భావిభారత ప్రధాని ఆదర్శవంతమైన నాయకత్వములో కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపిస్తున్న అలు పెరుగని సేవకుడు నిత్యం ప్రజల మధ్యలో ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి వంటి చేత్తో నడిపే సామర్థ్యం గల నాయకత్వం కలిగిన వ్యక్తి భారత దేశంలో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి ప్రజల మన్ననలు పొందిన నాయకుడు దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబానికి వారసుడు రేపు కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ అని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమములో హాస్పిటల్ సూపరిటేండెంట్ నరసింహ స్వామి ,పిల్లల స్పెషలిస్ట్ డాక్టర్ మానస రెడ్డి ,ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు గబ్బెట్ట బాబు, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐత ప్రవీణ్,చిటూరి రాజు, ఆరేళ్ళి శివ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రస్తుత వాతారణ పరిస్థితులలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు



**పర్వతగిరి, జూన్ 19 (ప్రజాజ్యోతి):**పర్వతగిరి మండలం లోని ఏనుగల్లు, ఎన్ జి తండ, బట్టు తండ గ్రామాలలో జిల్లా వ్యవసాయ అధికారి డి ఉష సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు వరి, ప్రత్తి పంటలో ప్రస్తుతం తీసుకోవాల్సిన జాగ్రత్తల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. వరి నారు మడిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు1)వరి సాగు చేసే రైతులు పచ్చి రొట్ట పైరుగా పెసర, జీలుగ మొదలగు పచ్చి రొట్ట పైర్లను తప్పనిసరిగా వేసుకొని పూత దశలో ఎస్ఎస్ పి వేసుకొని కలియ దున్నాలి.

2)ప్రస్తుతం వరిలో దీర్ఘ కాలిక వరి రకాలకు నారు పోసుకునే సమయం అయిపోయింది.

3)ఇంకా నార్లు పోయని రైతులు ప్రస్తత పరిస్థితులలో మధ్య కాలిక రకాలను సాగు చేసుకొనే రైతులు -జగిత్యాల వరి -2,3, వరంగల్ సన్నాలు, వరంగల్ సాంబ, జగిత్యాల మషూరి రకాలను సాగు చేసుకోవాలి.

4)స్వల్ప కాలిక రకాలను సాగు చేసుకొనే రైతులు- డబ్ల్యూ జి ఎల్ -1119, డబ్ల్యూ జి ఎల్-962, ఆర్ ఎన్ ఆర్ -15048, కె ఎన్ ఎం -1638, కె ఎన్ ఎం-733 సన్న రకాలను మరియు జె జి ఎల్ -24423, కె ఎన్ ఎం -118 , కె ఎన్ ఎం -7037, ఎం టి యు -1010 వంటి దొడ్డు రకాలను సాగు చేసుకోవాలి.

ప్రత్తి : కొంత మంది రైతులు పొడి దుక్కిలో విత్తనాలు విత్తుకోవడం జరిగింది.

1)చాలి చాలని వర్షపు నీరుతో మొలిచిన మొక్కలకు వేరుకుళ్ళు సోకి మొక్కలు తలలు వాల్చి, ఆకులు రంగు కోల్పోయి, తీవ్రతను బట్టి మొక్కలు ఏండి పోవును. కావున మొక్కలన్నింటికి కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3. గ్రా. ప్రతి లీటరు నీటికి కలిపి మొక్క వేరు భాగం తడిసే విధముగా పిచికారి చేయాలి . 2)బెట్ట పరిస్థితులలో తామర పురుగు బాగా ఉధృతమయ్యే అవకాశమున్నందున 5శాతము వేప కషాయం లేదా వేప నూనే 5 మి. లీ. ప్రతి లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి . 3)సరిపడు వర్షం లేదా తగినంత తేమ లేనప్పుడు మొలక శాతం తగ్గిన యెడల వర్షం పడిన వెంటనే ఖాళీ ఉన్నచోట (గ్యాప్ ఫిల్లింగ్) విత్తనాలను విత్తుకోవాలి. 4)భాస్వరం ఎరువులైన ఒక బస్తా డి ఏ పి లేదా మూడు బస్తాలు ఎస్ ఎస్ పి ఎకరాకు విత్తిన 20 రోజుల లోపు పదనులో వేసుకోవాలి. ఆ తర్వాత కాంప్లెక్స్ ఎరువులను పై పాటుగా వేయకూడదు. 5) 20, 40 ,60,80 రోజులకి 4దఫాలుగా యూరియా 25-30 కిలోలు + పోటాష్ 10 -15 కిలోలు కలిపి వేసుకోవాలి. రైతులందరూ పైన తెలిపిన సలహాలు, సూచనలు పాటించి అధిక దిగుబడి పొందగలరని సూచించారు . ఈ కార్యక్రమంలో పి సారంగం కన్సల్ టెంట్ జాతీయ ఆహార భద్రత మిషన్, ఉమ్మడి వరంగల్ జిల్లా, ఏనుగల్లు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**భూపాలపల్లి బ్యూరో జూన్ 19 (ప్రజా జ్యోతి)**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలోని శ్రీపాదరావు విగ్రహం వద్ద ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కట్కం అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ కటింగ్ చేసి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, జడ్పిటిసి గుడాల అరుణ, ఎంపీపీ రాణి భాయి, ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, మైనార్టీ మండల అధ్యక్షులు ఏజాస్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎండీ నయీమొద్దీన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడాల శ్రీనివాస్, రామారావు, మోతే సాంబయ్య, ప్రణయ్, శంకర్, రవి చందర్,శివరాజు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పర్వతగిరిలో ఘనంగా రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలు

**పర్వతగిరి, జూన్ 19 (ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలో వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కుసం రామ్ చందర్ ,యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మన ప్రియతమ నాయకుడు ఏఐసీసీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్ మాట్లాడుతూ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడోయాత్ర ద్వారా, మణిపూర్ నుండి బొంబాయి వరకు భారత్ జూడో నాయయాత్ర ద్వారా నిజాన్ని నిర్భయంగా చెబుతూ, కుల, మత, ప్రాంత, విద్వేష రాజకీయాల ద్వారా విడిపోయి ఉన్న దేశ ప్రజలను ఐక్యం చేస్తూ ,ఆకలితో ఉన్న పేదవాడికి బతుకుపై భరోసానిస్తూ, పేదవాడి ఆత్మగౌరవాన్ని పెంచడానికి, భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తపిస్తున్న నేత రాహుల్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, ఏనుమాముల మార్కెట్ మాజీ డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు, దారం పూర్ణచందర్, సతీష్ రావు, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల అధ్యక్షులు నీరటి ప్రశాంత్, చింత నెక్కొండ గ్రామ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు గురువ రావు, నిరంజన్, సుల్తానా, నరసయ్య, వీరస్వామి, అజయ్, వీరస్వామి, అశోక్, రాజేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

-సంగెం మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ శ్రేణులు



**సంగెం జూన్19(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం రోజున సంగెం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.అనంతరం వారు మాట్లాడుతూ...దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడని పేర్కొన్నారు.రాహుల్ నేతృత్వంలో అధికారంలోకి వచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరా రు.రాహుల్ గాంధీ తన కర్తవ్య దీక్షతో కార్యనిర్వాహన దక్షతతో,నిరంతరం కాంగ్రెస్ పార్టీ కోసం దిశా నిర్దేశం చేస్తు బలోపేతం చేస్తున్న, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి,పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేష్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు మడత కేశవులు,మెట్టుపల్లి రమేష్,సీనియర్ నాయకులు కందకట్ల నరహరి,సంగెం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆగపాటి రాజు,మాజీ సర్పంచ్ ఇండ్ల రవి,పులి సాంబయ్య,మునుకుంట్ల మోహన్,వెంకన్న,సారంగం,ఆగపాటి రామకృష్ణ,తాటికొండ శ్రావణ్, తాటి కొండ సాయి,మెట్టుపల్లి బాబు,అప్పాల కవిత,తదితరులు పాల్గొన్నారు.

## ప్యాక్స్ చైర్మన్ ఎరుకొండ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**సంగెం జూన్19(ప్రజాజ్యోతి):** దేశమంతా నాలుగు దిక్కులు తిరిగి కొన్ని వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసి చిన్న పెద్ద తేడా లేకుండా ప్రేమను పంచినటువంటి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఆత్మకూర్ సొసైటీ చైర్మన్ ఎరుకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగా వైభవంగా జరిపి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్,మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు,సొసైటీ డైరెక్టర్ రేవూరి జయపాల్ రెడ్డి,వెళ్లే వెంకటేశ్వర్లు,ఆత్మకూర్ గ్రామ ప్రధాన కార్యదర్శి అల్వాల రవి,తనువుల సందీప్, కాజా,గుండెబోయిన శ్యామ్,బూర రాజేందర్, బరుపట్ల కిరీటి,పెరమండ్ల ఆనందం,వడ్డేపల్లి ప్రసాద్,వడ్డేపల్లి వేణు,గంగినేని సతీష్,మిరియాల కుమార్,రాసమల్ల రామకృష్ణ,గౌని రాజు,కోయిల చక్రపాణి,కుక్కల రమేష్,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనగామ చౌరస్తాలో వాహనాల తనిఖీలు

**జనగామ జూన్19 (ప్రజా జ్యోతి):** జనగామ పట్టణంలో ఆర్టీసీ చౌరస్తాతో పాటు పలు ప్రాంతాల్లో గురువారం జిల్లా రవాణా శాఖ అధికారి (డి.టి.ఓ) శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టారు సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు ఈ సందర్భంగా డి.టి.ఓ మాట్లాడుతూ వాహనాల ఫిట్నెస్ బీమా డ్రైవింగ్ లైసెన్స్ వంటి పాత్రలు తప్పక ఉండాలన్నారు నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు విధిస్తామన్నారు రవాణా శాఖ కానిస్టేబుల్ వెంకట్ సమద్ తదితరులు ఉన్నారు.



# పేద ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ...

## దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్...

దేవరకొండ జూన్ 19( ప్రజా జ్యోతి):
తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనపై దృష్టి సారించిందని అందులో భాగంగానే ప్రతి పేద మహిళలకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్నామని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు చింతపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి చెక్కులను బుధవారం రోజున దేవరకొండ పట్టణంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఎమ్మెల్యే నివాసం లో 33 మందికి కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.100116/- ల చెక్కులను పంపిణీ చేశారు
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా పేద ఇంటి ఆడబిడ్డల వివాహానికి ప్రభుత్వం ఆర్థికంగా భరోసా కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.గౌరవ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు.గతంలో రైతుబంధు పేరిట రైతుల ఖాతాలో ప్రతి ఎకరానికి 5000 రూపాయలు జమ చేసేవారు.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక ప్రతి ఎకరానికి 7500 రూపాయలు చొప్పున సంవత్సరానికి 15000రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయబోతున్నాం అన్నారు ఆరు గ్యారెంటీల పథకాన్ని దరఖాస్తు చేసుకోని వారు ఎంపిడిఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా, వైద్యం పై దృష్టి సాధించాం అన్నారు.
ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ భవాని పవన్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, వైస్ ఎంపీపీ యాది గౌడ్,మాజి జడ్పీటీసీ హరి నాయక్,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ రెడ్డి,చింతపల్లి మాజీ సర్పంచ్ ముచ్చర్ల గిరి,ఎరుకల వెంకటయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్,మాజి సర్పంచ్ జితేందర్ రెడ్డి, గుణమోని కొండల్, ఎంపీటీసీ కంబాల పల్లి యాదయ్య,చెట్టుపల్లి రాములు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు:



శాలిగౌరారం, జూన్ 19 (ప్రజా జ్యోతి):
రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను శాలిగౌరారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నేబోయిన సుధాకర్ మాట్లాడుతూ.. నిరాడంబరుడు, నిరంతరం ప్రజల కొరకు పరితపించే నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడాడు. భావితరాలకు స్ఫూర్తిదాయకమైన నాయకులలో రాహుల్ గాంధీ ఒకరిని అన్నారు.
ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండపల్లి కొమురయ్య ,మాజీ వైస్ ఎంపీపీ భూపతి అంజయ్య , గూని వెంకటయ్య, ఇంతియాజ్, వేముల గోపీనాథ్, నిమ్మల కృష్ణయ్య , చింత ధనంజయ , పెనుమాండ్ల నరేష్ ,పాకాల సతీష్ , అన్నెబొయిన అనిల్ , గిరి ,రమేష్ , బందెల శ్రీను , పరుశరాములు , విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బుక్ స్టాల్స్ నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి..

-ప్రభుత్వ నిబంధన విరుద్ధంగా ప్రవేటు పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, టై బెల్ట్ అమ్మకాలు...
-ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి...
-బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ.

దేవరకొండ, జూన్ 19 (ప్రజా జ్యోతి ) బుక్ స్టాల్స్ నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి అని బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అధికారులను కోరారు.బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ......ప్రభుత్వ నిబంధన విరుద్ధంగా ప్రవేటు పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, టై బెల్ట్ లు అమ్ముతూ పేద విద్యార్థులను దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. జీవో నెంబర్ ఒకటి ప్రకారం అధిక



ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రవేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని ఆయన కోరారు.ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి ఆయన డిమాండ్ చేశారు.

# ఎట్టకేలకు రెండు వార్డులకు మోక్షం

### బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో ఏండ్ల నుండి కాని పనులను
### కోటి రూపాయలు నిధులతో ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి,జూన్ 18 (ప్రజాజ్యోతి)
భువనగిరి పట్టణం లోని 10 వ,మరియు 26 వ వార్డు ల్లోని కోటిరూపాయలనిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,35 సంవత్సరాలుగా అస్తవ్యస్తంగా ఉన్నటువంటి,10 మరియు 26 వార్డులలోని



హౌసింగ్ బోర్డ్ కాలనీలో,గల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను తీర్చుట కొరకు అనేక ఉద్యమాలు చేపట్టి నేడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టిన తర్వాత భువనగిరి శాసన సభ్యునిగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపొందిన మరునాడే భువనగిరి పట్టణంలో మొట్టమొదటి పని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిష్కరించడమే అని ఆనాడు చెప్పిన మాట ఈరోజు అమలు చేయడం జరిగింది.ఇట్టి సందర్భంగాఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని పదో వార్డ్ కౌన్సిలర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోద్ కుమార్ 26వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నరసింహ కలిసి కాలనీ ప్రజలతో ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించిన,తర్వాత డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికి తదనంతరం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను (ఒక కోటి రూపాయల నిధులతో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ నాయకులు,గత ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అధికారంలో ఉన్నప్పటికీ మరుగుదొడ్డిలో జీవనం కొనసాగిస్తున్నటువంటి పరిస్థితులు,హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్నప్పటికీ చూసి చూడనట్టుగా వదిలేస్తూ మాజీ శేఖర్ రెడ్డి సొంత ఓటు కలిగి ఉన్న వార్డులో ఇలాంటి దయనీ యమైన పరిస్థితి ఉన్నదని ఎన్నిసార్లు తెలియజేసిన శాంతి యుతంగా ధర్నాలు రాస్తా రోకాలు మా యొక్క కార్యకర్తలు చేసినప్పటికీ వారి పైన పోలీసు కేసులు పెట్టి ఇబ్బందులకు,గురి చేశారు తప్ప ఇంత తీవ్రమైనటువంటి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను తీర్చాలని ఆలోచన చేయకపోవడం విడ్డూరమని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే బడుగు బలహీన వర్గాలకు సంబంధిం చిన ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా ముందు వరుసలో ఉండేది కాంగ్రెస్ పార్టీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండదండలతో రాబోవు కాలంలో భువనగిరి నియోజ కవర్గం అన్ని నియోజ కవర్గాల కన్నా గొప్ప రీతిలో తీర్చిది ద్దుతానని ముఖ్యంగా భువనగిరి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో.మున్సిపల్ చైర్ పర్సన్ పోతంశెట్టి వెంకటేష్ కమిషనర్ రామాంజుల రెడ్డి యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అవేస్ చిస్తీ కౌన్సిలర్లు పడిగెల ప్రదీప్ కైరం కొండ వెంకటేష్ వడిచర్ల కృష్ణ యాదవ్ మహమ్మద్ సలా వుద్దీన్ జిట్టా వేణుగోపాల్ రెడ్డి బానోత్,వెంకట్ నర్సింగ్ నాయక్ భాష బోయిన రాజేష్ మాటూరి,బాలేశ్వర్,మాజీ మున్సిపల్ చైర్మన్ దొనకొండ వనిత మైనారిటీ నాయకులు 10వ వార్డు అధ్యక్షులు అమానత్ యువజన కాంగ్రెస్ నాయకురాలు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం
# అందజేత

కోదాడ టౌన్ జూన్ 19 (ప్రజా జ్యోతి)
కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన కబీరుదాసు ఆరోగ్యం బాగాలేదని ఎవరైనా ఆర్థిక సహాయం చేయాలనీ పలు సామాజిక మాధ్యమాలలో వచ్చిన ప్రకటనకు స్పందించిన కాంగ్రెస్ మండల పార్టీ



వర్కింగ్ ప్రెసిడెంట్ రేపూరి వెంకటాచారి 5000 రూపాయలు ఆర్థిక సహాయం బుధవారం అందించారు. అంతేకాకుండా వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఆర్థిక సహాయం అందించిన రేపూరి వెంకటాచారిని పలువురు అభినందించారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కోదాడ టౌన్ జూన్ 19 ( ప్రజా జ్యోతి)
ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి అని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిలుకూరు, కోదాడ, అనంతగిరి మండలాలకు సంబంధించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆమె పంపిణీ చేసి



మాట్లాడారు. చెక్కులను తమ తమ బ్యాంకు ఎకౌంట్ లో త్వరగా వేసుకోవాలి అని సూచించారు. 119 మంది లబ్ధిదారులకు చెక్కులను అందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, రావెళ్ళ కృష్ణ, వార్డు కౌన్సిలర్లు మెదర లలిత, మాజీ ఎంపిటిసి క్రాంతి కుమార్, శ్రీనివాస్ రెడ్డి, లతీఫ్, పాలకి సతీష్ వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ వ్యాధి పట్ల అప్రమత్తముగా ఉండాలి.

### డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ కోటాచలం.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 19(ప్రజాజ్యోతి):
సికిల్ సెల్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు



అప్రమత్తముగా ఉండాలని డి.ఎం.హెచ్.ఓ. సూర్యాపేట డాక్టర్ కోటాచలం కోరారు.19.06.2024న ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్,సూర్యాపేట వారి అనుమతితో బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరము యందు డి.టి.డి.ఓ. కె.శంకర్ ఆధ్వర్యములో సికిల్ సెల్ వ్యాధి పట్ల గిరిజన విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడము జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సికిల్ సెల్ వ్యాధి అనేది ఎర్ర రక్త కణాల ఆకారం సికిల్ (కొడవలి)గా మారడముతో రక్తప్రసరణ జరగకపోవడముతో అవయవాలలో ఆక్సిజన్ అందక సికిల్ సెల్ అనీమియా వొస్తుందన్నారు.మేనరిక వివాహాలతో కూడా ఈ వ్యాధి సంక్రమించే అవకాశముందన్నారు.చేతులు,కండ్లు,శరీరము తెల్లగా పేలిపోవడముతో ఈ వ్యాధిని గుర్తించవచ్చన్నారు.డి.టి.డి.ఓ. కె.శంకర్ మాట్లాడుతూ ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవము సందర్భంగా 19.06.2024 నుండి 03.07.2024 వరకు కూడా ప్రభుత్వ గిరిజన వసతి గృహాలు,ఆశ్రమ పాఠశాలల యందు సికిల్ సెల్ వ్యాధిపై విద్యార్థులకు క్విజ్,వ్యాసరచన పోటీలను నిర్వహించి ఈ వ్యాధి పట్ల అవగాహన కల్పించనున్నామన్నారు.వైద్య మరియు ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యములో స్క్రీనింగ్ టెస్టులు చేపించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమములో ప్రత్యేక అధికారి పద్మావతి, సూపరింటెండెంట్ కె.పార్థసారథి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అనునయి, డెప్యూటీ డి.ఏం %డ% హెచ్.ఓ.లు డాక్టర్ జి. చంద్రశేఖర్, డాక్టర్ ఎండి నిరంజన్, పిఓ, ఎన్.సి.వి.బి.డి.సి. డాక్టర్ నజియా తబుస్సుమ్,డిప్యూటీ డెమో ఏ.అంజయ్య, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..

- ప్రజాస్వామ్య హక్కుల కోసం నిరంతరం పోరాడే యువ నాయకుడు, రాహుల్ గాంధీ...
- భారత్ జూడయాత్రతో యువతకు స్ఫూర్తి నింపిన మహనీయుడు...
- దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్....

దేవరకొండ జూన్ 19( ప్రజా జ్యోతి )
దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం లో బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి అనంతరం దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కేక్ కటింగ్ చేసి రాహుల్ గాంధీకి



జన్మదిన వేడుకలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ద్వారా భారత దేశంలో పర్యటించి ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రజా సంరక్షణకు కృషి చేసినటువంటి మహానాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యం హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నటువంటి యువనేత రాహుల్ గాంధీ అలాగే అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడుతూ యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్న మహా నాయకుడు అని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.అభిమానులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ చల్లగా ఉండాలని దీవించండి

- రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా వయోవృద్ధులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ..
- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్...

దేవరకొండ జూన్ 19 (ప్రజా జ్యోతి )
రాహుల్ గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పట్టణంలోని మహాలక్ష్మి వయోవృద్ధుల మహిళ వసతి గృహాన్ని సందర్శించారు. అనంతరం వయోవృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశం కోసం ప్రజల కోసం ప్రజాస్వామ్యం కోసం నిరంతరం శ్రమిస్తున్న రాహుల్ గాంధీ ఎల్లప్పుడూ చల్లగా ఉండాలని మీరందరూ దీవించాలని వయోవృద్ధులను కోరారు. అలాగే కొంత కాలంగా నిధులు లేక నిలిచిపోయిన వసతి గృహ పనులను తన సొంత నిధులతో ఖర్చుపెట్టి వసతి గృహాన్ని పూర్తి చేస్తానని రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా హామీ ఇస్తున్నానని తెలిపారు. హామీ ఇవ్వడమే కాకుండా వెంటనే అక్కడే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు ఇట్టి కార్యక్రమంలో పార్టీ శ్రేణులు అభిమానులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి పేదవానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీ...

### దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్...

దేవరకొండ జూన్ 19 (ప్రజా జ్యోతి )
దేవరకొండ నియోజకవర్గం లో అర్హులైన ప్రతి పేదవానికి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు అందుతాయని తన నివాసంలో ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు గత కొన్ని రోజులుగా పెండింగ్ లో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలను అర్హులైన ప్రతి పేదవానికి కొన్ని రోజులుగా దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ తన నివాసంలో పట్టాలను పరిశీలించి అర్హత పొందిన వారికి మాత్రమే ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు అలాగే బుధవారం రోజున దేవరకొండ పట్టణంలోని 20వ వార్డు గాంధీ నగర్ కాలనికి చెందిన మేఘవత్ లక్ష్మి కి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాను అందజేసారు. ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ మా ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదవానికి దగ్గరగా ఉంటుందని, గత ప్రభుత్వాల మాదిరి సాగదీసే ధోరణి ఉండదని ప్రజా పాలనకు దగ్గరగా ఉంటుందని తెలిపారు..
ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కొండ్ర మల్లీశ్వరి శ్రీశైలం యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ శ్రీశైలం యాదవ్,చింతపల్లి మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం,యూత్ కాంగ్రెస్ సైదులు తదితరులు పాల్గొన్నారు.



# భారత విప్లవోద్యమ నేత కామ్రేడ్ డివి కృష్ణ

– విప్లవకారులకే ఆదర్శం

– సిపిఐఎంఎల్ (మాస్ లైన్) రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ స్పష్టీకరణ



**సిరికొండ, జూన్ 19 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** ఆచరణాత్మక ప్రజాపంథా, సిద్ధాంత రూపకర్త, భారత విప్లవోద్యమ నేత కామ్రేడ్ డి వి.కృష్ణ విప్లవకారులకే ఆదర్శం అనిసిపిఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి.రామకృష్ణ అన్నారు. కామ్రేడ్ డి వి కృష్ణ అన్న ఉద్యోగాన్ని వదిలి విప్లవోధ్యమ నిర్మాణంకు కృషి చేసిన ఆదర్శప్రాయుడన్నారు. సమకాలిన పరిస్థితులకు అనుగుణంగా విప్లవ పార్టీలు తమను సైద్ధంతికంగా తీర్చి దిద్దుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పిన నేత అని అన్నారు. అతివాదం,మితవాదం రెండు విప్లవోద్యమానికి నష్టకరమని, ప్రజాపంథాలో విప్లవోధ్యమ నిర్మాణంకు పునుకోవడమే సరియైన మార్గం అని నిరూపించిన గొప్ప విప్లవ సైద్ధాంతికర్త అని ఆయన కొనియాడారు. మార్క్సిస్ట్ మహోపాధ్యాయులు చెప్పినట్టు ప్రజలే చరిత్ర నిర్మాతలు అని, ప్రజలు లేని విప్లవాలు విజయవంతం కాలేవని ప్రపంచ చరిత్ర తెలుపుతుందని సిద్ధాంతాన్ని నవీనపరిచిన గొప్ప విప్లవ పితామహుడు అని ఆయన అన్నారు. కామ్రేడ్ డివి కృష్ణ నేటి విప్లవ తరానికి మార్గదర్శకుడు అన్నారు. జూన్26న కామ్రేడ్ డి వి.కృష్ణ రెండవ వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో స్మారక స్థూపవిష్కరణతో పాటు రెండవ వర్ధంతిని ఘనంగా నిర్వహిస్తున్నాం అని, కార్యక్రమంను విజవంతం చేయాలి అని ఆయన విప్లవ శ్రేణులకు పిలుపును ఇచ్చారు. స్థూపంను సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ (ప్రజాపంథా) అలిండియా కార్యదర్శి కామ్రేడ్ ప్రదీప్ సింగ్ ఠాగూర్ చేయనున్నారని, రాష్ట్ర కార్యదర్శి పి. రంగారావు, రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కేజీ.రాంచందర్, కె. రమ, వి. ప్రభాకర్, ఓపిడిఆర్ అలిండియా అధ్యక్షులు సిహెచ్. భాస్కరావు,సిపిఐఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) మాజీ రాష్ట్ర నాయకులు కె. యాదగిరి, డివికె అన్న కూతురు డి. దీప తదితరులు పాల్గొంటారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఆర్. రమేష్, సిపిఐ(ఎం ఎల్.) ఆర్మూర్ డివిజన్ కమిటీ సభ్యులు ఆర్. దామోదర్, మండల కమిటీ సభ్యులు ఎం. లింబాద్రి, ఈ. రమేష్, బి. కిషోర్,ఎండి అనిస్, ఎస్. కిషోర్,ఆసిస్, పి. రాములు, ప్రభాకర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## యోగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలు






**కామారెడ్డి, జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 19.** 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ కమ్యూనికేషన్ (సిబిసి), ఫీల్డ్ ఆఫీస్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఈ ఏడాది యోగా డే ఇతివృత్తం అయిన 'నా కోసం, సమాజం కోసం యోగా' (యోగ ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ) అనే అంశం పై బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రం ఫ్రోబెల్స్ హైస్కూల్ లో 'వ్యాస రచన', ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వ్యాస రచన, ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విజేతలకు యోగా భవన్ లో జూన్ 21వ తేదీ ఉదయం 6.00 గంటలకు నిర్వహించే 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జ్ఞాపికలు, సర్టిఫికెట్లు, బహుమతులు ప్రదానం చేస్తామని సిబిసి ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్ తెలిపారు. ప్రపంచంలో ప్రజలు అందరూ ఆరోగ్యంగా, శాంతి, సామరస్యంతో మెలగాలనే లక్ష్యంతో 2014లో ప్రధాన మంత్రి నరేంద్ర మోది ప్రతి సంవత్సరం జూన్ 21న యోగ దినోత్సవాన్ని నిర్వహించాలని ఐక్యరాజ్య సమితిలో ప్రతిపాదించగా అన్ని సభ్య దేశాలు మద్దతు తెలిపాయి. నాటి నుండి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు వైభవంగా జరుపుకుంటున్నాయిన్నారు. ఈ కార్యక్రమంలో పతాంజలి యోగ సమితి నిర్వాహకులు రామ్ రెడ్డి, సిబిసి ఫీల్డ్ పబ్లిసిటీ అసిస్టెంట్ రసిద్, ఫ్రోబెల్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ అర్జున్, సీబీసీ ఎంటిఎస్ పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 19 :** రెంజల్ మండలంలోని సాటపుర్ లో కాంగ్రెస్ నాయకులు లో ఆధ్యంలో చౌరస్తాలో జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ 54 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మొబిన్ ఖాన్ సమక్షంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు పంచిపెట్టు కున్నారు. ఆయన మాట్లాడుతూ యువతను రాహుల్ గాంధీ యొక్క సందేశాన్ని విని దేశంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తి అధికారం చేపడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో దేశంలో అధికారంలో ఉంటే రైతులకు దేశ- రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు కార్తిక్ యాదవ్, కాంగ్రెస్ జిల్లా మండల కిషన్ మోర్చా నాయకులు ఎమ్ ఎల్ రాజు, సురేందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సాయిబాబా గౌడ్, ఒడ్డెక్క మోహన్, సల్మాన్, సాయినాథ్, గంగాధర్, మోహన్ ,బాబు, తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల పోస్టర్ల ఆవిష్కరణ

**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 19 :** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (%చీణణ%) పురస్కరించుకొని రెంజల్ మండలములో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....కడుపు నొప్పి మరియు ఉబ్బరం, అతిసారం లేదా మలబద్ధకం, పోషకాహార లోపాలు రక్తహీనత, అలసట మరియు బలహీనత,పిల్లలలో బుద్ధి మాంద్యం చే అభివృద్ధి బలహీనపడుతుంది వార్మ్ ఇన్ఫెక్షన్లు ప్రధానంగా అన్ కలుషితమైన నేల , పేలవమైన పరిశుభ్రత పద్ధతులు మరియు సరిపడని పారిశుద్ధ్య సౌకర్యాల వల్ల సంభవిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గౌస్ ఉద్దీన్, ఆరోగ్య విస్తీర్ణ అధికారులు రవీందర్, శ్రావణ్, అంగన్వాడి కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన డీఐఈఓ



**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 19 :-** నిజామాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవికుమార్ బుధవారం బోధన్ జూనియర్ కళాశాలను సందర్శించి కళాశాల సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సంధర్భంగా కళాశాలలో జరుగుతున్న అడ్మిషన్లను,అభివృద్ధిని అడిగి తెలుసుకున్నారు. వీలైనంతవరకు అడ్మిషన్లను పెంచేందుకు కృషి చేయాలని అధ్యాపకులను ఆదేశించారు. ప్రతి ఒక్కరు సమయ పాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నిక్హత్ కౌసర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థితిలో ఉన్న ఉర్దూఘర్‌ని సందర్శించిన అకాడమీ చైర్మన్, డైరెక్టర్



**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 19 :-** బోధన్ పట్టణంలో శిథిలావస్థలో ఉన్న ఉర్దూఘర్ ను తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బీన్ హాందాన్,అకాడమీ డైరెక్టర్ సెక్రటరీ లియాఖత్ హుస్సేన్ లు బుధవారం సందర్శించారు. ఈ సందర్బంగా ఉర్దూఘర్ మూతపడడానికి గల కారణాలు,శిథిలావస్థకు గల కారణాలను,గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రదేశాన్ని ఇతరులు ఉపయోగిస్తున్నారనే విషయాన్ని స్థానిక నిర్వాహకులను, రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వెంటనే దీనిపై రెవెన్యూ అధికారి తహసిల్దార్ గంగాధర్ వివరణ ఇవ్వాల్సిందిగా కోరారు. సమస్యను తెలుసుకొని ఉన్నత అధికారులకు సిఫార్సు చేస్తామన్నారు. ఉర్దూఘర్ యొక్క ముఖ్య ఉద్దేశం పేద మైనారిటీల పెళ్లిలు, మిగతా కార్యక్రమాలపై ఫంక్షన్ హాలుగా ఉపయోగపడేదో ఆ విధంగా మరల దీనిని తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ రాష్ట్ర కమిటీ సభ్యులు,పట్టణ అధ్యక్షులు పాషా,పీసీసీ డెలిగేట్ గంగా శంకర్,మున్సిపల్ మాజీ చైర్మన్ గౌసుద్దీన్,కౌన్సిలర్స్ శరత్ రెడ్డి,మీర్ నజీర్ అలీ, ఇమ్రాన్,శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు నాగేశ్వర్ రావు, నవీన్,విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువత వ్యసనాలకు బానిస కాకుండా, ధర్మం వైపు నడవాలి

– శ్రీశ్రీశ్రీ పిట్ల కృష్ణ మహారాజ్ – వక్త నర్రా శివకుమార్



**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 19 :** నేటి కాలంలో యువత వ్యసనాలకు బానిసై, ధర్మం వైపు నడవకుండా పాశ్చాతా సంస్కృతవైపు ప్రయాణించడం సిగ్గుచేటుగా ఉందని శ్రీశ్రీశ్రీ పిట్ల కృష్ణ మహారాజ్, వక్త నర్ర శివకుమార్ అన్నారు. బుధవారం రెంజల్ మండల కేంద్రంలోని హిందూ సామ్రాజ 150 సంవత్సరాల దినోత్సవం పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్ర ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. దుర్గా మాత విగ్రహ చిత్రపటానికి పూజ కార్యక్రమాలు నిర్వహించి జ్యోతి ప్రచారం చేపట్టారు. అనంతరం చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణను చేపట్టి, గజమాలలు సమర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.... యువత వ్యసనాలకు బానిసై విదేశీ పాశ్చాత్య, సంస్కృతులకు అలవాటు పడి ధర్మరక్షణను మర్చిపోతున్నారని అన్నారు. తల్లిదండ్రులను, గురువులను, గోమాతలను పూజించినప్పుడే హిందూ సాంప్రదాయ మొక్క గౌరవం పెరుగుతుందన్నారు. శివాజీ మహారాజ్ తన తల్లి గురువులను ఆదర్శంగా తీసుకొని భారతదేశంలోని హిందూ సామ్రాజ్య స్థాపన కొరకు ఎన్నో యుద్ధాలను చేపట్టారన్నారు. మహిళలు దైవంతో సమానంతో గుర్తించినప్పుడే నేటి దేశంలో ఎంతో గౌరవం దక్కుతుందన్నారు. దేశ పరిపాలనలో సుల్తాన్లు, బ్రిటిష్ వారు పాలించిన సమయంలో వారికి దడ పుట్టించి దేశంలోని మహిళల యొక్క ప్రాముఖ్యతను గౌరవించిన ఘనత శివాజీ మహారాజ్ దని అన్నారు. నేటి సమాజంలో మహిళ పట్ల, గోవుల పట్ల, దేశ సంస్కృతుల పట్ల గౌరవం లేకుండా వివరించడం సరికాదన్నారు. దేశంలో యువతతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరు ఇందు ధర్మ రక్షణ కొరకు కృషి చేయాలి అన్నారు. శివాజీ విగ్ర ఏర్పాటు కొరకు కృషి చేసినటువంటి సర్పంచ్, వార్డ్ సభ్యులకు, గ్రామ నాయకులకు సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, బిజెపి నాయకులు వడ్డీ మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్ కుమార్, ఎంపీపీ లోలపు రజిని, జెడ్పిటిసి మేక విజయ, వైస్ ఎంపీపీ యోగేష్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మేక సంతోష్, మాజీ ఎంపిటిసి కిషోర్, బిజెపి మండల ఉపాధ్యక్షుడు ఇంద్ర రాజు, ఆర్ఎస్ఎస్ నిర్వాకులు సతీష్, బిజెపి నాయకులు చుక్క రాజు, పోశెట్టి, రవి, పోచయ్య, ఒడ్డెన్న, ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ నిర్వాకులు క్రాంతి కుమార్, రంజిత్, హిందూ బంధువులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు





**ఎల్లారెడ్డి, జూన్ 19 ( ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం ఎల్లారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించి జన్మదిన వేడుకలు జరుపుతున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడు రాహుల్ గాంధీ అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో తెలంగాణలో హత్ సే హత్ జోడో యాత్రతో ఈ తెలంగాణలో అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, మండల అధికార ప్రతినిధి నాగం గోపీ కృష్ణ, మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్న లక్ష్మణ్, మాజీ జడ్పీటీసీ గాయాజోద్దీన్, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, నాయకులు శ్రీనివాస్, తిరుపతి, బిట్ల సురేందర్,నాగం శ్రీనివాస్, అరుణ, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్లో పనిచేస్తున్న ప్రభుత్వ వైద్యులపై చర్య తీసుకోవాలి

– ప్రభుత్వ వైద్యులు సంతకం ఒకచోట..ఉద్యోగం మరొకచోట..

– ప్రభుత్వ హాస్పిటల్లో డాక్టర్ల కొరత ఉండడం వలన ప్రజలకు సరైన వైద్యం అందడం లేదు

– రోగులకు చూసేది గవర్నమెంట్ హాస్పిటల్లో పంపించేది ప్రైవేట్ హాస్పిటల్‌కి

హాస్పిటల్లో డిజిటల్ సంతకాలు పెట్టేలా ఏర్పాటు చేయాలి





**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 19.** కామారెడ్డి ప్రైవేట్ హాస్పిటల్లో పనిచేస్తున్న ప్రభుత్వ వైద్యులపై చర్యలు తీసుకోవాలని బుధవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ అలాగే డి.సి.హెచ్.ఎస్ విజయలక్ష్మి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆల్ ఇండియా సోషలిస్ట్ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి భానోత్ రవి, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు మదన్ లాల్, టిడిపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఖాసిం ఆలీ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యులు ప్రైవేట్ హాస్పిటల్ లో పనిచేస్తూ ప్రభుత్వ హాస్పిటల్ లో డాక్టర్ల కొరత ఉండటం వలన ప్రజలకు సరైన వైద్యం అందకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అలాగే చాలా దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు గవర్నమెంట్ హాస్పిటల్ లో సరైన సౌకర్యాలు లేక డాక్టర్లే ప్రైవేట్ హాస్పిటల్ కి పంపుతున్నారని అన్నారు. అలాగే గవర్నమెంట్ నమ్స్ ప్రకారం ప్రభుత్వ వైద్యులు సకాలంలో ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రజలకు వైద్యం అందించాలని అన్నారు. ప్రభుత్వ వైద్యులు ప్రైవేట్ లో పనిచేస్తున్న సమయంలో విలేకరులు వెళ్లి వివరణ అడగగా విలేకరులపై దురుసుగా ప్రవర్తించి బెదిరింపులకు గురిచేస్తున్నారని అలాగే ప్రవీణ్ గౌడ్ అనే బాన్సువాడ ఆర్థోపెడిక్ సర్జన్ ఆయన పై వార్త రాస్తే విలేకరుల వంతు చూస్తానని నిన్నటి వార్తలలో కూడా వచ్చినది అని అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ హాస్పిటల్ లో చేస్తున్న ప్రభుత్వ వైద్యులను విధి నిర్వహణ నుండి తొలగించాలని అన్నారు. అలాగే ప్రభుత్వ హాస్పిటల్ లో డిజిటల్ సంతకాలు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నులిపురుగు నివారణ అవగాహన ర్యాలీ



**సిరికొండ, జూన్ 19 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**దమండల కేంద్రంలో బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో నులిపురుగు నివారణ అవగాహన ర్యాలీ మండల కేంద్రంలో నిర్వహించారు. అనంతరం మండల వైద్య అధికారి అరవింద్ మాట్లాడుతూ.... ఈ నెల 20 వ తేదీ నుండి 27 వ తేదీ వరకు జాతీయ నులిపురుగు దినోత్సవం వేడుకలు నిర్వహిస్తున్నామని,అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలు వేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఆనంతరావు,రమేష్,ఏ ఎన్ ఎమ్ లు,ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ




**రుద్రూర్, జూన్ 19 (ప్రజా జ్యోతి):** రుద్రూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం విద్యార్థినీలకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ అక్కపల్లి సుజాత నాగేందర్ మాట్లాడుతూ.. విద్యార్థినీలు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి నారోజి గంగారం, ఎంపిడివో సురేష్ బాబు, మండల విద్యాశాఖ అధికారిణి శాంత కుమారి, పాఠశాల ప్రత్యేకాధికారిణి శ్యామల, ఉపాధ్యాయురాలు కృష్ణ వేణి, సంతోష, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**రుద్రూర్, జూన్ 19 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, తీగుళ్ల రాజా వరప్రసాద్, పార్వతి ప్రవీణ్, కర్క అశోక్, చిక్కడపల్లి రవి, నిస్సార్, కుర్మాజి సాయిలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 19 :-** బోధన్ పట్టణంలోని కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ చౌరస్తాలో జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ 54 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ ఒకరికొకరు మిఠాయిలు పంచిపెట్టు కున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పాషా మొయినుద్దీన్, పీసీసీ డెలిగేట్ గంగా శంకర్, మాజీ మున్సిపల్ చైర్మన్లు గౌసొద్దీన్, ఆనంపల్లి ఎల్లయ్య, కాంగ్రెస్ నాయకులు దాము, హరికాంత్ చారి,విష్ణువర్ధన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తలారి నవీన్, కౌన్సిలర్లు, డబ్బు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలి

– నాగ్ నాథ్ ఎంఈఓ

**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 19 :-** తెలంగాణ ప్రభుత్వంచే గుర్తించబడిన ప్రభుత్వ పాఠశాలల్లోనే తల్లి దండ్రులు తమ పిల్లలను చేర్పించాలని బోధన్, సాలుర,కోటగిరి మండలాల విద్యాధికారి నాగ్ నాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రయివేట్ పాఠశాలలో నోటు పుస్తకాలు,పాఠ్య పుస్తకాలు విక్రయిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకోబడుతాయని పేర్కొన్నారు.ప్రయివేట్ పాఠశాలలు ఆర్డీఓ ద్వార ఫిట్నెస్ పొందిన బస్సులను అనుభవం గల డ్రైవర్లచే నడిపించాలని అన్నారు.

## పొట్టి పల్లిలో ఘనంగా భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

* యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ములిగి మల్లికార్జున్



**జహీరాబాద్, జూన్ 19( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గం ఝర సంఘం మండలం పొట్టి పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జన్మదినాన్ని గ్రామంలో గల పాఠశాలలో విద్యార్థుల మధ్యన రాహుల్ గాంధీ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించి వారు భారత దేశానికి చేస్తున్నటు వంటి సేవ భావాన్ని వివరించి విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు చాక్లెట్లు పంచి విద్యార్థులందరూ భవిష్యత్తులో మంచి భావి భారత పౌరులుగా మంచి ఉద్యోగస్తులుగా, రాజకీయ నాయకులుగా ఎదిగి వారి తల్లిదండ్రులకు, గ్రామానికి ఈ దేశానికి మంచి సేవలందించాలని రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా వారికి సందేశం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాజా మైను దిన్, శ్రీశైలం, మల్లన్న, గోవర్ధన్ రెడ్డి, ప్రకాశం, రాజు, శివకుమార్, బాలరాజు మచ్చేందర్, శ్యామ్, రాములు, తదితరులు పాల్గొని ఘనంగా జన్మదిన వేడుకలు ఏర్పడడం జరిగింది

## ఎస్టి బాలికల గురుకుల పాఠశాల కళాశాల హరితహారం కార్యక్రమం

ఎస్టీ కళాశాల ఆవరణలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి



**సిర్గాపూర్ జూన్ 19 (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని బుధవారం నాడు ఎస్టీ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల ఆవరణలో హరితహారం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి మొక్కల నాటిక కార్యక్రమం చేప ట్టారు. ఇందులో ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఏపీవో బస్వరాజ్ స్థాని క ప్రిన్సిపాల్ శ్యామల దేవితో కలిసి మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత మనందిరిదేనన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఎంపిడిఓ,ఎపిఓ, ఈసి, ఎంపిఓ, సాంకేతిక సహాయకులు, గ్రామ పంచాయతీ కార్యదర్శిలు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**సిర్గాపూర్ జూన్ 19(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఎమ్మెల్యే వైద్యాధికారి ప్రతిభతో మాట్లాడుతూ.. వైద్య సేవలు, మహిళల ప్రసవాల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందిలందరు బాధ్యతగ విధులు నిర్వర్తించాలన్నారు. వర్షాకాలం ఉన్నందున సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## గుండెపోటుతో కాంగ్రెస్ యువ నాయకుడు రాజు మృతి

**జహీరాబాద్, జూన్ 19( ప్రజా జ్యోతి న్యూస్ )** మొగుడంపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు పోతే పంగారీ రాజు (44) బుధవారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతిచెందాడు. పార్టీలకు అతీతంగా అందరితో కలివిడిగా ఉండే రాజు మరణాన్ని జీర్ణించుకోలేక పోతున్నా మని కాంగ్రెస్, టీఆర్ఎస్, బీజేపీ నాయకులు కన్నీరు మున్నీరయ్యారు. మాజీ టీఎస్ ఏం ఐ డి సి చైర్మన్ మహమ్మద్ తన్వీర్ భౌతికకాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట ఎంపీటీసీ మహమ్మద్ కుతుబొద్దీన్,, ఉన్నారు.

## మంత్రికి పుష్ప గుచ్చం అందజేసిన వెంకట్ గౌడ్

**కొల్చారం ప్రజా జ్యోతి:** మండల కేంద్రం కొల్చారం లోని నూతనంగా నిర్మించిన మండల ప్రజా పరిషత్ భవనాన్ని ప్రారంభించేందుకు బుధవారం విచ్చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొండా సురేఖకు మండల గౌడ సంఘం అధ్యక్షులు నాయిని వెంకట్ గౌడ్ (గజిని ) పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. మండల అభివృద్ధికి తన సహాయ సహకారాలు అందజేయాలని మంత్రిని కోరారు. మెదక్ పార్లమెంట్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు, పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్,యెల్లు గారి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింలు ఉన్నారు.



# బోధనలో విప్లవాత్మక మార్పులకు చర్యలు చేపడుతాం

- బడిబాట కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్తేజాన్ని నింపుతుంది
- నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు అడుగు వేస్తుంది
- ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఎందరో ఉన్నత శిఖరాలు అధిరోహించారు
- విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివి భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలి
- కుల్చారం మండలం జిల్లా పరిషత్ పాఠశాలలో బడిబాట
- విద్యార్థిని విద్యార్థులకు యూనిఫార్మ్ పాఠ్యపుస్తకాలు అందజేసిన రాష్ట్ర పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ



**కొల్చారం ప్రజాజ్యోతి : 19 జూన్:** బడిబాట కార్యక్రమం విద్యార్థుల జీవితాల్లో ఉత్తేజాన్ని నింపుతుందని రాష్ట్ర పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ పేర్కొన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా లోని కొల్చారం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోట్బుక్కులు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని,స్థానిక శాసనసభ్యులు సునీత లక్ష్మిరెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ బాలస్వామి అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు ,జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి మంత్రివర్యులు జ్యోతి ప్రజ్వలన చేసి, బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ విద్యతోనే అంతరాలు పోవాలని, ఆర్థిక సామాజిక అంతరాలను తగ్గించేది విద్య అని తెలిపారు. చదువును కొనకండి, చదువుకోండని, ప్రభుత్వ పాఠశాలలోనే విద్య అభ్యసించాలని కోరారు.కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు బడులను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపడుతున్నదని, అందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో వసతులు, సదుపాయాలతో పాటు బోధనలో విప్లవాత్మక మార్పులకు చర్యలు చేపడుతున్నామన్నారు..విద్యార్థులలో ప్రతిభను వెలి కి తీసి వారిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా చూడాల్సిన గురుతరమైన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పాఠశాలలు పునః ప్రారంభమైన మొదటి రోజే రాష్ట్రంలో ఎన్నడు జరగని విధంగా పాఠ్యపుస్తకాలు, నోట్బుక్స్, యూనిఫామ్ లు విద్యార్థులకు అందించడం ముఖ్యమంత్రికి విద్యాశాఖ విద్యా పట్ల ఉన్న ఆసిక్తి నిదర్శనమని అన్నారు.అనంతరం మంత్రి, స్థానిక శాసనసభ్యులు కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్య, పుస్తకాలు నోట్ బుక్స్ పంపిణీ చేసామన్నారు మహిళ సంఘాలచేకుట్టించిన ఏకారుప దుస్తులు విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పాఠశాలల అభివృద్ధి పనులలో నేను అనుకున్న పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పనులు పూర్తయ్యాయని, మిగిలిన పాఠశాలల్లో 90 శాతం పనులు పూర్తయినాయని, వారంలోగా వంద శాతం పుర్తవుతాయని అన్నారు. నర్సాపూర్ ఎంఎల్ఏ సునీత లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న ఐదేళ్ల పై బడిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బడిబాట కార్యక్రమం ద్వారా పిల్లలను నాణ్యమైన విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలోనే నమోదు చేసేలా విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు కృషి చేయాలని కోరారు. అనంతరం కుల్చారం మండలంలో 120,00 లక్షలతో నూతనంగా నిర్మించిన మండల ప్రజా పరిషత్తు భవనాన్ని ప్రారంభించారు. పోతంశెట్టిపల్లి గ్రామం నందు హై లెవెల్ బ్రిడ్జి నిర్మించుటకు 2,50,00 లక్షల రూపాయలతో నిర్మించనున్న బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల కాశినాథ్, జడ్పీటీసీ మేఘమాల సంతోష్,డీఎస్పీ రాజేష్, సి ఐ కేశవులు,ఎంపీడీఓ లక్ష్మి నర్సిములు, తహసీల్దార్ గఫార్ మియా,సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21న ఉత్తమ విద్యార్థులకు నగదు బహుమతులు



**అందోల్, జూన్19 (ప్రజాజ్యోతి):** జోగిపేట బాలుర ఉన్నత పాఠశాలలో 2023-24 సంవత్సరంలో పదవతరగతిలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జోగిపేట స్నేహ మంజీర అసోసియేషన్ (1984-85) ఎస్ఎస్‌సి బ్యాచ్ తరపున నగదు బహుమతులను ప్రధానం చేయనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు సిహెచ్. గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సంవత్సరం ప్రతిభా వంతులైన విద్యార్థులకు ఈనెల 21వ తేదిన ఉదయం 10.30 గంటలకు జోగిపేట బాలుర ఉన్నత పాఠశాలలో నగదు బహుమతులను అందజేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా తాము చదువుకున్న పాఠశాలలో ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహకంగా బహుమతులను ప్రధానం చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్న ఉద్దేశంతో వారిని ప్రోత్సహించేందుకే ఈ సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి కొనసాగి స్తున్నట్లు తెలిపారు. స్నేహ మంజీర తలపెట్టిన ఈ కార్యక్ర మానికి అసోసియేషన్ సభ్యులు విధిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## జోగిపేటలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**అందోల్, జూన్19 ( ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటం వద్ద కేక్ కట్ చేసి పలువురికి తినిపించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చిట్టిబాబు మాట్లాడుతూ మా ప్రియతమ నేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జోగిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. యువ నేత రాహుల్ గాంధీ పార్టీకి పూర్వవైభవం తీసుకురావడం కోసం భారత్ జోడో యాత్ర, భారత్ న్యాయ్ యాత్ర లతో భారతదేశం మొత్తం పాదయాత్ర చేసి పార్టీ క్యాడర్ లో జోష్ నింపారని అలాంటి గొప్ప యువ నేత జన్మదినోత్సవ వేడుకలు జరుపుకోవడం వారిని గౌరవించడం కార్యకర్తలందరి బాధ్యత అని తెలిపారు. ఈరోజు దేశం అంతటా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పండగలా ఉత్సవాలు జరుపుకుంటున్నారని అన్నారు. జోగిపేటలో నిర్వహించిన రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో మున్సిపల్ కౌన్సిలర్లు ఆకుల చిట్టిబాబు, రంగ సురేష్, కోరబోయిన నాగరాజు, దుర్గేష్, కోఆప్షన్ సభ్యులు అల్లే శ్రీకాంత్, మాజీ ఎంపిటిసి డిజి వెంకటేశం, కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల ప్రవీణ్, గోహెర్ అలీ, చిట్యాల మధు, రాజశేఖర్, ఉలువల సతీష్, భాస్కర్, చింతకుంట శివ, నాగయ్య, లక్ష్మణ్, నాగరాజు, లక్ష్మీనారాయణ, వీరేశం, అశోక్, తేజ్, నందు, ప్రశాంత్, భరత్ తదితరులు పాల్గొన్నారు.



# కొల్చారంలో ఇరు వర్గాల ఘర్షణ



- కుర్చీ కోసం కాంగ్రెస్ టిఆర్ఎస్ తోపులాట
- అల్లర్లలోనే పిల్లలకు దుస్తుల పంపిణి
- ఘర్షణకు కారణమైన ఎంఈఓ ను సస్పెండ్ చేయాలి
- మంత్రి ఎమ్మెల్యే సమక్షంలోనే నినాదాలు తోపులాటలు
- రెచ్చగొట్టే వాళ్ళు ఉంటారు తస్మాత్ జాగ్రత్త......ఎమ్మెల్యే
- మంత్రిని ఆహ్వానించి అవమానిస్తారా... కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం

**కొల్చారం ప్రజాజ్యోతి :** జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండా సురేఖను ఆహ్వానించి మంత్రి రాక ముందే ఎంపీపీ జడ్పీటీసీలు వారి కార్యాలయాలలో పూజలు చేసి ప్రారంభించడం ఇరువర్గాల గొడవకు కారణమైంది. మండల కేంద్రం కొల్చారంలో కోటి 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన మండల ప్రజా పరిషత్ భవనాన్ని బుధవారం ప్రారంభించడానికి జిల్లా మంత్రితోపాటు స్థానిక శాసనసభ్యురాలు, జిల్లా ఉన్నతాధికారులు లేకుండానే స్థానిక ప్రజా ప్రతినిధులు,బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన ఎంపీపీ, జడ్పిటిసి సభ్యులు ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. మంత్రిని ఆహ్వానించడానికని స్థానిక జైన మందిరం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్ మండల ముఖ్య నాయకులతో ఉండగా ఇక్కడ నూతన భవనంలో పూజలు చేయమెంటని కాంగ్రెస్ వర్గం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదిలా ఉండగా మంత్రి రాగానే జరిగిన విషయాన్నీ వివరించారు.జైన మందిరం వద్ద కారు దిగిన మంత్రి బడిబాట కార్యక్రమం లో పాల్గొనడానికి బయలు దేరగా నియోజకవర్గ ముఖ్య నాయకులందరూ మంత్రి వెంట అత్యధిక సంఖ్యలో తరలి వెళ్లారు. జిల్లా పరిషత్ భాలికల ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం పరంగా మండల విద్యాధికారి నీలకంఠం ఆధ్వర్యంలో చేపట్టిన బడిబాట కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ, శాసన సభ్యురాలు సునీత లక్ష్మిరెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ బాలస్వామిలతో పాటు ఎంపీపీ, జడ్పీటీసీ లు నియోజకవర్గ ముఖ్య నాయకులందరూ హాజరవడంతో ప్రజా ప్రతినిధులు , ముఖ్యంగా స్థానిక ఎంపీటీసీ కూర్చోవడానికి కుర్చీలు సైతం లేకపోవడంతో ఏర్పాట్లలో విఫలమైన ఎంఈఓ నీలకంఠంపై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలనీ ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేశారు.కాగా ఇరువర్గాల అరుపుల మధ్యనే పాఠశాల విద్యార్థులకు మంత్రి ఏకరూప దుస్తులు పంపిణి చేశారు.అక్కడి నుండి నేరుగా మండల పరిషత్ నూతన భవనాన్ని ప్రారంభించడానికి మంత్రి , ఎమ్మెల్యే రాగానే వారి వెంట నర్సాపూర్ సెగ్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లు కూడా ఉండడంతో అవేశానికి గురైన ఎమ్మెల్యే సునీతా రెడ్డి రాజిరెడ్డి చేతులో నుండి కత్తెర ను లాక్కుంది,ఐనా అప్పటికి మంత్రి సంయమనం పాటించాలని కాంగ్రెస్ నాయకులను ఆదేశిస్తూ నూతన భవనాన్ని ప్రారంభించింది.ఘర్షణ కు కారణమైన వారిపై చర్యలు తీసుకుంటారా లేక వేచిచుస్తారా అనేది త్వరలో తెలుస్తుంది.ప్రారంభోత్సవంలో పార్లమెంట్ ఇంచార్జి నీలం మధు,జడ్పీ కో అప్షన్ సభ్యులు మన్సూర్, ఎంపీపీ మంజుల కాశినాథ్, జడ్పీటీసీ • మేఘమాల సంతోష్, ఎంపీపీ వైస్‌చైర్మన్ మల్లారెడ్డి,జిల్లా మహిళా అధ్యక్షురాలు సుహాసిని రెడ్డి, మండల గౌడ సంఘం అధ్యక్షులు వెంకట్ గౌడ్ (గజినీ )ఎంపీటీసీ అరుణ కృష్ణ గౌడ్,మాజీ జడ్పీటీసీ లు శ్రీనివాస్ రెడ్డి శేష సాయి రెడ్డి,చెంద్ర గౌడ్,గౌరీశంకర్ గుప్తా,ఇంద్ర సేనా రెడ్డి, నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు మన్నే శ్రీనివాస్, నర్సిములు, రాజగౌడ్, సంతోష్ రావు, చంద్ర శేఖర్ రెడ్డి, ఎల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, రవీతేజ రెడ్డి, శేఖర్, ప్రవీణ్ రెడ్డి, గొండ కృష్ణ,మహేశ్వర్ రెడ్డి, గోవర్ధన్, అక్రమ్, శ్రీశైలం, రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హస్తందీ హామీల పార్టీ అమలు చేసే ఆదుకునేది భాజపా పార్టీ

* అసెంబ్లీ కన్వీనర్ జగన్నాథ్



**జహీరాబాద్, జూన్ 19( ప్రజా జ్యోతి న్యూస్ )** హామీలు ఇవ్వడం ఆ తరువాత కాలయాపన చేయడం, రైతులను మోస గించడం కేవలం హస్తం పార్టీకే చెల్లుతుందని జహీరాబాద్ భాజపా నియోజకవ ర్గపు సమన్వయకర్త జగన్నాథ్ అన్నారు. మంగళవారం రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రధాని మోదీ 17వ విడతలో భాగంగా దేశంలోని అర్హులైన అన్నదాతలు అందరికీ రూ:2 వేల చొప్పున రైతుల ఖాతాలో ఇచ్చిన హామీని అమలు చేసిన ప్రభుత్వం భాజపాదే అన్నారు. కిసాన్ సమ్మాన్ నిధిలో భాగంగా 9.26 కోట్ల రైతులకు గాను 20 వేల కోట్ల రూపా యలను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన 6 నెలలుగా కొన సాగుతున్న ఇంత వరకు రైతుబంధు, రైతు రుణమాఫీ వంటి పథకాల హామీలను అమలు చేయక పోవడం సరైనది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేసి రైతులను ఆదుకో వాలని డిమాండ్ చేశారు

## సిర్గాపూర్ లో సాధారణ సర్వసభ్య సమావేశం



**సిర్గాపూర్ జూన్ 19(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో ఎంపిడివో కార్యాలయంలో బుధవారం సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ జారా మహిపాల్ రెడ్డి అధ్యక్షతనలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్ రెడ్డి పాల్గొని అధికారులతో మాట్లాడుతూ...ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ లో రైతులు సాగు చేస్తున్న పంటలను క్షేత్రస్థాయిలో పంట నమోదు ప్రక్రియను చేపట్టాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మల్సూర్, ఏవో శశాంక్,ఎంపీటీసీ, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మాజీ ఎంపిటిసి శాంత్ కుమార్ పాటిల్



**జహీరాబాద్, జూన్ 19 ( ప్రజా జ్యోతి న్యూస్ )** న్యాల్కల్ మండల రత్నాపూర్ లో సార్వత్రిక ఎన్నికల కోడ్ ముగియడంతో గ్రామాల్లో పనులు ప్రారంభించిన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, న్యాల్కల్ మండల రత్నాపూర్ గ్రామంలో ముఖ్య మంత్రి ప్రత్యేక నిధులతో సి.సి రోడ్లు పనులు ప్రారంభించారు, కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శాంత కుమార్ పటేల్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోరుతూ అభివృద్ధిని సాగిస్తుందని అన్నారు. గ్రామీణ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి బి.కృష్ణ, మాజీ ఎంపీటీసీలు కుమార్ పటేల్ సురేందర్ గ్రామపంచాయతీ సెక్రటరీ సునీల్ సింగ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డిసిసిబి బ్యాంకు ఆధ్వర్యంలో ఖాతా దారులకు అందుబాటులో సేవలు

*డిసిసిబి బ్యాంకు మేనేజర్ ఎస్.అభినవ్



**జహీరాబాద్, జూన్ 19( ప్రజా జ్యోతి న్యూస్ )** జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ జహీరాబాద్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మొగుడం పల్లి మండల కేంద్రంలో కరపత్రం విడుదల, సహకార బ్యాంకు పరిధిలోని సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జూన్ మాసంలో ఉచిత సేవలను అందిస్తున్నమని, 2లక్షల వరకు భీమాతో పాటు,10 సంవతలలోపు బాల బాలికలకు మరియు సీనియర్ సిటిజెన్లకు డిపాజిట్లపై అద్భుతమైన అవకాశం వీరికి డిపాజిట్లపై 8.25% వడ్డీ లభిస్తుందని అవకాశాన్ని జహీరాబాద్ ప్రాంత ప్రజలు ఉపయో గించుకొని పిల్లల బంగారు భవిష్యత్తుకు బాచ్ పాన్ భరోసా ఎంతగానో ఉపయోగ పడుతుందని తొమ్మిది సంవత్సరాలకు రెట్టింపుతో అందిస్తామని, పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ వయోవృద్ధులు లబ్ధి పొందాలని మరియు నూతనంగా బ్యాంక్ ఖాత తెరిచే వారికి రెండులక్షల రూపాయల ఉచిత బీమా సౌకర్యం ఉంటుందని ఖాతాదారులకు అందు బాటులో సేవలు అందిస్తున్నామని బ్యాంక్ మేనేజర్ ఎస్.అభినవ్ వివరించారు. ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ డైరెక్టర్ లు మరియు పి ఏ సి ఎస్ సిబ్బంది బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ దీపక్ , ఏ పి ఎం, డి పి ఎం, సిసి లు, మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు, గ్రా మస్తులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలి,
- ఎన్నికలలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి,
- ఈనెల 25న కలెక్టరేట్ ముట్టడి,
- సిఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మహిపాల్,

ధారూర్ జూన్19(ప్రజా జ్యోతి)

గ్రామపంచాయతీ కార్మికులకు ఐదు నెలలుగా పెండింగ్ లో వేతనాలను వెంటనే చెల్లించాలని గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని కార్మికులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని వికారాబాద్ సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ మైపాల్ అన్నారు. బుధవారం నాడు మండల పరిషత్ కార్యాలయం ముందు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మరియు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లా



ఖాన్ కు మెమోరండం అందించారు. గ్రామపంచాయతీ కార్మికుల ధర్నాలో వికారాబాద్ సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్,మైపాల్ పాల్గొని మాట్లాడుతూ........పెరుగుతున్న ధరలకు అనుగుణంగా గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ప్రమాద బీమా 10 లక్షలు చెల్లించాలని గత ఐదు నెలలుగా పెండింగ్ లో ఉన్న జీతాలు ఇవ్వాలని ప్రతి నెల రెగ్యులర్ గా వేతనాలు అందించాలని గతంలో సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు రాష్ట్ర ప్రభుత్వ వెంటనే అమలు చేయాలని ప్రతి గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న వర్కర్ లు అందరికీ ప్రతినెల పెండింగ్ వేతనాలు కనీస వేతనాలు అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈనెల 25న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కార్మికులు రవి కుమార్,అశోక్ మల్లేశంఅంజయ్య,అనంతయ్య,గోపాల్ లక్ష్మణ్, రాములు,అంజిలయ్య మల్లేశం,పెంటయ్యఅనంతయ్య, గోపాల్,శ్రీశైలం, వెంకటయ్య,లక్ష్మణ్,మోతీలాల్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## అఖండ మెజార్టీ అందించిన ప్రజల కోసం ఐదేళ్లపాటు అభివృద్ధికి కృషి చేస్తా

- చేవెళ్ళ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, జూన్19(ప్రజా జ్యోతి):

అఖండ మెజారిటీ అందించిన చేవెళ్ల ఎంపీ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేస్తానని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కొండా బాలకృష్ణారెడ్డి గార్డెన్లో బిజెపి జిల్లా కోఆర్డినేటర్ యువ నాయకుడు వడ్ల





నందు ఆధ్వర్యంలో ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి కి పౌర సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. చేవెళ్ల పార్లమెంటు సభ్యుడిగా భారీ మెజార్టీతో గెలుపొందిన కొండా విశ్వేశ్వర్ రెడ్డికి వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేఆర్ చౌరస్తాలో ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొండా బాలకృష్ణారెడ్డి గార్డెన్ లో వికారాబాద్ నియోజకవర్గ ప్రజలు పౌరసన్మానం కార్యక్రమంలో భాగంగా ఎంపీ ని సన్మానిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

పౌరసన్మానం కార్యక్రమానికి భారీ సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన, బీజేపి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు వికారాబాద్ నియోజకవర్గ బిజెపి కోఆర్డినేటర్ వడ్ల నందు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, మాజీ అధ్యక్షుడు సదానంద రెడ్డి, ఇతర బిజెపి నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## బొకేలు శాలువాలు కాదు పెన్నులు పుస్తకాలతో రండి..!

- అభిమానులను ఉద్దేశించి వికారాబాద్ కొత్త కలెక్టర్ కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి జూన్ 19(ప్రజా జ్యోతి):

తనను మర్యాదపూర్వకంగా కలవడానికి వస్తున్న, నాయకులు, అధికారులు బొకేలు శాలువలతో కాకుండా పెన్నులు, పుస్తకాలతో కలవాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ కోరారు. వికారాబాద్ జిల్లాకు నూతనంగా వచ్చిన జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసేందుకు వస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు శాలువాలు, బొకేలతో వస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ... నన్ను మర్యాద పూర్వకంగా కలవడానికి విచ్చేయుచున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు శాలువాలు, బొకేలతో కాకుండా పేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నోటు పుస్తకాలు, పెన్నులు ఇతర స్టేషనరీతో రావాలని ఆయన కోరారు. అందరూ పేద విద్యార్థులకు సహాయం చేసినట్టు ఉంటుందని వీటిని అనుసరించాల్సిందిగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.



# కడ కింద మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులు వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి, జూన్ 19(ప్రజా జ్యోతి):

కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి కి కడ కింద మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్





ప్రతిక్ జైన్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులపై నారాయణపేట్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి నారాయణపేట్, వికారాబాద్ జిల్లాల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు తమ శాఖలకు నిర్దేశించిన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు. మంజూరు అయిన పనులకు టెండర్ల ప్రక్రియను వేగవంతం చేసి పనులకు పూనుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రోడ్ల విస్తరణ, రోడ్ల బలోపేతంకు సంబంధించి పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి శాఖల ఇంజనీయర్లు ప్రత్యేక దృష్టి సారించి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. వివిధ కాలేజీల నిర్మాణం నిమిత్తం భూసేకరణ చేపట్టాలని, భూసేకరణ విషయంలో ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. కొడంగల్ లో నిర్మించే అతిథి గృహమునకు సంబంధించి నమూనాను రూపొందించి టెండర్లకు పిలవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల భవనాల నిర్మాణాల నమూనాలు, వైద్యుల నియామకానికి ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. గృహ జ్యోతి పథకం కింద దారిద్రరేఖకు దిగువనున్న పేద కుటుంబాలకు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించే దిశగా పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. మిషన్ భగీరథ కింద ప్రతి ఇంటికి మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నీటి ట్యాంకుల నిర్మాణాలకు, పైపులైన్ల పనుల నిమిత్తం అవసరమైన నిధుల నిమిత్తం ప్రతిపాదన పంపాలని కలెక్టర్ తెలిపారు. కడ కింద నియోజకవర్గంలో మంజూరైన చెక్ డ్యాంల నిర్మాణ పనులపై , అటవీ శాఖ భూముల్లో జరుగుతున్న పనులపై కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొడంగల్ నియోజకవర్గానికి సంబంధించిన గురుకుల పాఠశాలలు స్థానికంగా ఉండేలా అదేవిధంగా వసతి గృహాల నిర్మాణాలకై స్థల సేకరణ చేపట్టి వివిధ సంక్షేమ శాఖలకు కేటాయించాలని తాండూర్ ఆర్డీవో కు సూచించారు. సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, తాండూర్ ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వ్యర్థాలతో రూ 30 లక్షల 65 వేల ఆదాయం

### చికెన్, మటన్ వ్యర్థాల సేకరణ వేలం పాటలో తాండూర్ టాప్!

### రూ. 30లక్షల65 వేలకు దక్కించుకున్న కాంట్రాక్టర్

తాండూర్ జూన్ 19 ప్రజా జ్యోతి :

వికారాబాద్ జిల్లాలోనే తాండూరు మున్సిపాల్టిలో కొనసాగుతున్న చికెన్, మటన్ (మాంసాల) వ్యర్థాల సేకరణ కోసం కార్యాలయం ద్వారా బహిరంగ వేలం పాటకు ఆహ్వానించిన విషయం తెలిసిందే. దీంతో వేలంపాటలో పాల్గొనేందుకు వచ్చిన పలువురు ఏజెన్సీల





సమక్షంలో నిర్వహించిన బహిరంగ వేలం పాటలో కనివిని ఎరుగని రీతిలో వేలంపాట కొనసాగింది. ఒకేసారి 30 లక్షల 65 వేలకు వేలం పాట పాడటంతో రాష్ట్ర స్థాయిలోనే రికార్డు ఆధాయాన్ని తాండూరు మున్సిపాలిటీ దక్కించుకుంది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా బహిరంగ వేలం పాటలో రూ.30లక్షల 65 వేల ఆధాయాన్ని సమకూర్చే విధంగా అవకాశం లభించినట్లు పలువురు చర్చించుకున్నారు.

వివరాల్లోకి వెళితే తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పాలకవర్గం సూచనల మేరకు గత కొన్ని రోజుల క్రితం తాండూరు మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహారెడ్డి తాండూరు పట్టణంలోని చికెన్, మటన్, చేప మాంసాల వ్యర్థాలను సేకరించి తరలించేందుకు గాను బుధవారం రోజున బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు నిర్వహించిన బహిరంగ వేలం పాటకు భారీ స్పందన లభించింది.

తాండూరు పట్టణంతో పాటు కోడంగల్, పరిగి, గద్వాల ప్రాంతాలకు చెందిన వ్యాపారులు వేలం పాటలో పాల్గొన్నారు. మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాటలో మొత్తం 5మంది వ్యాపారులు పాల్గొనగా కోడంగల్ ప్రాంతానికి చెందిన రఫీ అనే వ్యాపారి అత్యధికంగా వేలం పాట పాడి రూ.30లక్షల 65వేలు సొంతం చేసుకున్నట్లు ప్రకటించారు. ఇట్టి బహిరంగ వేలం పాటలో మున్సిపాలిటీకి ఎన్నడు లేని విదంగా పెద్ద మొత్తంలో ఆధాయం రావడం చరిత్రలో నిలిచిపోతుందని మున్సిపల్ కమీషనర్ విక్రం సింహారెడ్డి తెలిపారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ వేలంలో ఏజెన్సీని దక్కించుకున్న వ్యాపారి ఏడు రోజుల్లోగా మొత్తం డబ్బులను చెల్లించాలని సూచించారు. ఇట్టి ఏజెన్సీలకు వచ్చేనెల 1వ తేది నుంచి అధికారికంగా హక్కులను పొందే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ పాలక మండలి సభ్యులు అధికారులు వ్యాపారస్తులు కాంట్రాక్టర్లు ఉన్నారు.

## చేవెళ్లలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

చేవెళ్ల జూన్ 19(ప్రజా జ్యోతి):

కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను



బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి గుండాల రాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసిసి మాజీ అధ్యక్షులు వెంకటస్వామి, పిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకున్నారు. చేవెళ్ల ప్రాంత ప్రజల తరుపున రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం రాహుల్ గాంధీ నాయకత్వం ఎంతో అవసరం అన్నారు. దేశంలో రాహుల్ గాంధీ చేపట్టిన జూడో యాత్ర అన్ని వర్గాల ప్రజలను ప్రాంతాలను ఏకం చేసిందన్నారు. అన్ని వర్గాలకు కాంగ్రెస్ పార్టీతోనే సమన్యాయం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో దేశానికి బావి ప్రధాని రాహుల్ గాంధీ అవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు మధుసూదన్ గుప్తా, డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ జనార్దన్, బాలన్న, సోషల్ మీడియా ఇన్చార్జ్ తలారం మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల తనిఖీతో చిక్కిన బైకు దొంగలు

**నిందితుల్లో ఇద్దరు మైనర్లు**

**ఆరు బైకుల స్వాదీనం చేసుకున్న పోలీసులు**

**వివరాలు వెల్లడించిన తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి**

తాండూరు జూన్ 19 ప్రజా జ్యోతి :

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రధాన కోడళ్ళ వద్ద పోలీసుల తనిఖీలు చేపడుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే తాండూరు ఎస్సై కాశీనాథ్ నేతృత్వంలో చేపట్టిన వాహనాల తనిఖీలలో ద్విచక్ర వాహనాల దొంగలు పట్టుబడ్డారని తాండూరు డి.ఎస్.పి బాలకృష్ణ రెడ్డి విలేకరుల ముందు వెల్లడించారు. బుధవారం రోజు తాండూర్ టీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలపై నిఘా పెట్టి దొంగిలించి వాటిని విక్రయించి వచ్చిన సొమ్ముతో





జల్సాలు చేద్దామనే ఆలోచనతో దొంగతనాలకు అలవాటు పడ్డట్లు వివరించారు. ఇదివరకే ఐదు బైకులను దొంగిలించి మంగళవారం రోజు మరో బైకును దొంగిలించి వెలుచుండగా ఎస్సై కాశీనాథ్ ఆధ్వర్యంలో చేపట్టిన వాహనాల తనిఖీలలో పోలీసులకు అడ్డంగా దొరికిపోయారు. మొత్తం నలుగురు నిందితులు ముఠాగా ఏర్పడి దొంగతనాలకు అలవాటు పడినట్లు వివరించారు. నలుగురు నిందితులలో ఇద్దరు మైనర్లు కూడ ఉన్నట్లు తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, పట్టణ సీఐ సంతోష్ కుమార్, ఎస్ఐ కాశినాథ్ లు కేసు వివరాలను వెల్లడించారు. నిందితులలో తాండూరు పట్టణంలోని గ్రీన్ సిటి కాలనీకి చెందిన అడిగొల్ల వంశీకృష్ణ గౌడ్ అలియాస్ అభినందన్(20), తాండూరు మండలం అంతారం గ్రామానికి చెందిన బొడ్డె జస్వంత్ అలియాస్ జానీలతో పాటు మరో ఇద్దరు మైనర్లు కలిసి జల్సాల కోసం బైకు చోరీలకు పాల్పడ్డట్లు వెల్లడించారు. 20 రోజుల క్షితం హైదరాబాద్ దిల్ షుక్ నగర్ లో రెండు పల్సర్ బైకులు దొంగిలించగా, 15 రోజుల క్రితం యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీనారాయణ పూర్ చౌరస్తా వద్ద హీరో హొండా స్పెండర్ బైక్ , మిత్రా నగర్ లో రాయల్ ఎన్ఫీల్డ్ (బుల్లెట్) , పది రోజుల క్రితం వికారాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో రాయల్ ఎన్ఫీల్డ్ ( బుల్లెట్) బైకులను చోరీ చేశారని వివరించారు. చోరీ చేసిన బైకులను వారి వారి ఇండ్ల వద్ద భద్రపరిచినట్లు చెప్పారు. తాండూరు పట్టణం ఇందిరా చౌరస్తా వద్ద గల మీనార్ టీ పాయింట్ వద్ద సోమవారం మధ్యాహ్నం తన బైకు పోయిందని బంటారం మండలం కల్కుంద గ్రామానికి చెందిన బోయిని సత్యనారాయణ తాండూరు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారని చెప్పారు . దొంగిలించిన బైకుపై విచారణ చేపట్టిన పోలీసులు మంగళవారం ఉదయం పట్టణ ఎస్ఐ కాశినాథ్ నేతృత్వంలో స్థానిక విలియమూన్ చౌరస్తా వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించగా అక్కడికి బైకుపై వచ్చిన వంశీకృష్ణ గౌడ్, జస్వంత్ల బైకు నిలిపి వేసిన పోలీసులు వాహన పత్రాలు అడగగా అసలు విషయం వేలుకి వచ్చినట్లు ప్రకటించారు . ఇద్దరు ద్విచక్ర వాహనదారులను అదుపులోకి తీసుకున్నాం పోలీసులు విచారించంగా చౌరస్తాలో బైకు దొంగించినట్లు ఒప్పుకున్నారని చెప్పారు. ఇట్టి కేసును చేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐలు కాశినాథ్, రాములు, హెడ్ కానిస్టేబుళ్లు రామకృష్ణ, అంజాద్, కానిస్టేబుల్స్ శివకుమార్, సాయప్ప, షబ్బీల్లను డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డి సిఐ సంతోష్ కుమార్ అభినందించారు.

## 'ఇన్నోవేషన్ ఫర్ ఇండియా అవార్డ్స్' కోసం దరఖాస్తులు

హైదరాబాద్, జూన్ 19 (ప్రజా జ్యోతి) :

దేశంలో ప్రభావ వంతమైన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తున్న మార్గదర్శక సంస్థ ఐన మారికో ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎంఐఎఫ్) తన ద్వైవార్షిక 'ఇన్నోవేషన్ ఫర్ ఇండియా అవార్డ్స్' యొక్క 10వ ఎడిషన్ కోసం దరఖాస్తులను ప్రారంభిస్తున్నట్లు మారికో ఇన్నోవేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు హర్ష్ మారివాలా బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 2006లో స్థాపించబడిన ఈ ప్రతిష్టాత్మక ప్లాట్‌ఫారమ్, దేశంలో గణనీయమైన సానుకూల సామాజిక, పర్యావరణ, ఆర్థిక ప్రభావాన్ని నడిపించే సామర్థ్యంతో సంచలనాత్మక ఆవిష్కరణలను గుర్తించి, మద్దతు ఇవ్వడానికి అంకితం చేయబడిన మొట్ట మొదటి ప్లాట్‌ఫారమ్ అన్నారు. దరఖాస్తులను జూన్ 17 నుండి జూలై 17 వరకు సమర్పించవచ్చని అన్నారు.

# పర్యావరణ అనుకూల ఇంధన పరిష్కారాలు

### బయోడిగ్రేడబుల్ వ్యర్థాలను అన్వేషిస్తున్న కె ఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఫ్యాకల్టీ పరిశోధన

శేరిలింగంపల్లి,జూన్19 (ప్రజాజ్యోతి):

తమ అధ్యాపకులలో ఒకరు విజయవంతంగా వ్యర్థాలను విలువైన వనరులుగా మారుస్తున్నారని కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ సగర్వంగా వెల్లడించింది. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో ఫ్లెక్సిబుల్ ఎలక్ట్రానిక్స్ సెంటర్‌కు నాయకత్వం వహిస్తున్న డాక్టర్ పి.ఎస్. శ్రీనివాసబాబు బయోడిగ్రేడబుల్ వ్యర్థ పదార్థాలను పర్యావరణ పరిష్కారాలలో ఉపయోగించేందుకు వివిధ పరిశోధనలను స్థిరంగా చేస్తున్నారు.స్ట్రాటజిక్ వే ఆఫ్ సింథసైజింగ్ హెటెరోటామ్-డోప్డ్ కార్బన్ నానో అనియన్స్ యూజింగ్ వేస్ట్ చికెన్ ఫ్యాట్ ఆయిల్ ఫర్ ఎనర్జీ స్టోరేజ్ డివైజస్ " అనే పరిశోధనా పత్రానికి ఆయన సహ రచయితగా వున్నారు.విధానం కేవలం ఖర్చులను తగ్గించడమే కాకుండా బయోవేస్ట్‌ని ఉపయోగించడం ద్వారా పర్యావరణ ప్రభావాన్ని కూడా తగ్గిస్తుంది.రిపబ్లిక్ ఆఫ్ కొరియాలోని యెంగ్నామ్ యూనివర్శిటీకి చెందిన డాక్టర్ బాబు ఫ్యాకల్టీతో కూడిన బృందం,సమర్థవంతమైన మరియు స్థిరమైన శక్తి నిల్వ పరిష్కారాల కోసం బయోవేస్ట్-ఉత్పన్న పదార్థాలను ఉపయోగించగల సామర్థ్యాన్ని అన్వేషించడానికి ఈ పరిశోధనలో పనిచేసింది. కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ జి. పార్థ సారధి వర్మ మాట్లాడుతూ,పర్యావరణ అనుకూల,ప్రపంచవ్యాప్తంగా ప్రభావవంతమైన పరిశోధనలను ఆవిష్కరించడానికి,ప్రచారం చేయటానికి మేము మా అధ్యాపకులను ప్రోత్సహిస్తున్నాము. వ్యర్థాలను విలువైన వనరులుగా మార్చే ఈ ప్రత్యేక అధ్యయనం చాలా ముఖ్యమైనది. మా అధ్యాపకులు నిజజీవిత సమస్యల పరిష్కారానికి అంకితం చేయడం వల్ల శాస్త్రీయ హద్దులు అధిగమించటమే కాకుండా హరిత భవిష్యత్ కు తోడ్పాటు అందించింది.ఈ బృందం రోజువారీ వ్యర్థాలను అధిక-పనితీరు గల శక్తి నిల్వ పదార్థాలుగా మార్చడం, పర్యావరణ బాధ్యత, శాస్త్రీయ నైపుణ్యం కోసం కొత్త ప్రమాణాలను ఏర్పరచడం సంతోషంగా ఉంది.మేము ఈ తరహా సహకార ప్రయత్నాలు ప్రోత్సహిస్తున్నాము. మా అధ్యాపకులు సుస్థిరత మరియు ఆవిష్కరణలలో నాయకత్వం వహించేలా చేయడం సృజనాత్మకత , సంకల్పంతో ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడానికి భవిష్యత్ తరాలను ప్రేరేపించడం చేయనున్నాము అని అన్నారు.



## అవినీతిపై విచారణ జరుపుతామంటే అంత ఉలికిపాటు ఎందుకు

- రాష్ట్ర మంత్రులకు పరిధులు నిర్ణయించడానికి మీరెవరు
- మంత్రి పొన్నం ప్రభాకర్ పై మేయర్ సునీల్ రావు

ఆరోపణలను ఖండించిన సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** బల్దియాలో గత అయిదు సంవత్సరాలుగా జరుగుతున్న అవినీతి పై ఎన్నో సార్లు నగర కాంగ్రెస్ పక్షాన ప్రశ్నించడం జరిగిందని సాక్షాధారాలతో నిరూపించడం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆ అవినీతి పై విచారణకు ఆదేశిస్తే మేయర్ సునీల్ రావు పరిస్థితి దొంగ దొంగా అంటే భుజాలు తరుముకున్నట్టు ఉందని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రులకు పరిధులు నిర్ణయించే స్థాయి మేయర్ సునీల్ రావుకు లేదని నరేందర్ రెడ్డి అన్నారు.బాధ్యతగల పదవిలో ఉన్న సునీల్ రావు మంత్రి విచారణకు ఆదేశించిన వాటికి సహకరరించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని అన్నారు. అప్పటి ఎంపి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై అభివృద్ధికి సహకరిస్తలేదని ఎన్నోసార్లు ఆరోపణలు చేసిన సునీల్ రావు బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రి కాగానే అభివృద్ధిలో బండి సంజయ్ కుమార్ పాత్ర ఉందని చెప్పడం విడ్డూరంగా ఉందని ఏఎండకు ఆ గొడుగు పట్టడం సునీల్ రావు నైజం అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ విలేఖరుల సమావేశంలో మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు తాజోద్దిన్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ నాయక్,సయ్యద్ ఖమ్రొద్దిన్, కొట్టే ప్రభాకర్, అస్తపురం రమేష్, బషీర్, మహమ్మద్ భారీ, ఇమ్రాన్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు గనుల వేలాన్ని అన్ని కార్మిక సంఘాలు అడ్డుకోవాలి

- సింగరేణిని ప్రైవేటీకరించేందుకు కేంద్రం కుట్ర
- కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు గుర్తింపు సంఘం వైఖరి చెప్పాలి
- ఐక్య ఉద్యమాల ద్వారానే సంస్థ పరిరక్షణ – టీబీజీకేఎస్ అధ్యక్షుడు రాజిరెడ్డి




**గోదావరిఖని, జూన్ 19 (ప్రజాజ్యోతి)** రాష్ట్రంలోని నాలుగు బొగ్గు బ్లాక్ ల వేలాన్ని అన్ని కార్మిక సంఘాలు సమిష్టిగా అడ్డుకోవాలని టీబీజీకేఎస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని యూనియన్ కేంద్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.4బొగ్గులాకులను వేలం వేయాలని కేంద్ర బొగ్గు గనుల శాఖా మంత్రి రాష్ట్ర ప్రభుత్వానికి అల్టిమేట్ జారీ చేయడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. సింగరేణి ని ప్రైవేటీకరించబోమని ప్రకటించిన ప్రధాని ఇప్పుడు నాలుగు బొగ్గు బ్లాకులను ఎందుకు వేలం వేస్తున్నారని రాజిరెడ్డి ప్రశ్నించారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఇటీవల సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలలో గెలిచిన ఏఐటీయూసీ,బి ఎం ఎస్ తమ స్పష్టమైన వైఖరి చెప్పాలని డిమాండ్ చేశారు. నాలుగు బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొనడానికి ఎవరు ముందుకు రావడంలేదని ,ఇలాంటి పరిస్థితులలో కూడా అన్ని అర్హతలను ఉన్న సింగరేణికి బొగ్గు బ్లాకులను నేరుగా కేటాయించకపోవడం సిగ్గు చేటని మండిపడ్డారు. సంస్థ గుర్తింపు సంఘం మాత్రం నోరు మెదపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.4బొగ్గు బ్లాకుల వేలాన్ని అడ్డుకోని పక్షంలో సంస్థ మనుగడ ప్రమాదంలో పడనుందని ఆవేదన వ్యక్తం చేశారు.అన్ని కార్మిక సంఘాలు ముందుకు వచ్చి ఐక్యంగా పోరాటాలు చేయాలని రాజిరెడ్డి విజ్ఞప్తి చేశారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పునరాలోచించాలి బొగ్గు బ్లాకుల వేలాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తాము కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లి విజ్ఞప్తి చేస్తామని,అవసరమైతే కలిసివచ్చే కార్మిక సంఘాలను కలుపుకొని జేఏసీగా ఏర్పడి ఉద్యమం చేపడుతామని రాజిరెడ్డి హెచ్చరించారు. విలేకరుల ఈ సమావేశంలో నాయకులు నూనె కొమురయ్య ,మాదాసు రామమూర్తి, సురేందర్ రెడ్డి,రవీందర్, పర్లపల్లి రవి, చలకలపల్లి శ్రీనివాస్, లక్ష్మణ్ ,చంద్రయ్య,రొడ్డ సంపత్ ,శంకర్ ,సురేందర్ ,మల్లేష్ ,వెంకట్ రెడ్డి, రవికిరణ్ ,సందీప్ పాల్గొన్నారు.

## ఖనిలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**గోదావరిఖని , జూన్ 19 (ప్రజాజ్యోతి)** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో బుధవారం కాంగ్రెస్ అగ్ర నేత ఎంపి రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రధాన చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు కాల్వ లింగుస్వామి,మాదరబోయిన రవికుమార్ ,కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర ద్వారా దేశంలో ఉన్న పేద, బడుగు బలహీన వర్గాల సమస్యలను తెలుసుకుని వారికి అండగా ఉంటా అని ధైర్యాన్ని ఇచ్చిన గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని దేశ ప్రధాని గా చూడాలని వారు ఆకాంక్షించారు.యూత్ కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు తౌటం సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ,దాని అనుబంధ సంఘాల నాయకులు దీటి బాలరాజు, ఎండీ ముస్తఫా, గట్ల రమేష్, నాజిముద్దిన్, బొమ్మక రాజేష్, సన్నీ భాయ్,ధూళికట్ట సతీష్ , పేర్క జ్యోతి,లక్ష్మారెడ్డి, బిళ్ళ కొమురయ్య, కర్రావుల డేవిడ్, సిరిపురం మహేష్ మీసాల సతీష్ పాల్గొన్నారు.

## తాటి చెట్లు తీసివేసిన వ్యక్తిపై చట్ట పరమైన చర్య తీసుకుకోవాలి

- గ్రామ శాఖ గౌడ సంఘం అధ్యక్షుడు సిరిసేటి ఓదెల గౌడ్



**జమ్మికుంట, జూన్ 20 ( ప్రజా జ్యోతి)** జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో సొప్పరి తిరుపతి అనే వ్యక్తి తన భూమిలో ఉన్న 80 తాటి చెట్లు కల్లు తీసేవి అర్ధరాత్రి ఎవరు లేని టైం లో కొందరు వ్యక్తులతో కలిసి వచ్చి అనుమతి లేకుండా తీసి వేసి గీతా కార్మికుల పొట్టమీద కొట్టారని విలాసాగర్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు సిరిసేటి ఓదెల గౌడ్ అన్నారు. బుధవారం విలాసాగర్ గ్రామంలో తాటి చెట్లు తీసివేసిన తాటివనం సందర్శించి చలించి పోయిన ఓదెల గౌడ్ మీడియాతో మాట్లాడుతూ తాటిచెట్లనే నమ్ముకొని జీవనోపాధి పొందుతున్న గీతా కార్మికులు బోరున విలపించారు. చెట్లు తీసివేసిన సొప్పరి తిరుపతి పై ఆబ్కారీ శాఖ అధికారులు చట్టపరమైన చర్య తీసుకోవాలని గీతా కార్మికులు ముక్త కంఠంతో డిమాండ్ చేశారు.ఈ సందర్భముగా ఆబ్కారీ శాఖ జమ్మికుంట సి.ఐ మాధవిలత తో ఓదెలు గౌడ్ మాట్లాడారు.సి.ఐ స్పందిస్తు తప్పకుండా తిరుపతి పై శాఖ పరమైన కటిన చర్యలు తీసుకుంటామని గౌడ సంఘము నాయకులకు గీతా కార్మికులకు హామీ ఇచ్చారు. మోకుదెబ్బ వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కే వీరస్వామి గౌడ్ మాట్లాడుతూ రాష్ట వ్యాప్తంగా గీతా కార్మికుల పరిస్థితి చాలా దారుణంగా ఉందని గీతా కార్మికులను పట్టించుకొనే నాధుడే లేడని ఎలక్షన్ ముందు ఎన్నెన్నో హామీలు ఇచ్చిన ప్రజా ప్రతినిధులు ఓట్లు వేసిన తరువాత మర్చి పోయారని ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతి నిధులు పట్టించుకోని గీతా కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేయాలని గీతా కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘము అధ్యక్షులు సిరిసెటి ఓదెలు గౌడ్ ఉపాధ్యక్షులు ముంజాల చెంద్రయ్య గౌడ్ నాయకులు అరెల్లి రవిగౌడ్ అరెల్లి అశోక్ గౌడ్ ముంజాల సదయ్యగౌడ్ ముంజాల శ్రీనివాస్ గౌడ్ గోపగోని రాజయ్య గౌడ్ ముంజాల రవిగౌడ్ గీతా కార్మికులు పాల్గొన్నారు.

## 'నీట్'పై న్యాయవిచారణ కోసం 20న కలెక్టరేట్ ముందు ధర్నా



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** నీట్ ప్రవేశ పరీక్షలలో జరిగిన అవకతవకల మీద సుప్రీంకోర్టు జడ్జితో సమగ్రమైన న్యాయ విచారణ జరిపి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం రోజున ఒక ప్రకటన విడుదల చేశారు. నష్టపోయిన విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నది. మోడీ నాయకత్వంలో బీజేపీ/ఎన్డీయే పాలనలో ఉన్నత చదువుల కోసం నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షలలో అవకతవకలు, లీకేజీలు సర్వసాధారణంగా మారింది. విద్యార్థుల జీవితాలు గందరగోళం అయినాయి. బీహార్, గుజరాత్‌లలో ప్రశ్నాపత్రాలు లీకు చేశారనీ, పెద్దఎత్తున అవకతవకలు జరిగాయని ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ పరీక్షలు రాసిన 24లక్షల కుటుంబాలు తీవ్ర ఆందోళనలో ఉన్నాయి. తెలుగు రాష్ట్రాలనుంచి అత్యధిక సంఖ్యలో విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షలు రాశారు. సుప్రీంకోర్టు జడ్జితో సమగ్రమైన న్యాయ విచారణకు ఆదేశించాలని, విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని, 2013 ముందున్నట్టు ఆయా రాష్ట్రాలే నీటి పరీక్షలు నిర్వహించుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

### కొత్త సిలబస్ ప్రకారం బోధనకు

## అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ప్రారంభం



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** ఇప్పుడు ఉన్న సిలబస్‌ను సరళీకృతం చేసి 3 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలందరికీ అత్యంత నాణ్యతతో పూర్వ ప్రాథమిక విద్యను అంగన్‌వాడీల్లోనే బోధించేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ శ్రీకారం చుట్టింది. జాతీయ విద్యా విధానం, జాతీయ పాఠ్య ప్రణాళిక ప్రారంభ దశ, కేంద్ర మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆదేశాలకు అనుగుణంగా ప్రత్యేకమైన సిలబస్‌ను సిద్ధం చేసింది. ఈ సిలబస్ ప్రకారం బోధించేందుకు గాను ఇదివరకే శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు ప్రస్తుతం జిల్లాలోని అందరూ అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇస్తున్నారు. ఈ తరగతులు బుధవారం నుండి ప్రారంభమయ్యాయి. వచ్చే నెల 4 వరకు శిక్షణ నూతన సిలబస్ ప్రకారం అంగన్‌వాడీ కేంద్రాల్లో బోధించేందుకు గాను అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ తరగతులు బుధవారం నుండి ప్రారంభించామని జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి తెలిపారు. కరీంనగర్ అర్బన్, కరీంనగర్ రూరల్ ప్రాజెక్టుల పరిధిలో బుధవారం నిర్వహించిన ఈ శిక్షణ తరగతులకు హాజరై మాట్లాడారు. జిల్లాలోని 723 మంది అంగన్‌వాడీ టీచర్లకు నూతన సిలబస్ ప్రకారం శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం వచ్చే నెల 4 వరకు కొనసాగుతుందని అన్నారు. జాతీయ విద్యావిధానం ప్రకారం 6 సంవత్సరాల లోపు పిల్లలంతా పూర్వ ప్రాథమిక విద్యకు మాత్రమే పరిమితం కావాలని అన్నారు. ఆటపాటల ద్వారా ప్రత్యేక సిలబస్‌తో అంగన్‌వాడీ కేంద్రాల్లో బోధన ఉంటుందని, 3 నుండి ఆరేళ్ల లోపు పిల్లలందరినీ అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని సూచించారు. 3 నుండి 6 సంవత్సరాల పిల్లల అవసరాలకు తగినట్లుగా 'ప్రియదర్శిని' పూర్వ ప్రాథమిక విద్యా పాఠ్యప్రణాళికను ప్రభుత్వం రూపొందించిందని తెలిపారు. ఈ ప్రణాళికలో 9 అంశాలను 43 వారాల పాటు బోధించేలా తయారు చేశారని తెలిపారు. పూర్వ ప్రాథమిక విద్యాదీపిక అనే మరో పుస్తకం అంగన్‌వాడీ టీచర్లకు సహాయకారిగా ఉంటుందని అన్నారు. పూర్వ ప్రాథమిక విద్యారంగంలో పని చేస్తున్న వివిధ సంస్థల సహకారంతో పాఠ్యాంశాలు, మెటీరియల్ ఖరారు చేశారని తెలిపారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో కార్యక్రమ ప్రణాళిక కచ్చితంగా అమలు జరిగేలా చూడాలని, పిల్లల్లో అభివృద్ధిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. ఆదర్శవంతమైన పూర్వప్రాథమిక విద్యా కేంద్రాలుగా అంగన్‌వాడీ మార్చడమే మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వికలాంగుల డిఆర్డిఓ శ్రీధర్, డిపిఎం ప్రవీణ్, సిడిపిఓ సబిత పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సహాయం

**రామగిరి, జూన్ 19 (ప్రజాజ్యోతి) :** అర్జీ -3 డివిజన్ లో కాంట్రాక్ట్ సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహించే బేగంపేట కు చెందిన భోగ రమేష్ ఇటీవలఅనారోగ్యం తో మృతి చెందాడు.బుధవారం అర్జీ -3 ఎస్ అండ్ పిసి సిబ్బంది రూ.42 వేలు, వివిధ కాంట్రాక్ట్ కంపేనికి చెందిన తోటి సెక్యూరిటీ గార్డ్ లు రూ. 38 వేలు బేగంపేట గ్రామం లో ఉంటున్నా బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. అలాగే రమేష్ తను చదువు కున్న నాటి సహ విద్యార్థులు రూ.18వేలు అందించి తమ ఉదారతను చాటారు.



## కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల తిప్పల

- ఏఐటీయూసీ జిల్లా జనరల్ సెక్రెటరీ కడారి సునీల్



**సుల్తానాబాద్ జూన్ 19 (ప్రజాజ్యోతి)** సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు. ఏడు నెలలుగా వేతనాలు ఇవ్వకుండా. కాంట్రాక్టర్ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుంటే. కాంట్రాక్ట్ కార్మికులను ఏం తిని బ్రతకమంటారు.. అంటూ కడారి సునీల్ ప్రభుత్వం పైన ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా కడరి సునీల్ మాట్లాడుతూ.. ఏడు నెలల వేతనాలు పిఎఫ్ వ్యక్తిగత స్లిప్పులు ఇవ్వాలని. ప్రభుత్వ గెజిట్ జీవో ప్రకారంగా 15,500 వేతనం ఇవ్వాల్సి ఉండగా. కేవలం 10,500 చెల్లిస్తూ చేతులు దులుపుకోవడం ఏమిటని అడిగారు కార్మికుల నిత్యం భయభ్రాంతుల మధ్యన విధులు నిర్వహించడం జరుగుతుందని.. కనీసం జీతాలు ఎప్పుడు ఇస్తారు అని అడిగే స్వేచ్ఛ కూడా కార్మికులకు లేకపోవడం విడ్డూరంగా వింతగా ఉందన్నారు. వేతనాలు వెంటనే చెల్లించి వ్యక్తిగత పిఎఫ్ స్లిప్పులు అందించి ప్రభుత్వ జీవో ప్రకారంగా వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సుల్తానాబాద్ సూపర్డెంట్ ఆర్ఎమ్ కు మెమోరం ఇవ్వడం జరిగిందన్నారు. వేతనాలు రెండు రోజులలో రాకపోతే మెరుపు సమ్మె చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో రాధా రమేష్ రాకేష్ అనిల్ రమ్యశ్రీసునీత నాగమణి. సాహిత్య హేమ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**సుల్తానాబాద్ జూన్ 19 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా బుధవారం సుల్తానాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మినపల ప్రకాష్ రావు గాజుల రాజమల్లు శ్రీగిరి శ్రీనివాస్ దామోదర్ రావు చిలక సతీష్ వేగోళం అబ్బాయి గౌడ్ సాయిరి మహేందర్ ముస్తల రవి కుమార్ కిషోర్ పన్నాల రాములు అమీర్ శెట్టి తిరుపతి పొన్నం చంద్రయ్య గౌడ్ రఫిక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానలు పలువురు పాల్గొన్నారు.

### భూమి మీద, కొన్నాళ్లకు రోజుకు 24 గంటల లెక్క మారుతుందట!




**శంకరపట్నం, జూన్ 19 (ప్రజా జ్యోతి)** వాతావరణంలో వేగంగా సంభవిస్తున్న మార్పులు భూమి వేగంలో మందగమనం భూ పరిభ్రమణకు మరింత సమయం 14 లక్షల సంవత్సరాల క్రితం భూమిపై రోజుకు 18.41 గంటలే నమ్మడానికి ఆశ్చర్యంగా ఉన్నా.. వినడానికి వింతగా ఉన్న ఇది నమ్మి తీరాల్సిన నిజం. ప్రస్తుతం 24 గంటలుగా ఉన్న రోజు కొన్నాళ్లకు 25 గంటలకు మారుతుందట. వాతావరణంలో వేగంగా సంభవిస్తున్న మార్పుల కారణంగా భూమి వేగంలోనూ మార్పులు చోటుచేసు కుంటున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భూమి వేగం మందగించడం వల్ల సూర్యుడి చుట్టూ భూమి తిరిగే సమయానికి మరో గంట అదనంగా పట్టే అవకాశం ఉందని, అప్పుడు ఒక రోజుకు 25 గంటలు అయ్యే అవకాశం ఉందని మ్యూనిచ్‌లోని టెక్నికల్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. అయితే, ఇది ఇప్పటికిప్పుడు జరిగే అవకాశం లేదు. 14 లక్షల సంవత్సరాల క్రితం రోజుకు 18.41 గంటలు ఉండేది. ఈ లెక్కన చూస్తే మరో 20 కోట్ల సంవత్సరాల్లో ఈ భూమిపై రోజుకు 25 గంటలు ఉంటాయన్నమాట.

### శంకరపట్నంలో అంగరంగ వైభవంగా

## రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు




**శంకరపట్నం, జూన్ 19 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మండలకేంద్రంలోని కరీంనగర్-వరంగల్ రాజీవ్ రహదారి కేకును కోసి పుట్టినరోజు సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బసవయ్య గౌడ్, కేకు కోసిపుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖఅధ్యక్షులు కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకుడు గొడిశాల రాజ కోమరయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

### చిన్నారి బాలికపై అత్యాచారం

## హత్య చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి

ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మహారాజ్ డిమాండ్



**సుల్తానాబాద్, 19( ప్రజా జ్యోతి):** మండలంలోని కాట్నపల్లి శివారు మమత రైస్ మిల్లులో ఇటీవల చోటు చేసుకున్న ఆరేళ్ల చిన్నారి సహస్రపై పక్క రైస్ మిల్లులో పనిచేస్తున్న వినోద్ రాత్రి సమయంలో అత్యాచారం హత్య చేయడాన్ని ఖండిస్తున్నట్లు ధర్మ సమాజ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్ మహారాజ్ జిల్లా అధ్యక్షులు కనకం గణేష్ మహారాజ్ ఖండించారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా రైస్ మిల్లులో ఆరేళ్ల చిన్నారిపై అత్యాచారం జరగడం చాలా దారుణం అన్నారు. రైస్ మిల్లులలో కనీస సౌకర్యాలు లేకనే ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కూలీలను వెట్టి చాకిరి చేయించుకుంటూ రైస్ మిల్లర్లు వారికి కనీస సౌకర్యాలు కల్పించకపోవడం పట్ల హెచ్ఆర్సీని సంప్రదించి తగు చర్యల కోసం ఫిర్యాదు చేస్తామని శ్రీకాంత్ మహారాజ్ గణేష్ మహారాజ్ స్పష్టం చేశారు. సంఘటనకు కారణమైన కార్మికుడు వినోద్ తో పాటు రైస్ మిల్ యజమానిపై కూడా క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు పరిశ్రమలలో జరగకుండా పోలీస్ ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో సుల్తానాబాద్ మండలంలోని ఎన్నో రైస్ మిల్లులలో ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులు వివిధ ప్రమాదాల వల్ల తమ ప్రాణాలను కూడా కోల్పోయారని స్పష్టం చేశారు. ఈ సంఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ వేసి విచారణ జరిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు ఎద్దుల శంకర్, ఆవునూరు సతీష్, క్యాదాసి రమేష్, కుక్క అవినాష్, శనిగరపు రాము తదితరులు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రణవ్ బాబు

**జమ్మికుంట, జూన్19( ప్రజా జ్యోతి):** వీణవంక మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో దాసరపు సమ్మయ్య-అరుణ ల కూతురు మమత-రాజ్ కుమార్ వివాహానికి బుధవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుదాస్, గంగాడి తిరుపతిరెడ్డి, మద్దుల ప్రశాంత్ పటేల్, సాహెబ్ హుస్సేన్, సునీల్ పోతరవేన సతీష్, ఇస్సాక్, గెల్లు శ్రీనివాస్, కొండల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



## జెకె ఓసి, అప్రంటిస్ ఉద్యోగులకు భద్రతపై అవగాహన

ఇల్లందు, జూన్ 19, ప్రజాజ్యోతి:
సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియం జాన్ ఆనంద్ ఆదేశాల మేరకు బుధవారం కొత్తగూడెం రెస్క్యూ బృందంచే ఇల్లందు విటిసి మేనేజర్ మహేష్, గని మేనేజర్ శివ ప్రసాద్ అద్వర్యంలో జెకె ఓసి, అప్రంటిసి ఉద్యోగులకు భద్రత, ఫైర్ ఫైటింగ్, సిపిఆర్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాంత్రిక శక్తిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని యంత్రాల





పని గంటలు పెంచాలని బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజువారి లక్ష్యాలను అధిగమించాలన్నారు. బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగులు రక్షణ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను సులువుగా అధిగమించవచ్చని రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించుటకు ప్రతి ఉద్యోగి సహకరించాలన్నారు. అనంతరం సింగరేణిలో అప్రంటిసి ఉద్యోగులకు వైసిఓఏ క్లబ్ నందు నిర్వహించిన సమావేశంలో రక్షణపై అవగాహన, ప్రమాదాలు జరిగినప్పుడు ప్రధమ చికిత్స సిపిఆర్ ఎలా చేయాలనే దానిపై, పర్సనల్ డవలప్మెంట్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెస్క్యూ ఇంచార్జ్ అనంత రాములు, డిజియం (పర్సనల్) మోహన్ రావు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నిర్మూలన పై అవగాహన ర్యాలీ

ఎర్రుపాలెం, జూన్19, ప్రజాజ్యోతి :
మండలంలోని బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తరపున గ్రామంలో 20వ తేదిన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా 1నుండి 19 సవంత్సరాల వయస్సు



గల బాల, బాలికలకు అంగన్వాడి, పాఠశాలలు, కళాశాలలో నులి పురుగు నివారణ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని, దీనిని అందరూ వినియోగించుకొని ఆరోగ్యవంతమైన పిల్లల కోసం మాత్రలు వేయించి పిల్లలను రక్తహీనతకు గురి కాకుండా నివారించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో దంత వైద్యురాలు డాక్టర్ శశి పూర్ణ, డాక్టర్ వెంకట్ లాల్, ఆర్ బి ఎస్ కె డాక్టర్ ప్రేమ్ కుమార్, సిహెచ్ఓ కాంతమ్మ, పి హెచ్ ఎన్ రాణి, హెల్త్ అసిస్టెంట్ శాయిరెడ్డి, వైద్యసిబ్బంది, అశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు....

సత్తుపల్లి జూన్19 ప్రజా జ్యోతి. ఆర్. సి.
మాజీ ఏఐసీసీ అధ్యక్షుడు, పార్లమెంట్ అభ్యర్థి అయిన రాహుల్ గాంధీ 55 వ జన్మదిన వేడుకలను బుధవారం ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ వారి ఇంటి వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి అందరికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని కీలక బాధ్యత తో ముందుకు తీసుకెళుతున్నారని ఇలాంటి నాయకుడు మన



దేశానికి చాలా అవసరం అని కొనియాడారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పాలు బ్రెడ్ పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చల్లగుండ్ల నరసింహారావు గాదె చెన్నారావు కమల్ పాష గొర్లమారి రామ్మోహన్ రెడ్డి వెచ్చారాం ప్రసాద్ పల్లె రామకృష్ణ దొడ్డ శ్రీనివాసరావు ఆనంద్ డాక్టర్ కిరణ్ ఐదు మండలాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దయాకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు

కారేపల్లి,జూన్19, ప్రజా జ్యోతి:
తెలంగాణ రాష్ట్ర మంత్రిహొ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మేనల్లుడు, ఖమ్మం పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తంబురి దయాకర్ రెడ్డిని బుధవారం సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. దయాకర్ రెడ్డి విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి వచ్చిన సందర్భంలో ఖమ్మం మంత్రి కార్యాలయంలో బుధవారం సింగరేణి మండలనాయకులు ఆయనను కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలపై చర్చించినట్టు మండల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,మల్లెల నాగేశ్వరరావు,డేగల ఉపేందర్,నున్నా కాంతయ్య, బండారి మురళీ,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎట్ల బతుకుడో..!

### ఏం కొనేటట్లు లేదు... -ఏం తినేటట్లు లేదు.... ఆకాశాన్నంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలు...

500 రూ తీసుకువెళ్తే సరుకులు రాని పరిస్థితి...!

-రూ. 850లకు వంట గ్యాస్

-కష్టంగా మారిన పేద, మధ్యతరగతి ప్రజల బతుకులు..!

సామాన్యుడికి అందనంత ఎత్తులో ధరలు

ఇల్లందు, జూన్ 19, ప్రజాజ్యోతి:
కూరగాయల నుంచి నిత్యావసర వస్తువుల ధరల రేట్లు అధికంగా పెరిగాయి. ఇంతగా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ధరల

**కూరగాయల నుంచి నిత్యావసర వస్తువుల వరకు రేట్లు ఆకాశాన్ని అంటుతున్నాయి. రూ.500 తీసుకెళ్తే సరుకులు రాని పరిస్థితి నెలకొంది. కేంద్రంపై రాష్ట్రం, రాష్ట్రంపై కేంద్రం నెట్టేసుకోవడం తప్ప ధరల నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. వంట గ్యాస్ ధర రూ.850 ఉండగా, నిత్యావసర ధరలు చెప్పనవసరం లేదు. పేద, మధ్య తరగతి ప్రజలు బతకడం కష్టంగా మారిందనే చెప్పొచ్చు. ఎండలు ఎలా మండుతున్నాయో అంతకంటే ఎక్కువగా పెరిగిన ధరలు కుటుంబంలో మంటలు రేపుతున్నాయి.**

నియంత్రణకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. రవాణా ఛార్జీల పెంపు పేరుతో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే పప్పు దినుసుల ధరలు కిలోకు రూ.10 నుంచి రూ.30 వరకు పెరిగాయి. నెల రోజుల క్రితం కిలో రూ.100 ఉన్న కందిపప్పు, పెసరపప్పు, మినపప్పుప్పు, వేరుశనగల ధరలు ప్రస్తుతం రూ.120 నుంచి రూ.160 చేరాయి. ఉత్పత్తిదారుడు నుంచి హెూల్



సేల్ వ్యాపారికి, అక్కడి నుంచి రిటైలర్ కు వచ్చే సరికి ధరల్లో భారీగా తేడా ఉంటుంది. మినప్పప్పు కూడా హెూల్ సేల్ లో రూ. 130 ఉంటే రిటైల్ లో రూ. 135 వరకు ఉంది. కందిపప్పు రూ. 180 నుంచి రూ. 190 వరకు ఉంది. ఇక పెసరపప్పు రూ.120, ఎర్రపప్పు రూ. 90 వరకు రిటైల్ లో వినియోగదారులకు అందుతుంది. పల్లిలు (వేరుశనగ) ధర రిటైల్ మార్కెట్ లో రూ.100-110 నుంచి రూ.130 కి చేరుకుంది. సూపర్ మార్కెట్ లలో ప్యాకింగ్ పప్పు దినుసుల ధరలు సామాన్యుడికి అందుబాటులో లేనంతగా పెరిగాయి. ఇక చింతపండు కూడా రిటైల్ మార్కెట్ లో రూ.110 నుంచి రూ.120 వరకు చేరింది. ఎండు మిర్చి కిలో రూ. 160 నుంచి రూ.200 వరకు పెరిగింది. దొడ్డు ఉప్పు ధర కిలో రూ. 7 ఉండగా ప్రస్తుతం రూ. 15 కి చేరింది. గత 14 ఏళ్లుగా అగ్గిపెట్టె ధర రూపాయి మాత్రమే ఉండగా... ఇటీవల దానిని రూ.2కు పెంచారంటే ధరాఘాతం ఏవిధంగా ఉందొ అర్థం చేసుకోవచ్చు. ఇండియా ప్రపంచంలోనే అతి పెద్ద వంటనూనె దిగుమతిదారు. మన అవసరాల్లో దాదాపు 60 శాతం విదేశాల నుంచే వస్తుంది. భారతీయులు అత్యధికంగా వినియోగించే వంటనూనె పామాయిల్ ఈ ఏడాది 45 శాతం పెరిగింది. ఉక్రెయన్, రష్యా పెద్ద మొత్తంలో సన్ ఫ్లవర్ ఆయిల్ తయారు చేస్తాయి. యుద్ధం వల్ల సరఫరాలకు అంతరాయం ఏర్పడింది. ధరలు పెరగడంతో గత నెలలో వంటనూనెల అమ్మకాలు పావు వంతు తగ్గాయని కొందరు హెూల్ సేల్ వ్యాపారులు చెబుతున్నారు. అంతేకాక ఫిబ్రవరిలో రిటైల్ ఇన్ ఫ్లేవర్ వరుసగా రెండవ నెలలో ఆరు శాతానికి పైగా ఉంది. హెూల్ సేల్ రేటు 13 శాతం కంటే ఎక్కువగా పెరిగింది. క్షేత్రస్థాయిలో తనిఖీలు కొరవడడం,కొందరు అధికారుల నిర్లక్ష్యంతో ధరల పెరుగుదలను నియంత్రించడంలో విఫలమవుతున్నారు. రేట్లను సూచించే పట్టికను ప్రతి దుకాణం ముందు ప్రదర్శించాలని అధికారుల ఆదేశాలను చాలామంది భేఖాతార్ చేస్తున్నారు. మార్కెట్ లో కృత్రిమ కొరత సృష్టించే శక్తులు తయారై ధరలను శాసించడానికి తమ శాయశక్తులా ప్రయత్నిస్తాయి. ఆదిలోనే ఇలాంటి దళారీ వ్యవస్థకు అడ్డుకట్ట వేయకపోతే నిత్యావసర సరుకులు కూడా సామాన్యుడికి అందని ద్రాక్షగా మిగిలే అవకాశం ఉంది.

**పెరిగిన కూరగాయల ధరలు**



ప్రస్తుతం మార్కెట్ లో కూరగాయల ధరలు భారీగానే పెరిగాయి. టమాటా కిలో రూ. 80, బీరకాయ రూ. 70, బెండకాయ రూ. 80, పచ్చి మిర్చి రూ. 70, వంకాయ రూ. 50, క్యాబేజీ రూ. 50, క్యారెట్ రూ. 100, దొండకాయ రూ. 60, చిక్కుడు రూ. 70, గోరు చిక్కుడు రూ. 50 గా ఉన్నాయి.

**చికెన్ ధరలు అధికం**

మాంసప్రియులకు చికెన్ ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. ప్రస్తుతం స్కిన్ లెస్ ధర కిలో రూ.280, చికెన్ లైవ్ రూ.170 ఉండగా, స్కిన్ తో రూ.260, బోన్ లెస్ రూ.560 ఉంది. వేసవి కాలం కావడంతో ధరలు మరింతగా పెరిగాయి. కోళ్ల ధాన ధరలు భారీగా పెరగడం కూడా ప్రధాన కారణమే. కోళ్లకు ఎక్కువగా సోయా చెక్క, మొక్కజొన్న ధాన వేస్తారు. క్వింటా సోయా చెక్క గతంలో రూ.4800 ఉండగా ప్రస్తుతం రూ.7000 లకు చేరింది. ఈకారణం వల్లనే చికెన్ ధరలు పెరిగినట్లు స్పష్టమవుతుంది. మటన్ ధర ప్రస్తుతం రూ.800 నుంచి రూ.850 ఉంది. ఇలా ధరలు పెరగడం వల్ల పేద,మధ్య తరగతి కుటుంబాలు జీవనం కొనసాగించాలంటే కష్టమనే చెప్పొచ్చు..

## అంగన్వాడి టీచర్ ను సస్పెండ్ చేయాలి

### బాలింతలకు,గర్భవతులకు ఇస్తున్న కుళ్ళిన గుడ్లు..
### గుడ్ల కాంట్రాక్టర్ తో కుమ్మకైన అంగనవాడి టీచర్..
### మహాజన మహిళా సమైక్య

భద్రాచలం,జూన్ 19, ప్రజా జ్యోతి.
స్థానిక ముదిరాజ్ బజార్లో మహాజన మహిళా సమైక్య ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం ఈ సమావేశం ఉద్దేశించి ఎంఎంఎస్




జిల్లా అధ్యక్షురాలు మేకల లత మాట్లాడుతూ......భద్రాచలం పట్టణంలోని ముదిరాజ్ బజార్ అంగన్వాడి సెంటర్ డిగ్రీ కాలేజ్ సెంటర్లో నిర్వహిస్తున్న అంగన్వాడి టీచర్ బాలింతలకు, గర్భవతులకు, చిన్నపిల్లలకు ఇస్తున్న నాసిరికం గుడ్లను, కుళ్ళిన గుడ్లను ఇస్తూ గుడ్డ కాంట్రాక్టర్కు లాభం చేకూరేలా కమిషన్కు కక్కుర్తి పడి ప్రభుత్వాన్ని మోసం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం గర్భిణీలకు, బాలింతలకు చిన్నపిల్లలకు మెరుగైన పౌష్టికాహార అందించేందుకు కృషి చేయాలని అంగన్వాడి టీచర్ కు బాధ్యత ఇస్తే ఈ అంగన్వాడి టీచర్ మాత్రం కాంట్రాక్టర్ ఇచ్చే కమిషన్ కక్కుర్తి పడి గర్భిణి స్త్రీలకు, బాలింతలకు చిన్న పిల్లలకు పాలు గుడ్లు భోజనం అందించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తూ అంగన్వాడి టీచర్ వృత్తిని అగౌరవ పరుస్తుందని అన్నారు. ఇలాంటి అంగన్వాడి టీచర్ వల్లన నిజాయితీగా నిస్వార్ధంగా సేవ చేస్తున్న టీచర్లకు చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందని, తక్షణమే ముదిరాజ్ బజార్ సెంటర్ డిగ్రీ కాలేజ్ సెంటర్లో నిర్వహిస్తున్న



అంగన్వాడి టీచర్ ను సస్పెండ్ చేసి సిబ్బందిపై ప్రభుత్వం శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గర్భవతులతో,బాలింతలతో, చిన్నపిల్లల తల్లిదండ్రులతో పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహాజన మహిళా సమైక్య జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క, ఉపాధ్యక్షురాలు కొంచర్ల కుమారి, కృష్ణవేణి నీలాల, మాదిగ మహిళా సమైక్య జిల్లా ఉపాధ్యక్షురాలు గద్దల కృష్ణవేణి, కార్యదర్శి కొప్పుల నాగమణి, ఎస్ కే సల్మా, ఇల్లందుల హేమలత, చిప్పనపల్లి సమత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలకు తరలిన సింగరేణి మండల పాత్రికేయులు

కారేపల్లి, జూన్ 19, ప్రజా జ్యోతి:
తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఐజేయు) మూడవ రాష్ట్ర మహాసభలు ఖమ్మంలో బుధవారం జరుగుతున్న సందర్భంగా సింగరేణి మండల జర్నలిస్టులు ఆ సంఘం మండల కన్వీనర్ తేళ్ళ శ్రీనివాసరావు నేతృత్వంలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కన్వీనర్ తేళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న మూడో మహాసభ విజయవంతంగా నిర్వహించేందుకు ఖమ్మం జిల్లా సంఘం సభ్యులు ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లను నిర్వహించారన్నారు. సుమారు 65 సంవత్సరాల చరిత్ర కలిగిన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ సంఘానికి అనుబంధంగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘానికి కొనసాగింపుగా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఏర్పడిందన్నారు. ఈ సభకు




సుమారు ఏడు రాష్ట్రాల నుంచి ప్రతినిధులు వచ్చి తమ ఉపన్యాసాన్ని అందించారు. జిల్లా నాయకత్వం ఇచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించి అభినందించారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరై జర్నలిస్టుల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘటించారన్నారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర పాత్రికేయం క్రమశిక్షణ, నైపుణ్యం దిశగా పయనిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయులు కొండపల్లి వెంకటేశ్వర్లు, ఏపూరి లక్ష్మీనారాయణ, కొత్తూరు శ్రీనివాస్, చిన్ని ప్రవీణ్ కుమార్, ముక్క వెంకటేశ్వర్లు, బానోత్ బాలు, జంగా నరేష్, బోడ అశోక్, భయ్యా నాగేశ్వరరావు, ఆదేర్ల నాగరాజు, ఆదెర్ల శంకర్, రాధా గోవిందు, సతీష్, భూక్యా రామ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పాలేరుకు మూడేళ్లలోపే...!.. ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

### త్వరలోనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డు, పెన్షన్
### కూసుమంచి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

కూసుమంచి జూన్ 19 ప్రజా జ్యోతి
పాలేరు నియోజకవర్గంలోని ఇళ్లులేని పేదలందరికీ మూడేళ్లలోపే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం,





సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండలం జీళ్లచెర్వు, కేశవాపురం, ధర్మతండా, పోచారం, కిష్టాపురం, పాలేరు, ఎర్రగడ్డ తండా, నర్సింహులగూడెం, సంధ్యా తండా, లాల్ సింగ్ తండా, గెగోళ్ళపల్లి, చౌటపల్లి, బోడియా తండా తదితర గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలేరు ప్రజలు తనను భారీ మెజారిటీతో గెలిపించారని వారి రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. అతి కొద్దిరోజుల్లోనే అర్హులైన వారికి రేషన్ కార్డులు, పెన్షన్లను అందిస్తామని తెలిపారు. వచ్చేనెల నుంచి రైతు రుణమాఫీని అమలు జరుగుతుందని పేర్కొన్నారు. పేదోళ్ల ప్రభుత్వంలో పేదవారి కోరికలు అన్ని తీరుతాయన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్డు, డ్రైనేజి లను మొదటి ఏడాదిలోనే పూర్తి చేసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని ప్రతీ ఒక్కరి సమస్యను తీరుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో పొంగులేటితో పాటు ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, వార్డు మెంబర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కూసుమంచి మండలంలోని పలువురు కల్యాణలక్ష్మి లబ్దిదారులకు పాలేరు గ్రామంలో చెక్కులను అందించారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

కల్లూరు జూన్ 19(ప్రజా జ్యోతి) :
పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రధాన అనుచరులు కిసాన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం బ్రమ్మా రెడ్డి ఆధ్వర్యంలో కల్లూరు పట్టణంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల ను వారు జరుపుకున్నారు. వారు బారీ కేక్ కట్ చేసి,మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల కిసాన్ అధ్యక్షులు శీలం బ్రమ్మారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఇజ్జగాని శ్రీలత సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వనుకూరు నరసింహారెడ్డి,కాంగ్రెస్ పార్టీ కల్లూరు మండల బీ సీ సెల్ మండల అధ్యక్షులు గోసు వెంకటకృష్ణ,అయులూరి శ్రీనివాసరెడ్డి,యరమల నర్సిరెడ్డి,బాజీ అబ్జల్,రావూరి సీతారాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఆవరణలో విగ్రహాల తరలింపు

మొదటిపేజీ తరువాయి..

సహా ఇతర జాతీయ నాయకుల విగ్రహాలను మునుపటి స్థానాల్లోకి మార్చండి. ఎలాంటి సంప్రదింపులు లేకుండా ఏకపక్షంగా విగ్రహాల తొలగింపు ప్రజాస్వామ్య స్ఫూర్తిని ఉల్లంఘించడమే అవుతుందని అన్నారు. ఇదివరకే ఈ విమర్శలపై 17వ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా స్పందించారు. పార్లమెంటు సముదాయంలో ఏర్పాటుచేసిన ప్రముఖుల విగ్రహాలలో దేనినీ తొలగించలేదని, వాటన్నింటినీ ఇదే ప్రాంగణంలో కొత్త ప్రదేశానికి



మార్చామని చెప్పారు. అన్నింటినీ ఒక్కచోట చేరిస్తే వారివారి జీవితచరిత్ర, సాధించిన విజ యాలపై సమాచారాన్ని ప్రజలు మెరుగ్గా తెలుసుకోగలరనే అభిప్రాయం అనేకమందిలో ఉండేది. అందుకే పార్లమెం టు పాత భవనం, గ్రంథాలయం మధ్యనున్న ప్రేరణాస్థల్‌కు వాటిని తరలించాం. ఈ స్థలంలో ఏడాది పొడవునా సందర్శకులను అనుమతిస్తాం. జాతి నిర్మాణానికి మహనీయులు చేసిన కృషికి గుర్తింపుగా వారి జయంతి, వర్ధంతిలను ఇక్కడ నిర్వహిస్తాం అని చెప్పారు. వీరి జీవిత చరిత్ర, సందేశాలను సందర్శకులు క్యూఆర్ కోడ్ ద్వారా తెలుసుకోగలిగేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. వాటి తరలింపునకు ముందు అన్ని వర్గాలతో ఎప్పటికప్పుడు చర్చించామని చెప్పారు.

## నీట్ ఆందోళనలకు కాంగ్రెస్ మద్దతు

మొదటిపేజీ తరువాయి..

చెప్పడానికి బిహార్, గుజరాత్, హరియాణాల్లో జరిగిన అరెస్టులే నిదర్శనమని ఆయన అన్నారు. భాజపా పాలిత రాష్ట్రాల్లో వ్యవస్థీకృత అవినీతి స్పష్టంగా కనిపిస్తోందని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా నిర్వహించే పరీక్షల్లో జరిగే ఇటువంటి అక్రమాలు పరీక్ష ప్రక్రియల విశ్వసనీయతను దెబ్బ తీస్తాయన్నారు. దీని వల్ల ఎందరో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతోందని




మండిపడ్డారు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేపర్ లీకేజీలకు వ్యతిరేకంగా కఠిన చట్టాలను అమలు చేస్తామని, యువత భవిష్యత్తుకు భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అందులో భాగంగానే విద్యార్థులకు న్యాయం అందేలా చేయడం కోసం తాము దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపునిస్తున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని వైద్య సంస్థలలో అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులలో ప్రవేశం కోరుకునే విద్యార్థుల కోసం ప్రతి సంవత్సరం నిర్వహించే ఏకైక ప్రవేశ పరీక్ష నీట్–యూజీ(ౌఇఇ÷–జఉ). ఈ సంవత్సరం మే 5న నిర్వహించిన ఈ పరీక్షకు సుమారు 24లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. జూన్ 4న ఫలితాలు ప్రకటించారు. కాగా 1563 మంది విద్యార్థులకు అదనంగా గ్రేస్ మార్కులు ఇచ్చారు. ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తకాల్లో మార్పులు, పరీక్ష కేంద్రాల వద్ద సమయం కోల్పోవడంతో వీటిని కలిపారు. అయితే దీనిపై అభ్యంతరాలు వ్యక్తమవడంతో పాటు నీట్ పరీక్షలో అక్రమాలపై ఆరోపణలు రావడంతో దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి.

## విద్యార్థులకు డిజిటల్ పాఠాలు ప్రసారం

మొదటిపేజీ తరువాయి..

ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4:05 గంటల వరకు ప్రసారాలు కొనసాగనున్నాయి. టి–సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి బుధవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ప్రసారాలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆధునిక సాంకేతికతో కూడిన విద్యను అందించాలనే ఆలోచనలో భాగంగా డిజిటల్ పాఠ్యాంశాలు ప్రసారం చేస్తున్నట్లు సీఈవో తెలిపారు. 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి బ్రిడ్జి కోర్స్ లో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఆదివారం మినహాయించి తొమ్మిది రోజుల పాటు పాఠ్యాంశ ప్రసారాలుంటాయన్నారు. అరగంట నిడివిగల పాఠ్యాంశాలు ఉదయం పది గంటలకు మూడవ తరగతి విద్యార్థుల నుండి ప్రారంభమై పదవ తరగతి విద్యార్థుల వరకు డిజిటల్ పాఠాలు కొనసాగుతాయని వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. డిజిటల్ లెసన్స్ మ్యాథ్స్, హిందీ, ఇంగ్లీష్, సైన్స్ తో పాటు మిగతా సబ్జెక్ట్ ల్లో రోజుకు మూడు గంటలు తొమ్మిది రోజులు పాటు 27 గంటలు ప్రసారమౌతాయన్నారు. మూడు భాషల్లో సిద్ధమైన లెసన్స్ తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలోని సైట్ (స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ) తయారు చేసిన పాఠ్యాంశాల షెడ్యూల్ ఇప్పటికే రాష్ట్రంలోని ఆయా పాఠశాలలకు చేరిందని గుర్తుచేశారు. ఆఫ్ లైన్ లో రెగ్యులర్ గా ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలకు అనుబంధంగా ఈ డిజిటల్ పాఠ్యాంశాల ప్రసారాలు కొనసాగనున్నాయని సీఈవో స్పష్టం చేశారు. జూన్ మొదటి వారంలో పాఠశాల విద్యాశాఖ అందించే రెగ్యులర్ షెడ్యూల్ పాఠ్యాంశాలకు సంబంధించిన వివరాలను అందించనున్నామని, విద్యార్థులు–వారి తల్లిదండ్రులు డిజిటల్ పాఠ్యాంశాల ప్రాధాన్యతను గుర్తించాలని సీఈవో వేణుగోపాల్ రెడ్డి సూచించారు.



## లిఫ్ట్ ఇరిగేషన్ కు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలి: మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్

దుమ్ముగూడెం,జూన్ 19, ప్రజాజ్యోతి: ప్రగళ్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ నిధులు కేటాయించి పనుల ప్రారంభించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వంని డిమాండ్ చేశారు.

బుధవారం ఎలమంచి సీతారామయ్య భవన్ నందు సిపిఎం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు సిపిఎం దుమ్ముగూడెం మండల కార్యదర్శి కామ్రేడ్ కారం పుల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు .ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న ప్రగలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ కు నిధుల కేటాయించడం లేదు ఎన్నికలు వచ్చినప్పుడు పేపర్లకు ప్రెస్ మీట్లకు వాగ్దానాలు చేస్తున్నారు. తప్ప నిధులు కేటాయించడం లో శూన్యం ప్రగలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మిస్తే సున్నం బట్టి నుండి కొత్తపల్లి వరకు సుమారు 30 నుండి 40 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని దానివల్ల రైతులు రెండు పంటలు పండించుకొనే అవకాశంఉందని




రైతులంతా వేల కళ్ళతో ఎదురుచూస్తున్నారని అన్నారు. రైతులకి సకాలంలో విత్తనాలు ఎరువులు ప్రభుత్వం అందుబాటులో ఉంచాలని ఫెర్టిలైజర్స్ షాప్స్ లో నకిలీ విత్తనాలు విక్రయించకుండా అగ్రికల్చర్ అధికారులు దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. పార్టీ రాజకీయ శిక్షణ తరగతుల ను స్ఫూర్తిగా తీసుకొని మండలంలో పూర్వ వైభవం తీసుకురావాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం సిపిఎం పార్టీ ఎర్రజెండా పోరాటం నిర్వహిస్తూనే ఉంటాదని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచిలి వంశీకృష్ణ మర్మం చంద్రయ్య కోర్స చిలకమ్మ మండల నాయకులు ఎలమంచిలి శీను బాబు కొడాలి లోకేష్ బాబు బొల్లి సత్యనారాయణ మర్మం సమ్మక్క %ఎం% బేగ్. సోయం నాగమణి. వాగే ఖాదర్ బాబు సోయం విరాజు. కాకా కృష్ణ కొమరం చంటి మాజీ సర్పంచులు తొడం తిరుపతి రావు కల్లూరి దేవి. సోయం పార్వతి గుడ్ల రామ్మోహన్ రెడ్డి . కటోజ్ గోవర్ధన్, త్రినాధ్, అర్జున్, కొమరం రాముడు, రాంబాబు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూన్ 19, ప్రజాజ్యోతి : గోదావరి వరదలు ముంపునకు గురి అయ్యే మండలాలు మరియు గ్రామాలను వరదలు తాకిడి ఎంత మేరకు ఉంటుందో అంచనా వేసుకొని సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని భద్రాద్రి



కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఇన్చార్జి ప్రాజెక్టు ఆఫీసర్ జితేష్ వి పాటిల్ అధికారులకు ఆదేశించారు. బుధవారం నాడు భద్రాచలంలోని గోదావరి వరదలు వచ్చే ప్రదేశాలను ఆయన పరిశీలించారు. ముందుగా విస్టా కాంప్లెక్స్ లోని వరదలకు సంబంధించిన పంపింగ్ మోటార్లను మరియు వరద ఎక్కువైనప్పుడు గోదావరిలోకి వదిలే కనెక్షన్ సంబంధించిన పరికరాలను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం కూనవరం రోడ్డులో కొత్తగా నిర్మించే కరకట్ట ప్రదేశాలను వరద ముంపునకు గురి అయ్యే కొత్త కాలనీలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గోదావరి వరద పెరిగిన కొద్దీ సి డబ్ల్యూ సి అధికారులు గంటకు ఒకసారి లెవెల్ చూస్తూ ఉండాలని, వరద పెరిగే కొద్దీ నీటిని ప్రత్యేకమైన మోటార్లు అమర్చి వాటి ద్వారా గోదావరిలోకి నీటిని వదిలి వేస్తూ ఉండాలని అవసరమైతే మోటార్లు అదనంగా ఉంచుకోవాలని అన్నారు. గోదావరి వరదలు పెరిగిన కొద్దీ జనాలకు ఇబ్బంది లేకుండా చూడాలని, ప్రజలు ఎవరిని గోదావరి కరకట్ట వైపు రాకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఇరిగేషన్ అధికారులు సి డబ్ల్యూ సి అధికారులు ఏమాత్రం అజాగ్రత్త చేసిన జరగవలసిన నష్టం జరిగిపోతుందని, అందుకు ముందుగానే ప్రమాదాన్ని పసిగట్టి అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. త్వరలో గిరిజన గ్రామాలు వరద తాకిడికి గురికాకుండా ప్రత్యేక చర్యలతో పాటు శాశ్వత పరిష్కారం చేపట్టాలని, అందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన అన్నారు. ఇప్పటినుండే పునరావాస కేంద్రాలు అవసరమైన చోట ఏర్పాట్లు చేసుకోవాలని, గ్రామాలలో వరద వచ్చే సూచనలు ఉన్నాయని తెలవ గానే ప్రజలు పునరావాస కేంద్రాలకు వెళ్లే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, ఏమాత్రం వరద వచ్చిన వెంటనే ఆ గ్రామాలలోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడానికి నిర్దిష్టమైన ప్రణాళికలు సంబంధిత అధికారులు తయారు చేసుకోవాలని అన్నారు. వరద తాకిడికి గురి అయ్యే గ్రామాల ప్రజలకు, పశువులకు ప్రాణ నష్టం జరగకుండా చూడాలని అన్నారు. అలాగే వర్షాలు పడినప్పుడు నీరు డ్రైనేజీలలో నిలవ ఉండ కుండా త్వరగా బయటికి వెళ్లిపోయే విధంగా గ్రామపంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని, ఏమాత్రం డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోతే నీరు నిలిచిపోయి ఇండ్లలోకి నీరు వచ్చే అవకాశం ఉందని ఆ దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎస్పీ పరితోస్ పంకజ్, ఆర్డీవో దామోదర్ రావు, ఇరిగేషన్ ఈ ఈ రాంప్రసాద్, డి ఈ వెంకటేశ్వరరావు, డిపిఓ సుధీర్, తాసిల్దార్ శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు, మరియు ఇతర శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### నలందా కొత్త క్యాంపస్

## ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మోదీ మాట్లాడుతూ ఈ కొత్త క్యాంపస్ భారతదేశ సామర్థ్యాన్ని ప్రపంచ దేశాలకు పరిచయం చేస్తోందన్నారు. అగ్ని కీలల్లో పుస్తకాలు





కాలిపోవచ్చు కాని జ్ఞానం కాదని వివరించారు. ఐదో శతాబ్దంలో స్థాపించిన పురాతన నలంద విశ్వవిద్యాలయానికి అప్పట్లో ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి విద్యార్థులు వచ్చి చదువుకొనేవారు. నిపుణులు తెలిపిన వివరాల ప్రకారం.. నలంద విశ్వవిద్యాలయం 800 సంవత్సరాల పాటు తన సేవలు అందించింది. 12వ శతాబ్దంలో దేశంలోకి వచ్చిన ఆఫ్ఘన్లు ఈ విశ్వవిద్యాలయాన్ని కూల్చివేశారు. అందులోని పుస్తకాలు, మాన్యుస్క్రిప్ట్‌లను తగులబెట్టారు. ఈ ప్రాంతాన్ని 2016లో ఐక్యరాజ్యసమితి వారసత్వ సంపదగా ప్రకటించింది.

## దేశ రక్షణ కోసం యువత అగ్ని వీర్ ను సద్వినియోగం చేసుకోవాలి

**– వాయు సేన రిసోర్స్ పర్సన్ కల్నల్ సందీప్**

వనపర్తి టౌన్, జూన్ 19 ( ప్రజా జ్యోతి): దేశ రక్షణతో పాటు మంచి క్యారీర్ సాధించడానికి యువత అగ్నివీర్ ను సద్వినియోగం చేసుకోవాలని వాయుసేన రిసోర్స్ పర్సన్, కల్నల్ వి. సందీప్ పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లాలోని బాలుర డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో బుధవారం ప్రిన్సిపాల్ ఎన్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన అగ్నీవీర్ అవగాహన సదస్సులో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు అగ్నీవీర్ పై పూర్తి అవగాహన కల్పించి సందేహాలను నివృత్తి చేశారు.హౌ17 నుంచి 21 సంవత్సరాల వయస్సు




కలిగిన యువతి యువకులుహౌఅగ్నీవీర్ లో చేరి దేశ రక్షణలో తమవంతు పాత్ర పోషించడమే కాకుండా ఉపాధి పొందవచ్చు అన్నారు.హౌఅగ్నివిర్ లో వాయుసేన, నేవి, ఆర్మీ అనే మూడు విభాగాలు ఉంటాయని తెలిపారు. ఎంపిక అయిన రోజు నుండి నెలకు రూ 30 వేలహౌజీతము ప్రారంభం అవుతుందని, ఆరు నెలలు శిక్షణ పూర్తి అయ్యాక 3 సంవత్సరాల 6 నెలలు సర్వీస్ చేయాల్సి ఉంటుందన్నారు. అగ్నివీర్ సాయుధ దళంలో విశిష్టమైన ర్యాంకును కలిగి ఉంటారని, 4 సంవత్సరాల వ్యవధి పూర్తి అయిన తర్వాత ఇతర రంగాలలో ఉపాధికోసం క్రమశిక్షణ, చైతన్యవంతమైన, ప్రేరేపిత నైపుణ్యం కలిగిన వర్క్ ఫోర్స్ గా సమాజానికి తిరిగి వెళతారని తెలిపారు. 4 సంవత్సరాల తర్వాత అగ్నివీర్ లకుహౌరూ. 11.71 లక్షల సేవానిధి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దేశంలో ప్రతి ఒక్కరూ దేశరక్షణలో సైనికులుగా కొంత కాలం సేవలు అందించేందుకు, పటిష్టమైన దేశభద్రత కొరకు అగ్నివీర్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. శ్రీనివాస్, జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ సుధీర్ రెడ్డి , ఎన్.ఎస్.ఎస్. అధికారి ధాం సింగ్,హౌ లెక్చరర్ ఉమా, ఇతర లెక్షరర్లు, ఎన్.సి.సి. క్యాడెట్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాశ్మీర్‌లో అంతర్జాతీయ యోగా డే

మొదటిపేజీ తరువాయి..

కార్యక్రమంలో పాల్గొననున్నారు. దాల్ సరస్సు ఒడ్డున మోదీ యోగా చేయనుండగా.. ఆ కార్యక్రమంలో దాదాపు ఏడు వేల మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. వీటిని పర్యవేక్షించిన జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా.. యోగా డే సందర్భంగా మోదీ కశ్మీర్ లోయకు రావడంపై హర్షం వ్యక్తం చేశారు. కశ్మీర్ ప్రజలతో మోదీకి మంచి అనుబంధం ఉంది. అందుకే ఆయన ఇక్కడికి రావాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. మోదీ రాక మాకెంతో గర్వకారణం. ఆ రోజు జరగబోయే కార్యక్రమంలో ఆయనతో పాటు 7 వేల మందికి పైగా పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం' అని మనోజ్ సిన్హా పేర్కొన్నారు. గత పదేళ్లలో జాతీయ, అంతర్జాతీయ వేదికలపై యోగా ఎంతో గుర్తింపు పొందింది. ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాల్లో 23.5 కోట్ల మందికి పైగా పాల్గొన్నారు. ఏటా యోగా చేసే వారి సంఖ్య పెరగడం హర్షణీయం. ఒత్తిడి లేని ప్రశాంతమైన జీవితం కోసం ప్రజలు ఈ మార్గాన్ని ఎంచుకుంటున్నారు' అని జమ్మూకశ్మీర్ ఎల్‌జీ వెల్లడించారు. కాగా.. జమ్మూకశ్మీర్‌లో ఇటీవల వరుస ఉగ్ర ఘటనలు చోటు చేసుకోవడం ఆందోళనకు గురిస్తోంది. దీంతో ఈ నెల 29న ప్రారంభం కానున్న అమర్‌నాథ్ యాత్ర కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని సిన్హా పేర్కొన్నారు.

## బాలికల ఉన్నత విద్యకు ప్రోత్సాహం కల్పించడం ఎంతో ముఖ్యం

**– రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి**

**– వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**

వనపర్తి టౌన్, జూన్ 19 (ప్రజా జ్యోతి): బాలికలకు ఉన్నత విద్యనభ్యసించే దిశగా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. గ్రామస్థాయిలో తెలుగు మీడియం ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలికలకు బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ హాల్ లో గ్రామీణ భాగస్వామ్య సంస్థ (వీఐపీ) ఆధ్వర్యంలో బహుమతుల ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరు పదో తరగతి లో ప్రతిభ కనబర్చిన బాలికలకు వీఐపీ సంస్థ తరపున రూ.5వేల నగదు బహుమతి, రూ.20 వేల ఫిక్స్ డిపాజిట్ లను ప్రదానం చేశారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం, పాఠశాలకు, గ్రామ పంచాయతీ కి మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు మాట్లాడుతూ.. పేదరికం, అక్షరాస్యత రెండింటికి పరస్పర సంబంధం ఉంటుందని, పేదరికాన్ని అక్షరాస్యత ద్వారా నిర్మూలించగలమని అన్నారు. బాలికల ఉన్నత విద్యకు ప్రోత్సాహం కల్పించడం ఎంతో ముఖ్యమని చెప్పారు. కష్టపడి చదివితే ఎంతో ఎత్తుకు ఎదగవచ్చన్నారు. పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన బాలికలు ఇంటర్ లో కూడా టాపర్స్ గా నిలవాలన్నారు. ఏ రంగంలో ఉన్న



అందరికంటే ముందుండాలనే సంకల్పం ఉండాలని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని సూచించారు. వనపర్తి లో అన్ని రకాల విద్యాసంస్థలు ఉన్నాయి, కానీ, ఒక్క వెటర్నరీ కి సంబంధించి ఎలాంటి విద్యా సంస్థ లేదు కాబట్టి వెటర్నరీ కాలేజీ తెచ్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. విద్యలో ఇంకా ఈ ప్రాంతాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం టాటా గ్రూప్ తో ఒప్పందం చేసుకుని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, అడ్వాన్సు టెక్నాలజీ సెంటర్స్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తోందని, తద్వారా 30 లక్షల ఉద్యోగాలను సృష్టించే ప్రయత్నం జరుగుతుందన్నారు. అన్నా హజారే వంటి వారి స్ఫూర్తి తో ఈ ప్రాంతంలో ఎన్నో మంచి కార్యక్రమాలు వీఐపీ సంస్థ చేపడుతుండడం ప్రశంసనీయమని అన్నారు.

**ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇస్తోంది : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

వీఐపీ సంస్థ ఎన్నో ఏళ్ళ నుంచి జిల్లా లో అనేక మంచి కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం విద్య కు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అద్భుతమైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, అందుకు వారికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. అన్ని దానాలలోకెల్లా విద్యాదానం గొప్పదని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్ అన్నారు. ఆ దిశగా వీఐపీ సంస్థ బాలిక విద్యను ప్రోత్సాహించడం ప్రశంసనీయం అన్నారు. భవిష్యత్ లో కూడా వీరు మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పద్మావతి, వీఐపీ సంస్థ ఈడి నాగేంద్ర స్వామి, డిఈఓ గోవింద రాజులు,మునిసిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, నాయకులు బీ కృష్ణ, కదిరే రాములు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967